


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ఆట తీరు.. భేష్

క్రికెట్, హాకీ జట్లకు ముఖ్యమంత్రి అభినందనలు

2

## విశ్వేశ్వరయ్య మీకు ఆదర్శం

యువ ఇంజనీర్లకు సీఎం చంద్రబాబు పిలుపు


2

# క్షేత్రస్థాయిలోనే పని

- కలెక్టర్లు ఫీల్డ్‌మీదా దృష్టిపెడితేనే లక్ష్యాలు సాధించగలం
- మానసీయ కోణంలో పనితీరు మెరుగుపర్చుకోండి
- డబుల్ ఇంజిన్ సర్కార్.... డబుల్ డిజిట్ గ్రోత్
- వారసత్వ ఆస్తులను ఆక్రమించే వాళ్ల ఆటలు కట్టించాలి
- జీఎస్టీ సంస్కరణల ఫలాలు అందరికీ అందించాలి..
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం
- సీఎం అధ్యక్షతన నాల్గవ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభం
- కొత్తగా నియమితులైన కలెక్టర్లకు చంద్రబాబు అభినందనలు

2





## కేంద్రం సబ్సిడీ రైతుకే..

- సాధ్యాసాధ్యాలు పరిశీలించి విధివిధానాలు రూపొందించండి
- యూరియా వినియోగ నియంత్రణకు అదే ప్రోత్సాహకం
- బస్తాకు రూ.800 చొప్పున రైతులకు లాభం చేకూర్చొచ్చు
- సెంటు పట్టా నిరాకరిస్తే.. ప్రత్యామ్నాయం చూపండి
- నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ ఉండాలి
- ప్రాథమిక, పరిశ్రమలు, సేవారంగాల సమీక్షలో సీఎం

3

## చివరి భూములకూ సాగు నీరు

- ఆయకట్టు చివరివరకూ జలాలివ్వడం సంతృప్తికరం
- రబీ సీజన్‌కూ పక్కా నీటి ప్రణాళిక ఉండాలి
- మెడికల్ కాలేజీలపై అసత్య ప్రచారాలు అడ్డుకోండి
- 1282 సీట్లు నా హయాంలోనే వచ్చాయి..
- త్వరలో లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం
- విద్యా, పారిశ్రామికరంగాలు అనుసంధానం కావాలి
- కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

4

## సంక్షేమం.. సాధికారతకు మార్గం

- అది.. పేదలకు చేసే దానం కాదు...
- సంక్షేమ హాస్టళ్లకు కొత్త లుక్ రావాలి...
- హాస్టళ్ల నిర్మాణాలకు, మరమ్మతులకు నిధులిస్తాం
- యువత ఉపాధి కోసం జాబ్ మేళాలు పెట్టండి
- త్వరలో శాశ్వత కుల ధృవపత్రాల జారీ
- విద్యా రుణాలపై వడ్డీ భారం తగ్గేలా కొత్త పథకం
- ప్రాంతాల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలి
- కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

4

## డ్వాక్రా పొదుపు రూ.20,739 కోట్లు

- దేశంలోనే నెంబర్ వన్ ఏపీ డ్వాక్రా సంఘాలు
- రుణాల ఎగవేత కేవలం 0.02 శాతం మాత్రమే
- రుణాలివ్వడానికి ఆసక్తి చూపిస్తోన్న బ్యాంకర్లు
- డ్వాక్రాల కోసమే ప్రత్యేక ఎస్ఎల్‌బీసీ సమావేశాలు
- రాష్ట్రంలో 875 మిల్లెట్ కేఫ్‌ల ఏర్పాటు: సెర్ప్ కార్యదర్శి
- సెర్ప్ కార్యదర్శికి సీఎం చంద్రబాబు ప్రశంసలు

3

## రాష్ట్రానికి తాజాగా 41,170 మెట్రిక్ టన్నుల యూరియా

- కేటాయించిన కేంద్రం, వివిధ పోర్టుల ద్వారా 18 లోపు రవాణా
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

6

## కొత్త ఆరోగ్య బీమా అమలులో పెరిగిన ప్రభుత్వాసుపత్రుల పాత్ర

- 324 వైద్యసేవలు కేటాయించిన ప్రభుత్వం
- 2,736 రకాల వైద్యసేవల క్రమబద్ధీకరణ
- వాటికి బీమా కంపెనీ ద్వారా చెల్లింపులు
- అరుదైన 197 సేవలకు ట్రస్టు నిధులు మంజూరు
- మిశ్రమ విధానంలో మొత్తంగా 3,257 వైద్యసేవలు

7

## మెడికల్ కాలేజీలపై వైసీపీ కట్టుకథలు

- తోడేళ్లలాగా ప్రజలను మోసగించే యత్నం
- వారి అబద్ధాలు చూసి నవ్వుకుంటున్నారు
- అప్పులు తెచ్చి నిధులు పక్కదారి పట్టించారు
- నోరుందని ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకోం
- మాజీ మంత్రి పీతల సుజాత ధ్వజం

8

# ముఖ్యమైన హామీ నెరవేర్చాం

- మెగా డీఎస్సీ తుది ఎంపిక జాబితా విడుదలపై మంత్రి లోకేష్ సంతృప్తి
- జాబితాను ఎక్స్‌లో విడుదల చేసిన మంత్రి
- ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు
- జాబితాలో లేనివారు నిరుత్సాహపడొద్దు
- ఇకపై ఏటా డీఎస్సీ..అందరికీ అవకాశం వస్తుందని భరోసా

5



## పథకాల అమలులో ప్రజా సంతృప్తి పెరగాలి

- ప్రజా ప్రయోజనమే కలెక్టర్ల అంతిమ లక్ష్యం కావాలి
- సీఎం చంద్రబాబు ఆలోచనలను అందుకునేలా పనిచేయాలి
- కలెక్టర్ల సదస్సులో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

6

## పీపుల్స్ ఫ్రెండ్లీగా రెవెన్యూ వ్యవస్థ

- కలెక్టర్లకు సీఎం స్వేచ్ఛనిచ్చారు
- సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా మార్చాలి
- వివాదరహిత భూములను 22ఏ జాబితానుంచి తొలగించేలా చర్యలు
- త్వరలో సుమోటోగా పాస్ పుస్తకాలు
- కలెక్టర్లకు ప్రయివేట్ భూముల తప్పుడు రిజిస్ట్రేషన్లను రద్దు చేసే అధికారం
- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి అనగాని సత్యప్రసాద్

5

## మహిళా భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం

- జాతీయ సదస్సులో సంతృప్తికరంగా చర్చలు
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు

6

## అభివృద్ధికి కీలకం మహిళల ఆర్థిక స్వావలంబన

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

6

## వక్ఫ్ చట్టంపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

- మూడు అంశాలపై స్టే విధించింది
- సీఎం చంద్రబాబు కృషితోనే బిల్లుకు సవరణలు
- న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్

8

# క్షేత్రస్థాయిలోనే పని

- కలెక్టర్లు ఫీల్డ్‌మీదా దృష్టిపెడితేనే లక్ష్యాలు సాధించగలం
- మానవీయ కోణంలో పనితీరు మెరుగుపర్చుకోండి
- డబుల్ ఇంజన్ సర్కార్.... డబుల్ డిజిట్ గ్రోత్
- వారసత్వ ఆస్తులను ఆక్రమించే వాళ్ల ఆటలు కట్టించాలి
- జీఎస్టీ సంస్కరణల ఫలాలు అందరికీ అందించాలి..
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం
- సీఎం అధ్యక్షతన నాల్గవ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభం
- కొత్తగా నియమితులైన కలెక్టర్లకు చంద్రబాబు అభినందనలు



అమరావతి (చైతన్య రథం): "కలెక్టర్లు, అధికారులు మానవీయ కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆఫీసులో కూర్చొని పేపర్‌మీద చూస్తే అంతా చక్కగా ఉంటుంది, సవ్యంగానే కన్పిస్తుంది. క్షేత్రస్థాయిలో పర్యటించాలి. వాస్తవాలు గ్రహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. తొలి రోజున వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాల్లో ప్రగతి, సంక్షేమ- అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించడంతో పాటు... కేటగిరీలవారీగా శాఖలపై సీఎం సమీక్షించారు. లాజిస్టిక్స్, ఇన్ఫ్రా, స్వచ్ఛాంధ్ర, సర్కులర్ ఎకానమీవంటి అంశాలపై చర్చించారు. సూపర్ సిక్స్, పీ-4 అమలువంటి అంశాల అమలు ఏవిధంగా ఉందనే అంశాన్ని కలెక్టర్లకు వివరించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని, అలాగే జీఎస్డీపీ గ్రోత్‌వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "కొత్తగా నియమితులైన కలెక్టర్లకు ప్రజలు, కేబినెట్ తరపున శుభాభినందనలు. కలెక్టర్లు తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. జిల్లా రూపురేఖల్ని మార్చటంలో వారిదే ప్రధాన భూమిక. ప్రభుత్వం రూపొందించిన విధానాలను సక్రమంగా అమలు చేసేది కలెక్టర్లే. సీఎస్, డీజీపీలనుంచి క్షేత్రస్థాయి వరకూ సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతో నియమాకాలు చేశాం. అన్ని కోణాల్లో ఆలోచించి ఎమ్మెల్యేల అభ్యర్థుల ఎంపిక, కేబినెట్ కూర్పు చేశాం. అదే తరహాలో సమర్థులైన వారి కోసం కలెక్టర్ల పోస్టింగులు చేపట్టాం. దీనికి అనుగుణంగా పనిచేయాలి. మంచి పేరు తెచ్చుకునేలా కలెక్టర్లు పనిచేయాలి. పనితీరు చక్కగా ఉన్నవాళ్లను నేనెప్పుడూ మార్చలేదు. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్తస్థాయే కొలమానం అవుతుంది. సంక్షేమ- అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతటి ప్రాధాన్యమిస్తారో... శాంతి భద్రతలకూ అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక్కడ పనిచేసిన అధికారులు ఆర్బీఐలాంటి సంస్థలకు వెళ్లారు. నేను అధికారులకు పూర్తిగా సపోర్ట్ అందిస్తాను. కానీ విఫలమైతే మాత్రం కఠినంగానే నిర్ణయాలు తీసుకుంటా. కలెక్టర్ల సదస్సు కొత్త ట్రెండ్‌ను సృష్టించాలని కోరుతున్నాను" అని సీఎం చెప్పారు.

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత మాది... మీది

"ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. అందరినీ సాధికారిత దిశగా నడిపిస్తామని చెప్పిన హామీని విశ్వసించే ఎన్డీఏ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పాం. కలెక్టర్లు, అధికారులు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి. చెప్పినట్టుగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశాం. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం పెన్షన్లు. 64 లక్షలమంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నాం. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికీ ఆర్థిక సాయం చేస్తున్నాం. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి. ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు. కానీ స్త్రీశక్తి పథకం సక్సెస్ అయింది. 50 శాతం మహిళల్ని వంటింటికే పరిమితం చేస్తే వారి శక్తియుక్తులు వృథా అవుతున్నాయి. రాష్ట్రాభివృద్ధికి మహిళా శక్తి కీలకం. ఉచిత బస్సు ప్రయాణం- స్త్రీశక్తి పథకం ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పు తెస్తుంది. పథకం అమలు తర్వాత 90శాతం మేర ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది. ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నా. దీపం-2 పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా మొదటి విడతలో రూ.7 వేలు ఇచ్చాం. ఆటో డ్రైవర్లకు కూడా రూ.15 వేలను అక్టోబరు 1న ఇస్తాం. సమాజంలోని అన్ని వర్గాలకూ అవకాశాలు రావాలి. ప్రతిఫలాలు అందాలి. గతంలో గడ్డు పరిస్థితుల్లో ఉన్న రాయలసీమ... ఇప్పుడు కోనసీమతో సమానంగా ఉంది. రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్‌లాంటి విధానాలతో సమర్థనీటి నిర్వహణ ద్వారా మంచి ఫలితాలు సాధించాం. పట్టిసీమతో డెల్టాలో వాడే కృష్ణానీటిని పొదుపుచేసి శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగాం. ప్రస్తుతం హంద్రీనీవా ప్రధాన కాలువను 100 రోజుల్లో పూర్తి చేసి కుప్పం వరకూ కృష్ణా నీళ్లు తీసుకెళ్లాం. గోదావరిలో వేలాది టీఎంసీ నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం. వాణిజ్య పంటల విషయంలోనూ సరైన సమయానికి నిర్ణయాలు తీసుకుని లాభం వచ్చేలా చేయాలి" అని సీఎం వివరించారు.

## జీఎస్టీ సంస్కరణలపై క్షేత్రస్థాయి ప్రచారం

"వారసత్వంగా వచ్చిన ఆస్తులను వివాదాలు సృష్టించి కాజేసే పరిస్థితి నుంచి మార్చాలి. గతంలో భూవివాదాలను సృష్టించారు. రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. దీన్ని సరిచేయాలి. రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా ఉండేలా రూపొందించే విధానముండాలి. ఇక జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దీనిపై ఒక నెలపాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. దేశంలోనే అతి తక్కువ లాజిస్టిక్స్ వ్యయం ఏపీలో ఉండాలి. జాతీయ, రాష్ట్ర రహదారులపై గుంతలు ఉండటానికి వీల్లేదు. మానవ వనరుల నైపుణ్యంపైనా దృష్టి సాధించాలి. స్వచ్ఛభారత్, సర్క్యులర్ ఎకానమీ కూడా మనకు కీలకం అవుతుంది. కాలుష్యరహిత పర్యావరణముండాలి. ఐటీ సేవల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలి. ఆదాయార్జన శాఖలు మరింత సమర్థవంతంగా పనిచేయాలి. హెల్దీ, వెల్దీ హ్యాపీతోపాటు ఈజ్ ఆఫ్ లివింగ్ ముఖ్యమైన అంశం కావాలి" అని చంద్రబాబు సూచించారు.

## విజన్ డాక్యుమెంట్... భగవద్గీత, ఖురాన్, బైబిల్

"డబుల్ ఇంజన్ సర్కార్- డబుల్ డిజిట్ గ్రోత్ ఉండాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నాం. 2047 నాటికి 15శాతం వృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ప్రస్తుతం వృద్ధిరేటు 10.5 శాతం ఉంది. ఈ ఏడాది తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నాం. 2029నాటికి రూ.29 లక్షల జీఎస్డీపీ లక్ష్యం. అప్పటికి రూ.4.67 లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా మనం పని చేయాలి. భారత్ నెంబర్-1 కావాలన్న ఆకాంక్షతోనే ప్రధాని మోదీ పని చేస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానం నుంచి 4స్థానానికి చేరుకుంది. మరో 22 ఏళ్లలో స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తవుతుంది. ఆ సమయానికి భారత్ కూడా అగ్రస్థానానికి చేరుకుంటుంది. కేంద్రం 2047 వికసిత్ భారత్ ప్రణాళిక తయారు చేస్తే... ఏపీ 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపొందించింది. ఇది అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి. భారత్ అభివృద్ధికి తోడుగా ఆంధ్రప్రదేశ్ కూడా అగ్రస్థానానికి ఎదగాలి" అని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కలెక్టర్ల సమావేశంలో మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

# ఆట తీరు.. భేష్

### క్రికెట్, హాకీ జట్లకు ముఖ్యమంత్రి అభినందనలు





అమరావతి(చైతన్యరథం): ఏపీ సీఎం చంద్రబాబు భారత పురుషుల క్రికెట్ జట్టు, మహిళల హాకీ జట్టుకు 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. ఆసియా కప్ 2025లో రజత పతకం గెలిచిన మహిళల హాకీ జట్టును అభినందించారు. వారు దేశం గర్వపడేలాచేశారని ఎక్స్‌పోస్టులో పేర్కొన్నారు. టీమ్ వర్క్‌పోరాట స్ఫూర్తిని చూపారని, భవిష్యత్తులో మరిన్ని గొప్పవిజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే, ఆసియా కప్ 2025లో భాగంగా నిర్వహించిన టీ20 క్రికెట్ మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై విజయం సాధించిన భారత పురుషుల జట్టుకు చంద్రబాబు అభినందనలు తెలిపారు.గొప్ప విజయం సాధించారంటూ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు.

# సమర్థ పాలనకు కలెక్టర్లే వెన్నెముక

### 4వ సదస్సు సందర్భంగా సీఎం చంద్రబాబు ట్వీట్

అమరావతి (చైతన్య రథం): ఏ రాష్ట్రంలో నైనా సమర్థవంతమైన పాలనకు కలెక్టర్లే వెన్నెముక అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో కలెక్టర్ల 4వ విస్తృతస్థాయి సదస్సును పురస్కరించుకుని చంద్రబాబు ప్రశంసించారు. తొలిరోజు కార్యక్రమం అనంతరం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "విక్షిత్ భారత్-2047తో అనుసంధానమైన స్వర్ణ ఆంధ్ర-2047 దార్శనికతను అనుసరించడంలో, కరుణతో అభివృద్ధిని నడిపించడంలో కలెక్టర్ల పాత్ర కీలకం. రాష్ట్రాభివృద్ధి విషయంలో స్పష్టమైన విజన్‌తో ఉన్నాం. సమర్థవంతమైన పాలన, సమ్మిళిత సంక్షేమం, ఆర్థిక వృద్ధి, మహిళా సాధికారత, ప్రాంతీయ సమానత్వం.. ఇవే మన ప్రాధాన్యతాంశాలు. మనం పౌరుల సంతృప్తిని నిర్ధారించాలి. సాంకేతికతను స్వీకరించాలి. కరుణతో ముందుకుసాగాలి. దృఢమైన జవాబు దారీతనం కొనసాగించాలి. పౌర సంతృప్తి మన



ప్రమాణంగా ఉంటుందని.. ప్రస్తుత సమావేశం ప్రతిస్పందనాత్మక, ప్రజా కేంద్రీకృత పాలనకు కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తుందని ఆశిస్తున్నాను. కొత్త స్థానాల్లో నియమితులైన కలెక్టర్లకు అభినందనలు, శుభాకాంక్షలు. వీరంతా ఉత్తమ పనితీరు కనబర్చాలని, పూర్తిసామర్థ్య ప్రదర్శనకు కృషి చేయాలని కోరుతున్నా. మీ పనితీరు మెరుగుదలకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇస్తున్నా' అని పేర్కొన్నారు.

# విశ్వేశ్వరయ్య మీకు ఆదర్శం

### యువ ఇంజనీర్లకు సీఎం చంద్రబాబు పిలుపు

అమరావతి (చైతన్య రథం): నవ భారత నిర్మాత, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'మోక్షగుండం జయంతిని దేశం జాతీయ ఇంజనీర్ల దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఆ దేశభక్తుని స్మృతికి నివాళి. ఇంజనీరింగ్‌లో నూతన ఒరవడి సృష్టించిన



విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని నేటి యువ ఇంజనీర్లు తమ వినూత్న ఆలోచనలతో, ఆవిష్కరణలతో, అంకితభావంతో మానవాళికి మెరుగైన జీవితాన్ని, ఎదిగే అవకాశాలను అందించాలని ఆకాంక్షిస్తున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# కేంద్రం సబ్సిడీ రైతుకే...



- సాధ్యాసాధ్యాలు పరిశీలించి విధివిధానాలు రూపొందించండి
- యూరియా వినియోగ నియంత్రణకు అదే ప్రోత్సాహకం
- బస్తాకు రూ.800 చొప్పున రైతులకు లాభం చేకూర్చొచ్చు
- సెంటు పట్టా నిరాకరిస్తే.. ప్రత్యామ్నాయం చూపండి
- నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ ఉండాలి
- ప్రాథమిక, పరిశ్రమలు, సేవారంగాల సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): మోతాదుకు మించి యూరియా వినియోగం వల్ల క్యాన్సర్ సంక్రమించే ప్రమాదమున్న నేపథ్యంలో.. యూరియా వినియోగాన్ని నియంత్రించేలా రైతుల్లో అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచించారు. అదే సమయంలో యూరియా వినియోగాన్ని నియంత్రించిన రైతులకు ప్రోత్సహకాలిచ్చే విధానాన్ని తీసుకురావాలని చంద్రబాబు సూచించారు. యూరియా వినియోగం తగ్గిస్తే... పీఎం ప్రణామ్ కింద బస్తాకు రూ.800ను ప్రోత్సాహకంగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తుంది. కానీ... రైతులకు ఇవ్వడం లేదని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం.. ఆ డబ్బును రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంకంటే... రైతులకు ఇవ్వడం ముఖ్యమన్నారు. రాష్ట్రానికి వచ్చే సబ్సిడీని రైతులకే ఇవ్వాలని చంద్రబాబు సూచించారు. దీనికి సంబంధించిన విధి విధానాలను త్వరలో రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ తొలిరోజు సమావేశంలో ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతులు, యూరియా వినియోగం, ఆక్వా రైతులు, సెంటు పట్టా లబ్దిదారులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను సీఎం చంద్రబాబు తీసుకున్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులో ప్రాథమిక, పరిశ్రమలు, సేవల రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. జీఎస్డీపీ పెంపునకు ఆయా రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన వివిధ అంశాలపై చర్చించారు. వ్యవసాయంపై చర్చ సందర్భంగా యూరియా సరఫరా గురించి ప్రస్తావనకు వచ్చింది. రాష్ట్రంలో యూరియా కొరత లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మరింత పక్కా ప్రణాళికతో వెళ్లాలని సీఎం అధికారులకు, కలెక్టర్లకు సూచించారు. ఈ క్రమంలో యూరియా వినియోగం వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందనే అంశం సదస్సులో చర్చకు వచ్చింది. యూరియా వినియోగం పెరిగితే.. క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం చాలా ఎక్కువగా ఉందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా వినియోగం శృతిమించితే.. ప్రమాదం ఏ స్థాయిలో ఉంటుందోననడానికి పంజాబ్ రాష్ట్రం ఓ కేస్ స్టడీ అన్నారు. ప్రస్తుతం రాష్ట్రం క్యాన్సర్ కేసుల్లో టాప్-5లో ఉందని... యూరియా వినియోగం మరింతగా పెరిగితే.. టాప్-1కు వెళ్లొచ్చని చంద్రబాబు హెచ్చరించారు. ఈ పరిస్థితుల్లో యూరియా వినియోగాన్ని రైతులే నియంత్రించుకునేలా అవగాహన కల్పించడంపై కలెక్టర్లు సీరియస్‌గా దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు.

### బలభద్రపురంపై అధ్యయనం చేయండి

బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల నమోదవుతున్న అంశాన్ని మంత్రి నాదెండ్ల ప్రస్తావించారు. ఆ గ్రామంలో ఎరువులు, యూరియా వినియోగం కూడా ఎక్కువగా ఉందనే రీతిలో అధికారులు చెబుతున్నారని మంత్రి పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందించారు. బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల నమోదు కావడంపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్లే ఈ పరిస్థితి వచ్చిందా..? అనే అంశాన్నీ పరిశీలించాలని సూచించారు. రసాయన ఎరువుల కారణంగా మన మిరపను చైనా తిరస్కరించిందని, ప్రజలు తినే వెరైటీలనే పండించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. డిమాండ్, సప్లైకి అనుగుణంగా పంటలు పండించేలా రైతులను చైతన్యపర్చటంలో కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఉద్యాన ఉత్పత్తులు, ఎగుమతుల విషయంలో క్లస్టర్ అప్రోచ్ ఉండాలన్నారు. కోనసీమకంటే అనంతపురం తలసరి ఆదాయం, జీఎస్డీపీ ఎక్కువ ఉందని గుర్తు చేశారు. వివిధ వాణిజ్య, ఉద్యాన పంటల కారణంగా ఆయా జిల్లాల్లో పరిస్థితి మారుతుందని వివరించారు. ఆయిల్ పామ్ తోటల సాగు ఉమ్మడి గోదావరి జిల్లాలకు గేమ్ ఛేంజర్‌గా మారిందన్నారు. ఇక ఏజెన్సీలో కాఫీకంటే మిరియాలు ఎక్కువ ఆదాయం తెచ్చిపెడుతున్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా వస్తున్న సమస్యలతో కొన్ని పంటలపై ప్రభావం పడుతోందని అన్నారు. హెచ్డీ బర్లీ పొగాకు 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేశామని చెప్పారు. మామిడికి కిలో రూ.4 చొప్పున సబ్సిడీని రూ.200 కోట్ల వరకూ రైతులకు చెల్లించామన్నారు. ఉల్లి పంట కొనుగోలు విషయంలో ప్రతిపక్షం డ్రామాలు ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం క్వింటాను రూ.1200తో కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. ఏం చేస్తే రైతులకు లాభం వస్తుందో అధ్యయనం చేసి ఆయా మార్గాలు రైతులు అనుసరించేలా చైతన్యపర్చాలని సీఎం సూచించారు. రైతులకు నష్టంరాకుండా రవాణా ఛార్జీలు భరించి ప్రాసెసింగ్‌కు పంపించేందుకు అవకాశం ఉందని.. ఈ తరహాలోనే కలెక్టర్లు ఆలోచనలు చేయాలని చంద్రబాబు సూచించారు.

### ఆక్వా పరిశ్రమను ఆదుకుంటాం... పాడి పరిశ్రమను అభివృద్ధి చేస్తాం

ఇక రాష్ట్రంలో ఆక్వారంగాన్ని ఆదుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఇప్పటికే కేంద్రానికి లేఖలు రాశామని చెప్పారు. ఏపీలో 5 లక్షల ఎకరాల్లో ఆక్వా కల్చర్ ఉందని... ఇప్పటికే రూ.1.50కే యూనిట్ విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాయితీ విద్యుత్ అందించేందుకు జోన్-నాన్ జోన్ కింద విభజించారని... రిజిస్ట్రేషన్ చేయించుకోని వారికి ఇంకా రాయితీ విద్యుత్ అందడం లేదని.. నెల రోజుల్లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయించాలని చంద్రబాబు ఆదేశించారు. ఇక ఆక్వా ఉత్పత్తులకు ట్రేసబులిటీ, సర్టిఫికేషన్ తప్పకుండా ఉండాలని స్పష్టం చేశారు. సర్టిఫికేషన్ లేకుండా ఆక్వా సాగు చేస్తే... వాటికి డిమాండ్ ఉండదని చెప్పారు. అలాగే పౌల్ట్రీ వేస్ట్ ఇష్టానుసారంగా పడేయకుండా చూసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ నిర్మాణం చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. అర్బన్ నియోజకవర్గాలను మినహాయించి 157 నియోజకవర్గాల్లో యానిమల్ హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. గోశాలల నిర్మాణంవల్ల పశు సంపద రాష్ట్రానికి రిటన్ గిఫ్ట్ ఇస్తోందని చెప్పారు. జీఎస్డీపీ కాంట్రిబ్యూషనులో పశు సంవర్ధక శాఖదే కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. పాడి పరిశ్రమ అనేది చక్కటి ఆదాయ మార్గంగా ఉంటుందని... దాణా ఉత్పత్తిని డ్వాక్రా గ్రూపులకు అనుసంధానిస్తే.. వారికి మంచి ఆదాయం వచ్చేలా చేయగలమని ఆ దిశగా ఆలోచన చేయాలని చంద్రబాబు ఆదేశించారు.

### పేదలకు ఇల్లు... ఇంటిస్థలం ఇదే ప్రయార్టీ

వచ్చే నాలుగేళ్లల్లో ప్రతి అర్హుడికీ ఇల్లు లేదా ఇంటి స్థలం ఇచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీన్ని హై ప్రయార్టీగా తీసుకోవాలని ఆదేశించారు. పేదలకు ఇల్లు లేదా ఇంటి స్థలం అందించే అంశంపై అందుబాటులో ఉన్న డేటాను వినియోగించుకుని... అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు లేదా ఇంటి స్థలం అందించాలన్నారు. అర్బన్ ఏరియాలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇచ్చేలా ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ మేరకు భూమిని గుర్తించాలని సూచించారు. ఇక అర్బన్ ప్రాంతాల్లో భూలభ్యత లేకుంటే గ్రూప్ హౌసింగ్ విధానాన్ని అవలంభించాలని చెప్పారు. ఇక కొన్నిచోట్ల సెంటు పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని అధికారులు, మంత్రులు చెప్పారు. దీనిపై స్పందించిన సీఎం... సెంటు పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపని లబ్దిదారులకు ప్రత్యామ్నాయం చూపాలని స్పష్టం చేశారు. సెంట్ పట్టా భూమి నిరుపయోగంగా ఉంటే... ఆ భూమిని ఎంఎస్ఎంఈలువంటి వాటికి కేటాయించాలని సూచించారు. పోర్టులు, ఎయిర్ పోర్టుల వద్ద పర్యాటకం పెరిగేలా ఎకో సిస్టం రూపొందించాలని చంద్రబాబు ఆదేశించారు.ఆర్థిక లావాదేవీల కేంద్రంగా టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయాలని సూచించారు. పర్యాటక ప్రాజెక్టుల ద్వారా పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## డ్వాక్రా పొదుపు రూ.20,739 కోట్లు

- దేశంలోనే నెంబర్ వన్ ఏపీ డ్వాక్రా సంఘాలు
- రుణాల ఎగవేత కేవలం 0.02 శాతం మాత్రమే
- రుణాలివ్వడానికి ఆసక్తి చూపిస్తోన్న బ్యాంకర్లు
- డ్వాక్రాల కోసమే ప్రత్యేక ఎస్ఎల్‌బీసీ సమావేశాలు
- రాష్ట్రంలో 875 మిల్లెట్ కేఫ్‌ల ఏర్పాటు: సెర్ప్ కార్యదర్శి
- సెర్ప్ కార్యదర్శికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాలు, పొదుపు సంఘాలు బ్యాంకుల్లో రూ.20,739 కోట్లు పొదుపు చేశారని, దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉందని సెర్ప్ కార్యదర్శి వి కరుణ తెలిపారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆమె సెర్ప్ కార్యకలాపాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు రుణాలు పొందేలా జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని కోరారు. డ్వాక్రా సంఘాల్లో రుణాల ఎగవేత శాతం కేవలం 0.02 శాతం మాత్రమే ఉందని, కాబట్టి ఈ సంఘాలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు సైతం వెనుకాడటం లేదని, బ్యాంకర్లు ఎంతో సంతోషంగా రుణాలిచ్చేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఇటీవలే డ్వాక్రా సంఘాల కోసమే ప్రత్యేకంగా స్టేట్ లెవల్ బ్యాంకర్ల సమావేశం నిర్వహించామన్నారు. ప్రస్తుతం రూ.40,424 కోట్లతో స్త్రీనిధి, ఉన్నతి బ్యాంకు లింకేజీ కల్పించామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 89 లక్షలమంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని, మొత్తం 8.32 లక్షల డ్వాక్రా సంఘాలున్నాయని వెల్లడించారు. పొదుపు సంఘాలు తీసుకుంటున్న రుణాల్లో 74 శాతం సంపద సృష్టి, 13శాతం ఉత్పాదక రుణాలు, 13 శాతం వినియోగానికి వాడుతున్నట్లు తెలిపారు. డ్వాక్రా సంఘాల పనితీరుపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ విషయంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ పనితీరు ఆదర్శప్రాయంగా ఉందన్నారు.

ఈ ఏడాది యువతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. మూడు నాలుగు సంఘాల్లో కనీసం ఒక యువతి అయినా సభ్యురాలిగా ఉండేలా చూస్తున్నామని తెలిపారు.

### పాడిరంగంపట్ల మహిళల ఆసక్తి

రాష్ట్రంలోని పొదుపు సంఘాల్లోని మహిళలు ఎక్కువగా పాడి పరిశ్రమపట్ల ఎక్కువ ఆసక్తి ప్రదర్శిస్తున్నారని చెప్పారు. 6,84,876 పాడి జీవాల కొరకు రుణాలు కావాలని కోరుతున్నారని, ఈ రుణాల విలువ రూ.8,989 కోట్లు ఉందన్నారు. వీటిలో ఇప్పటికే 3,39,820మందికి రూ.4,415 కోట్లు రుణాలు అందించామన్నారు. మిగిలిన రుణాలు కూడా త్వరితగితన పొందేలా జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.

### పొదుపు సంఘాలతో మిల్లెట్ కేఫ్‌లు

పొదుపు సంఘాల్లోని మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించడానికి చొరవ చూపుతున్నారని చెప్పారు. ఇప్పటికే 3 వేలమంది పొదుపు సంఘాల మహిళలు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారడానికి ఆసక్తి ప్రదర్శిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఈ సంఘాలతో మిల్లెట్ కేఫ్‌లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మొత్తం 875 మిల్లెట్ కేఫ్‌లు ఏర్పాటు చేయాలన్నది లక్ష్యమని.. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు 12 జిల్లాల్లో 200 యూనిట్లు ఏర్పాటు చేశామని, ఇవి విజయవంతంగా నడుస్తున్నాయని వెల్లడించారు. అలాగే బాంబూ మిషన్ ప్రాజెక్టు కింద మహిళలు వెదురు సాగుకు ప్రోత్సహిస్తున్నామన్నారు.

### 440 నమో డ్రోన్ దీదీలు

నమో డ్రోన్ దీదీ పథకం కింద రాష్ట్రంలో 440మంది మహిళలను మహిళా డ్రోన్ ఆపరేటర్లుగా చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఈ పథకం కింద 88మందిని డ్రోన్ ఆపరేటర్లుగా మార్చామన్నారు. అలాగే 100 ఎగ్ కార్ట్ దీదీలు ఏర్పాటు చేయాలన్నదే లక్ష్యమని, ఇప్పటికే 250 మహిళలు ఈ పథకం కింద ఎగ్ కార్ట్‌లు ఏర్పాటు చేసుకున్నారని, 5వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలతో ఈజీమార్ట్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

### సీఎం ప్రశంసలు

డ్వాక్రా సంఘాలు, పొదుపు సంఘాల పనితీరు పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. డ్వాక్రాలకు వారి పొదుపు సొమ్ము, రుణాల వివరాలు తదితర అన్ని సమస్యల గురించి తెలుసుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగించడంపై ఆయన అభినందించారు. సెర్ప్ కార్యదర్శి వి కరుణను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కరుణకు ఏ బాధ్యత అప్పజెప్పినా ఎంతో బాధ్యతతో చేస్తారని, పొదుపు సంఘాలను సమర్థవంతంగా పనిచేయించడంలో ఆమె ఎంతో చొరవ చూపించారని అభినందించారు.


# చివరి భూములకూ సాగు నీరు

- ఆయకట్టు చివరివరకూ జలాలివ్వడం సంతృప్తికరం
- రబీ సీజన్‌కూ పక్కా నీటి ప్రణాళిక ఉండాలి
- మెడికల్ కాలేజీలపై అసత్య ప్రచారాలు అడ్డుకోండి
- 1282 సీట్లు నా హయాంలోనే వచ్చాయి..
- త్వరలో లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం
- విద్యా, పారిశ్రామికరంగాలు అనుసంధానం కావాలి
- కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో చేపట్టిన నీటి భద్రత చర్యలవల్ల ఈ ఏడాది చివరి ఆయకట్టు భూములకు నీరివ్వడం సంతృప్తి కలిగించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. లాజిస్టిక్స్, విద్యుత్, మున్సిపల్, పంచాయితీల్లో రోడ్లు, మౌలిక సదుపాయాలకల్పన, ఇరిగేషన్ రంగాలు,విద్య, వైద్యం, స్త్రీశిశు సంక్షేమ రంగాలపై కలెక్టర్ల సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, చెరువుల్లో వందశాతం నీటిని నింపాలి. నీటి భద్రత విషయంలో అన్నిచర్యలూ తీసుకున్నాం. ఇరిగేషన్ శాఖ అధికారులను అభినందిస్తున్నా. జూన్‌లోనే నారుమళ్లకు నీళ్లు విడుదల చేశాం. రబీకి కూడా ప్రణాళిక ప్రకారం నీరిస్తాం. అంతిమంగా ప్రతీ ఎకరాకూ నీరివ్వాలన్నదే మన లక్ష్యం. మైక్రో ఇరిగేషన్ పైనా దృష్టి పెట్టాలి. నీటిని సంరక్షించే చెక్ డ్యామ్‌లను కూడా తనిఖీ చేసి పునరుద్ధరించాలి. వర్షపు నీరు రీఛార్జి అయ్యేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలి. గత పాలకుల నిర్వాకం కారణంగా జల్ జీవన్‌మిషన్ ప్రాజెక్టు దెబ్బ తింది. జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని గడువులోగా పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచిస్తున్నా. జల్ జీవన్ మిషన్ ద్వారా అందరికీ తాగునీరు ఇచ్చేలా చర్యలు చేపడుతున్నాం. గోతులు లేకుండా రహదారుల నిర్మాణం నిరంతరం జరగాలి" అని సీఎం పేర్కొన్నారు.

### లాజిస్టిక్స్ రంగమే గ్రోత్ ఇంజన్

"రాష్ట్రాభివృద్ధిలో లాజిస్టిక్స్ రంగం చాలా కీలకమైన అంశం. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రహదారుల సమర్ధ నిర్వహణకు లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. గ్రామీణ ప్రాంతాల కనెక్టివిటీ పెరగాల్సిన అవసరం ఉంది. ఏపీలో రూ.1.04లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులువేగంగా పూర్తయ్యేలా చూడాలి. రైల్వేలకు సంబంధించి కూడా రూ.1.02లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి కావాలి. రాష్ట్రంలో ప్రతీ 50కిలోమీటర్లకు పోర్టు,ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం చేస్తున్నాం. ఎయిర్ పోర్టులు కూడా హబ్ అండ్ స్పోక్ విధానంలో అభివృద్ధి చేస్తున్నాం. లాజిస్టిక్స్ విషయంలో కలెక్టర్లు ఎక్కడా రాజీపడొద్దు. కొందరు ప్రొఫెషనల్ లిటిగెంట్స్ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నంచేస్తున్నారు. కోర్టుల్లో కేసులువేస్తూ అభివృద్ధి ముందుకు సాగకుండా ప్రయత్నాలు చేస్తున్నారు. పీపీపీ ప్రాజెక్టుల ద్వారా అభివృద్ధి ప్రాజెక్టులను జిల్లాల్లోచేపట్టాలి.భవిష్యత్తులో రూ.3 లక్షలకోట్ల విలువైన పీపీపీ ప్రాజెక్టులుచేపట్టేలా కలెక్టర్లు ప్రణాళికలుచేయాలి.తిరుపతి బస్టాండ్‌ను ఆధునికంగా మార్చేందుకు పీపీపీ విధానంలోవెళ్తున్నాం. బస్టాండ్, రైల్వేస్టేషన్లను కనెక్ట్ చేసేలా ఈ ప్రాజెక్టు చేపట్టాలని భావిస్తున్నాం. కమర్షియల్ వయబిలిటీ ఉండేలా ఈ ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించాం. క్షేత్రస్థాయిలో చేపట్టే ప్రాజెక్టులవల్ల రాష్ట్రస్థాయిలో జీఎస్డీపీ అభివృద్ధికి కారణం అవుతాయి" అని సీఎం తెలిపారు.



### 45 రోజుల్లో అపార్ అప్డేషన్ పూర్తి చేయండి

"విద్యార్థులకు 10 ఏళ్ల క్రితం ఉండే అంశాలనే ఇంకా బోధిస్తుండటం సరికాదు. ప్రస్తుతం అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు ఉండాలి. అప్పుడే విద్యార్థుల నైపుణ్యం పెరుగుతుంది. 2019 వరకూ విద్యారంగంలోని అన్ని ప్రమాణాలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. ఆ తర్వాత అన్నీ దిగువకు పడిపోయిన పరిస్థితి. దానికి కారణాలు ఏంటన్నది అధ్యయనం చేయండి. ఆర్టీజీఎస్ ద్వారా టెక్నాలజీ ఆడిటింగ్ జరగాలి. అపార్ ఐడీ ద్వారా విద్యార్థుల సమాచారాన్ని కేంద్రం ట్రాక్ చేస్తోంది. ఆ సమాచారం ఆధారంగానే మన డేటా కూడా అప్డేట్ కావాలి. 45 రోజుల్లో ఆపార్ ఐడీ అప్డేషన్ జరగాలి. వచ్చే కలెక్టర్ల కాన్ఫరెన్సు నుంచి ఇక అంతా రియల్ టైమ్ సమాచారమే. విద్యారంగం- పారిశ్రామిక రంగం కలసి పని చేయాలి. అందుకే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నాం. నైపుణ్యాలు పెంచుకునేలా యువతను ప్రోత్సహించాలి. అంగన్‌వాడీల నుంచే విద్యార్థుల్లో లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. ఉన్నత విద్యకోసం కేంద్ర ప్రభుత్వం గ్యారెంటీ లేకుండా రుణమిస్తోంది. దీనిని వినియోగించుకుని విద్యార్థులకు బాసటగా నిలిచేలా ఓ పథకాన్ని ప్రారంభిస్తాం. జిల్లాల్లో ఎప్పటికప్పుడు జాబ్ మేళాల ద్వారా ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేయాలి. 4.5 లక్షల మంది ప్రస్తుతం ఏపీలో వర్క్ ఫ్రమ్ హోం చేస్తున్నారు. రాష్ట్రంలో కోవర్కింగ్ స్పేస్‌లు కూడా పెడితేమరో 5లక్షల మందికి ఉద్యోగాలు కల్పించొచ్చు. రాష్ట్రంలో అందరికీ ఉద్యోగాలు కల్పించేలా కార్యాచరణ ఉండాలి" అని చంద్రబాబు సూచించారు.

### మా హయాంలోనే ఎక్కువ మెడికల్ సీట్లు

"పీపీపీ విధానంలో చేపట్టే మెడికల్ కాలేజీల్లో ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయి. నేను ముఖ్యమంత్రిగా 1282 మెడికల్ సీట్లు తేగలిగాను. గతంలో జిల్లాకు ఓ వైద్య కళాశాల పెట్టాం. పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, రెవెన్యూ డివిజన్‌కు ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టాం. 10మెడికల్ కాలేజీలకు రూ.4950 కోట్లు ఖర్చవుతుంది. కేవలం 5 శాతం నిధులు మాత్రమే గత పాలకులు ఖర్చుపెట్టారు.ఇప్పుడు ఆ కాలేజీల నిర్మాణం కోసం మరో రూ.4వేల కోట్లవరకూ అవసరం అవుతాయి. పీపీపీ ద్వారా వైద్య చికిత్సల నాణ్యత పెరుగుతుంది. సీట్లు పెరుగుతాయి. దీన్ని కొందరు రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజాప్రయోజనం కోసం పీపీపీలే ఉత్తమ విధానం. సాంకేతిక విధానం ద్వారా రియల్ టైమ్‌లో ఆరోగ్య పర్యవేక్షణ జరిగేలా కార్యాచరణ చేపడతాం. తురకపాలెంలాంటి ఘటనలురాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంది. ఎక్కడా నీటి కాలుష్యం జరగడానికి వీల్లేకుండా ముందస్తు చర్యలుతీసుకోండి. డిజిటల్ హెల్త్ రికార్డుల తోపాటు సంజీవని ప్రాజెక్టు చేపడుతున్నాం. మొదట చిత్తూరు జిల్లాలో, ఆ తర్వాత రాష్ట్రం మొత్తం అమలు చేసేలా కార్యాచరణ. ప్రివెంటివ్, క్యూరేటివ్ అన్న అంశాల ఆధారంగా సంజీవని ప్రాజెక్టు చేపట్టాం" అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# సంక్షేమం.. సాధికారతకు మార్గం

- అది.. పేదలకు చేసే దానం కాదు...
- సంక్షేమ హాస్టళ్లకు కొత్త లుక్ రావాలి...
- హాస్టళ్ల నిర్మాణాలకు,మరమ్మతులకు నిధులిస్తాం
- యువత ఉపాధి కోసం జాబ్ మేళాలు పెట్టండి
- త్వరలో శాశ్వత కుల ధృవపత్రాల జారీ
- విద్యా రుణాలపై వడ్డీ భారం తగ్గేలా కొత్తపథకం
- ప్రాంతాల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలి
- కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి (చైతన్య రథం): సంక్షేమం అంటే పేదలకు చేసే దానం కాదు. వారి అభివృద్ధికి, సాధికారతకు మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అన్ని మార్గాలను వినియోగించుకుందామని కలెక్టర్లకు సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో జరిగిన తొలిరోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో భాగంగా ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్‌లు, సూపర్ సిక్స్ పథకాల అమలు, డ్వాక్రా, మెప్మా గ్రూపుల పనితీరువంటి అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ఆర్థికంగా ఇబ్బందులున్నా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోంది. సంక్షేమం -అభివృద్ధి రంగాలకు సమతూకంగా నిధులు ఖర్చు చేస్తున్నాం. మూలధన వ్యయం కూడా చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులేస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం, తల్లికి వందనం అందరికీ అందించాం. లబ్ధిదారులకు సాయం అందే విషయంలో తలెత్తే చిన్నచిన్న లోటుపాట్లను కలెక్టర్లు సరిదిద్దాలి. మెగా డీఎస్సీ ద్వారా యువతకు 16,347 ఉద్యోగాలు వచ్చాయి. ఇప్పటికే 6 వేలకుపైగా పోలీసు విభాగంలో ఉద్యోగాలిచ్చాం. ప్రభుత్వ విభాగాల్లో ఖాళీలను గుర్తించి భర్తీ చేస్తాం. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజన యువతకే ఉద్యోగాలు ఇచ్చేలా ఉన్న జీవో-3ను సుప్రీం కోర్టు రద్దు చేసింది. దీనిపై ఏంచేయాలనే అంశంపై ఆలోచన చేస్తున్నాం. అలాగే ప్రైవేటు రంగంలోనూ జాబ్స్ వచ్చేలా పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు వచ్చేలా జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలి" అని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం స్త్రీశక్తి విజయవంతమైంది. ఈవీ బస్సులతో ఖర్చు తగ్గుతుంది. కమర్షియల్ కాంప్లెక్సుల నిర్మాణం, కార్గో ద్వారా ఆర్టీసీ ఆదాయం సమకూర్చుకోవచ్చు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం ద్వారా ఏటా రూ.33 వేల కోట్ల వ్యయం చేస్తున్నాం. అక్టోబరు 1న 3 లక్షలమంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సాయం అందిస్తాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

### అన్ని వర్గాలకూ అండగా...

"వడ్డెర్లకు క్వారీల్లో రిజర్వేషన్లు పెట్టడంతోపాటు సీనరేజీలో మినహాయింపు ఇస్తాం. ఇమామ్, మౌజన్లకు కూడా గౌరవవేతనం ఇస్తున్నాం. విజయవాడలో హజ్ హౌస్ త్వరలోనే పూర్తవుతుంది. హజ్ యాత్రికులకు రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తున్నాం. మసీదుల నిర్వహణకు నెలకు రూ.5 వేలు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. అన్ని దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లోనూ బ్రాహ్మణులకు చోటు కల్పించాం. నిర్మాణరంగంలో వర్కర్ల సంక్షేమం కోసం కూడా బోర్డు ఏర్పాటు చేస్తున్నాం. శాశ్వత కుల ధృవీకరణ పత్రం కూడా త్వరలోనే జారీ చేస్తున్నాం. అల్లూరి సీతారామరాజు పేరును భోగాపురం ఎయిర్ పోర్టుకు పెడతాం. కల్లుగీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించాం. తోట చంద్రయ్య, అమర్నాథ్ గౌడ్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యలపై విచారణకు ఆదేశించాం. మత్స్యకారుల సేవలో భాగంగా వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఇస్తున్నాం. ఎవరికీ అన్యాయం జరక్కుండా ఎస్సీ వర్గీకరణను కూడా విజయవంతంగా పూర్తి చేశాం. డ్రైవర్ల సాధికారిక సంస్థ ఏర్పాటు చేసే అంశం పరిశీలిస్తున్నాం. నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేల చొప్పున వేతనం ఇస్తున్నాం. అర్చకులకు గౌరవ వేతనం రూ.15 వేలకు పెంచాం. వేద విద్యార్థులకు రూ.3 వేలు ఇస్తున్నాం. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయించే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. అసంపూర్తిగా ఉన్న కాపు భవనాలను పూర్తి చేసేలా కార్యాచరణ చేస్తున్నాం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలవారిని ఆదుకునేందుకు కార్యాచరణ చేపట్టాం. రజకులకు దోబీ ఘాట్లు, షెడ్లు, ఇస్త్రీ చేయడానికి ఆధునిక మౌలిక వసతులు కల్పించాలి. 200 యూనిట్లు హ్యాండ్లూమ్‌కు, 500 యూనిట్లు పవర్ లూమ్స్ ఉన్నవారికి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

### విద్యార్థికి చేయూత-వైద్యానికి భరోసా

"పాఠశాలల్లో ఉన్న వసతులతో 10 తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా చూడాలి. ఉన్నత విద్య చదువుకునే విద్యార్థులకు కేంద్రం నుంచి పావలా వడ్డీ కింద ఎంతైనా రుణం తీసుకునే అవకాశముంది. ఆ వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేలా విధానాలను రూపొందించండి. సంక్షేమ హాస్టళ్లను కలెక్టర్లు తప్పని సరిగా సందర్శించాలి. విద్యార్థులకు ఇచ్చే ఆహారం, నీరు, వారికిచ్చే దుప్పట్లు, మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలి. అన్ని సంక్షేమ హాస్టళ్ల పునర్నిర్మాణానికి ఎంత వ్యయం అవుతుందో అంచనా వేయండి. అవసరమైతే రాత్రి పూట నిద్రచేసి అక్కడ పరిస్థితుల్ని మార్చండి. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లను మెరుగుపర్చేందుకు నిధుల కొరతలేదు. ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లల్లో చదివే విద్యార్థులు ఐఐటీ, ఐఐఎంవంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించేలా మరింత కృషి చేయాలి. ఇప్పటికే హాస్టళ్లల్లో చదువుకున్న విద్యార్థులు ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధిస్తున్నారు. ఆ సంఖ్య మరింత పెరగాలి. ఆ దిశగా కలెక్టర్లు ఫోకస్ పెట్టాలి. గతంలో చాలామంది అధికారులు ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేసేందుకు ఉత్సాహం చూపేవారు. ఎస్ఆర్ శంకరన్‌లాంటి వారు దానికి ప్రత్యక్ష ఉదాహరణ. శంకరన్ వంటివారిని నేటితరం కలెక్టర్లు ఆదర్శంగా తీసుకోవాలి. కలెక్టర్లు తమ టాలెంట్‌తో కొత్త పంథాలో పాలన చేపట్టాలి. యూనివర్సల్ హెల్త్ సర్వీసుల కింద రూ.2.5 లక్షల భీమా రాష్ట్రంలో ప్రజలందరికీ వర్తిస్తుంది. జన ఔషధి కింద జనరిక్ మెడిసిన్స్ కూడా అందుబాటులోకి తీసుకువచ్చాం. 9 గంటలపాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. పీ-4 మరో గేమ్ చేంజర్ కార్యక్రమం. వాలంటరీగానే అంతా ముందుకు వస్తున్నారు. బలవంతం ఉండదు. పీ-4, డ్వాక్రా, మెప్మాను ఇంటిగ్రేట్ చేసి ముందుకు వెళ్లండి. డ్వాక్రా, మెప్మా, పీ-4లాంటి కార్యక్రమాలతో ఇచ్చిన చేయూతతో ఏమేరకు జీవన ప్రమాణాలు పెరిగాయో చూడాలి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, వర్గాల్లో తలసరి ఆదాయం పెంచేందుకు కృషి చేయాలి" అని చంద్రబాబు సూచించారు.

### ప్రాంతాల మధ్య పోటీ ఉండాలి...
### అభివృద్ధికి పరుగులు పెట్టాలి

"అభివృద్ధిలో ఉత్తరాంధ్ర దూసుకెళ్తోంది. ఉత్తరాంధ్రతో రాయలసీమ పోటీ పడుతోంది. ఉత్తరాంధ్రలో ఆర్సెలార్ మిట్టల్, టీసీఎస్, గూగుల్‌వంటి సంస్థలు వస్తున్నాయి. రాయలసీమలో లేపాక్షినుంచి ఓర్వకల్లు వరకూ పెద్దఎత్తున పరిశ్రమలు వస్తాయి. శ్రీసిటీతో పాటు తిరుపతి కేంద్రంగానూ పరిశ్రమలు వస్తున్నాయి. టూరిజం సర్క్యూట్ల ఏర్పాటు ద్వారా ఆర్థిక ఎకోసిస్టం ఏర్పాటు అవుతుంది. ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా పాలసీలను తీసుకువచ్చాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు కూడా వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం. గ్రీన్ ట్యాక్స్‌ను కూడా రద్దు చేశాం. సీ-వీడ్ కల్చర్‌ను లాజికల్‌గా తీసుకెళ్తే పెద్దఎత్తున ఆర్థిక లబ్ధి చేరే అవకాశం ఉంటుంది. బయోఫ్యూయెల్ సహా వివిధ రకాలుగా సీ-వీడ్ వినియోగం పెరిగింది. అవసరమైతే దాని కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేద్దాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

చైతన్యరథం

# ముఖ్యమైన హామీ నెరవేర్చాం

- మెగా డీఎస్సీ తుది ఎంపిక జాబితా విడుదలపై మంత్రి లోకేష్ సంతృప్తి
- జాబితాను ఎక్స్‌లో విడుదల చేసిన మంత్రి
- ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు
- జాబితాలో లేనివారు నిరుత్సాహపడొద్దు
- ఇకపై ఏటా డీఎస్సీ..అందరికీ ఆవకాశం వస్తుందని భరోసా

అమరావతి (చైతన్యరథం): మెగా డీఎస్సీ తుది ఎంపిక జాబితా విడుదలతో ఒక ముఖ్యమైన హామీ నెరవేర్చామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంతృప్తి వ్యక్తం చేశారు. మెగా డీఎస్సీ తుది ఎంపిక జాబితాను సోమవారం మంత్రి లోకేష్ తన ఎక్స్ ఖాతా ద్వారా విడుదల చేశారు. మెగా డీఎస్సీ హామీని నెరవేర్చాం.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్‌పై తన మొదటి సంతకం చేశారని మంత్రి లోకేష్ గుర్తు చేశారు. తుది ఎంపిక జాబితాలో ఉన్న విజయవంతమైన అభ్యర్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవకాశం అందుకోలేకపోయిన వారు నిరుత్సాహ పడొద్దు. ఇచ్చిన హామీ ప్రకారం, ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం. మీరంతా పట్టుదలతో సిద్ధం అవుతూ ఉండండి. అవకాశం తప్పకుండా వస్తుందని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. 150 రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ విజయవంతంగా మెగా డీఎస్సీ-2025ను పూర్తిచేసింది. మెగా డీఎస్సీ తుది ఎంపిక జాబితా సోమవారం ఉదయం 9.30 నుంచి అధికారిక వెబ్ సైట్ www.apdsc.apcfss.in. ద్వారా అందుబాటులో ఉంచాం. హామీల అమలులో ఇదో మైలురాయి. బాధ్యత, సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తి ఆరంభానికి సంకేతం. చిన్నారుల మేధస్సును తీర్చిదిద్దుతూ, మన విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను ప్రతి తరగతి గదికి చేర్చే దిశగా కొత్తగా నియమితులు కానున్న ఉపాధ్యాయులు ముందుకు సాగబోతున్నారు. నూతనంగా ఎంపికైన వారిని



ఆత్మీయంగా ఆహ్వానించి, వారికి మార్గనిర్దేశం చేయాలని ఉపాధ్యాయ వర్గానికి మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

### అత్యంత పకడ్బందీగా..

నారా లోకేష్.. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే ఉపాధ్యాయ పోస్టుల్లో ఖాళీలన్నీ భర్తీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. హామీ ఇచ్చినట్లుగా మెగా డీఎస్సీ నిర్వహించారు. వీటిని ఆపేందుకు వైసీపీ నేతలు కోర్టుల్లో అనేక పిటిషన్లు వేయించారు. కానీ ప్రక్రియను ఆపలేకపోయారు. వైసీపీ వేసే పిటిషన్లు.. వాటికి కౌంటర్ ఇచ్చే విషయంలో సమర్థమైన న్యాయబృందాన్ని మంత్రి లోకేష్ నియమించారు. ఫలితంగా న్యాయపరంగా ఎలాంటి సమస్యలు కూడా మొత్తం టీచర్ల భర్తీ ప్రక్రియ పూర్తయింది. ఉద్యోగాలను భర్తీ చేయడం కాదు.. నిజమైన ప్రతిభావంతులకే అవకాశం లభించేలా పక్కాగా నిర్వహించారు. పరీక్ష జరిగిన విధానం..ఫలితాలపై చిన్న ఆరోపణ కూడా లేకపోవడం మంత్రి లోకేష్ తీసుకున్న ముందు జాగ్రత్తలకు నిదర్శనం.

---

#### ఇంజనీర్లకు మార్గదర్శి

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య

**- మంత్రి లోకేష్ నివాళులు**

అమరావతి (చైతన్యరథం): దేశం గర్వించదగ్గ ఇంజనీరింగ్ నిపుణులు, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి



సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులు అర్పించారు. ఇంజనీరింగ్ రంగంలో ఆయన సేవలు నిరుపమానం అని కొనియాడారు. దేశ భవిష్యత్ జలాశయాలే అని నమ్మి తాగు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించారు. తన ప్రతిభతో నవ భారత నిర్మాణానికి కృషిచేశారు. ఇంజనీర్లకు మార్గదర్శి మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్లందరికీ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రైవేటు పాఠశాల గోడ కూలి విద్యార్థి మృతిపై మంత్రి లోకేష్ విచారం

– కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

అమరావతి (చైతన్యరథం): కర్నూలు కవ్వాడి వీధిలో ప్రైవేటు పాఠశాల గోడ కూలి ఒకటో తరగతి విద్యార్థి రాఖీబ్(5) మృతి చెందడం పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన తనను ఎంతగానో కలచి వేసిందన్నారు. ఈ ఘటనలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా కర్నూలు జిల్లా అధికారులను ఆదేశించామన్నారు. ప్రైవేటు స్కూళ్ళలో భద్రతా ప్రమాణాల విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశామన్నారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓగా ధాత్రి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో మరో ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవోగా ఏలూరు జేసీ ధాత్రి రెడ్డిని



నియమించింది. ఫైబర్‌నెట్ ఎండీగా కృష్ణా జిల్లా జేసీ గీతాంజలి శర్మ, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ ఎండీగా పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఐపీఎస్ రాహుల్ దేవ్ శర్మకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆయనకు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్, ఏపీఎస్బీసీఎల్ ఎండీగా అదనపు బాధ్యతలతో పాటు డిస్టిలరీస్ అండ్ బ్రేవరీస్ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా జీవో జారీ చేశారు.

# పీపుల్స్ ఫ్రెండ్లీగా రెవెన్యూ వ్యవస్థ

- కలెక్టర్లకు సీఎం స్వేచ్ఛనిచ్చారు
- సద్వినియోగం చేసుకుని రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా మార్చాలి
- వివాదరహిత భూములను 22ఏ జాబితానుంచి తొలగించేలా చర్యలు
- త్వరలో సుమోటోగా పాస్ పుస్తకాలు
- కలెక్టర్లకు ప్రయివేట్ భూముల తప్పుడు రిజిస్ట్రేషన్లను రద్దు చేసే అధికారం
- కేటాయించిన భూముల్లో పరిశ్రమలు పెట్టేలా చూసే బాధ్యత కలెక్టర్లదే
- పకడ్బందీగా పీజీఆర్ఎస్ అమలు... క్రమం తప్పకుండా ఆడిట్
- కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి (చైతన్యరథం): జిల్లా కలెక్టర్లందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూర్తి స్వేచ్ఛనిచ్చారని, దీన్ని కలెక్టర్లు సద్వినియోగం చేసుకుని జిల్లాలను అభివృద్ధి పథంలో నడిపించి రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడానికి దోహదపడాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు. అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో తొలిరోజు సోమవారం ఆయన ప్రారంభోపన్యాసం చేస్తు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ఈ కూటమి ప్రభుత్వం కలకాలం ఉండాలని, ఈ విజన్ కలకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. రెవెన్యూ వ్యవస్థను పీపుల్స్ ఫ్రెండ్లీగా మార్చేందుకు కలెక్టర్ల సహకారం ఎంతో అవసరమన్నారు. భూకబ్జాలను నిరోధించేందుకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చామని తెలిపారు. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో జరిగిన అక్రమాలను అరికట్టేలా చర్యలు చేపట్టామన్నారు. దీనిపై మంత్రుల కమిటీని కూడా ఏర్పాటు చేసి ఓ తుదినిర్ణయానికి వస్తామన్నారు. వివాదరహిత 22ఏ భూములను పరిశీలించి ఆ భూములను ఆ జాబితా నుంచి తొలగించేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. రీసర్వే పగడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు.

### విప్లవాత్మక సంస్కరణలు

ప్రయివేట్ భూములను తప్పుడుగా రిజిస్ట్రేషన్ చేస్తే వాటిని రద్దు చేసే అధికారం కలెక్టర్లుకు అప్పగిస్తూ చట్టంలో మార్పులు చేశామని, దీనిపై త్వరలోనే విధివిధానాలను విడుదల చేస్తామని చెప్పారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ 15 నిమిషాల్లో పూర్తి చేసి పత్రాలు అందజేలా విప్లవాత్మక చర్యలు తీసుకున్నామన్నారు. ఎలాంటి అభ్యంతరాలు లేని భూముల్లో పేదలకు పట్టాలు ఇచ్చేలా జీఓ నెంబరు 30 తీసుకొచ్చామన్నారు. భావి తరాల భవిష్యత్తు కోసం, దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం వివిధ కంపెనీలకు పెద్ద ఎత్తున భూములను కేటాయిస్తున్నామని, ఆ కంపెనీలు ఆ భూముల్లో పరిశ్రమలు నెలకొల్పేలా చూసి, స్థానిక యువతకు ఉపాధి కల్గించేలా చూడాల్సిన బాధ్యత కలెక్టర్ల పైనే ఉంటుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని 40 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారన్నారు. తమ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అని చెప్పినా సూపర్ 12 కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ 15 నెలల్లో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేస్తూ మంచి ప్రభుత్వం అనిపించుకున్నామని, పేదరికాన్ని తరిమికొట్టడంతో పాటు రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ అజెండా అన్నారు. విజన్- 2047 సాధన కోసం కలెక్టర్లు కృషి చేయాలన్నారు. పేదరిక నిర్మూలన కోసం పీ4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేపట్టారని.. దీన్ని విజయవంతం చేయాలన్నారు. గత పాలకుల వల్ల రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టుపట్టిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక రెవెన్యూ శాఖలో అనేక సంస్కరణలు తీసుకు వచ్చామన్నారు. ప్రజల ఆస్తుల పరిరక్షణకు ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని కుడా రద్దు చేశామన్నారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూములను పటిష్టంగా క్రమబద్ధీకరణ చేశామని చెప్పారు. అన్ని రెవెన్యూ రికార్డులు డిజిటలైజేషన్ చేయడం ద్వారా ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నామన్నారు. రెవెన్యూ అప్పీళ్ళ సత్వర పరిష్కారానికి ఇ-కోర్టులను ఏర్పాటు చేశామన్నారు. అర్బన్ ల్యాండ్స్‌కు కూడా ఆటోమ్యుటేషన్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నామని, దీన్ని త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామని చెప్పారు. భూవివాదాలకు చెందిన ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయన్నారు. వీటిని క్రమంగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల్లో భూ వివాదాలకు చెందినవే అధికంగా ఉన్నాయని తెలిపారు. ఈ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేలా పనిచేస్తున్నామని, దీనికోసం ఆడిట్ కూడా చేస్తున్నామన్నారు. నాలా చట్టాన్ని రద్దు చేసి పారిశ్రామికవేత్తలకు , భూ యజమానులకు ఇబ్బందులు లేకుండా చేశాం, రిజిస్ట్రేషన్ పూర్తి అయిన వెంటనే సూమోటోగా పట్టాదారు పాసుపుస్తకం ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దీని ద్వారా భూయజమానులు, రైతులు పాస్ పుస్తకాల కోసం అధికారుల చుట్టూ తిరిగే పని తప్పుతుందన్నారు. రీసర్వే చేసిన గ్రామాల్లో కొత్తగా ఉచితంగా 21 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు సిద్దంగా ఉన్నాయని, వీటిని ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేస్తామని చెప్పారు. ఎటువంటి తప్పులు లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు అందించే బాధ్యత తమ ప్రభుత్వానిదని, రైతులెవ్వరూ కంగారు పడాల్సిన పని లేదని చెప్పారు.

### మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు

నేపాల్ లో చిక్కుకున్న తెలుగవారిని సురక్షితంగా వారి స్వస్థలాలకు విజయవంతంగా రప్పించేలా చర్యలు తీసుకున్న మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి అనగాని కృతజ్ఞతలు తెలిపారు. తెలుగువారిని సుక్షితంగా స్వస్థలాలకు రప్పించడంలో మంత్రి లోకేష్ చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ సవాళ్ళను అధికమిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్ళేందుకు కృషి జరుగుతోందన్నారు. పరిశ్రమలు, ఇంధన రంగాల్లో అనేక సంస్కరణలు తీసుకు వచ్చామని తెలిపారు. పీజీఆర్ఎస్ విధానం ద్వారా ప్రజలకు సంబంధించిన సమస్యల్ని 90 శాతానికి పైగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో సుస్థిరాభివృద్ధికి, అందరికీ సామాజిక న్యాయం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతకు ముందు సీసీఎల్ఏ జయలక్ష్మి సమావేశానికి స్వాగతం పలికారు.

# అభివృద్ధికి కీలకం మహిళల ఆర్థిక స్వావలంబన

**- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా**

తిరుపతి (చైతన్యరథం): మహిళలు ఆర్థిక స్వావలంబన సాధిస్తేనే అభివృద్ధి సాధ్యమని, మహిళల భాగస్వామ్యం లేకుండా వికసిత్ భారత్ సాధించలేమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న జాతీయ మహిళా సాధికారత సదస్సులో రెండో రోజు సోమవారం ఆయన మాట్లాడారు. కొన్నిచోట్ల పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల కొందరు బాలికలు చదువుకు దూరమవుతున్నారని చెప్పారు. అలాంటి చోట సాంకేతికత సహాయంతో బాలికలు విద్యావంతులు అయ్యేలా చూడాలన్నారు. మహిళలను సామాజిక, ఆర్థిక, రాజకీయ, క్రీడా రంగాల్లో మరింత ముందుకి తీసుకువచ్చేలా రెండు రోజుల పాటు చర్చలు జరిగాయన్నారు. ప్రతి మహిళకు భద్రత, ఆత్మ నిర్భరత అందించాలి. పంచాయతీ స్థాయిలో కంప్యూటర్ సెంటర్ ఉండేలా చూడాలి. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఎకనామిక్ రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధిస్తే.. భారత్ ఆర్థికంగా వృద్ధి చెందుతుంది. గ్రామంలోని ప్రతి మహిళకు పని కల్పించి, ఆర్థికంగా స్వతంత్రులను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, కమిటీలు ప్రణాళికలు రూపొందించాలి. దేశంలోని ఆఖరి మహిళకు కూడా ఫలితాలు అందేలా ప్రణాళికలు ఉండాలి. పంచాయతీ, మున్సిపాలిటీ నుంచి పార్లమెంట్ వరకు ప్రతి ఒక్కరూ మహిళల వృద్ధి కోసం కృషి చేయాలి. గ్రామీణ స్థాయి నుంచే మహిళల



నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. అన్ని రాష్ట్రాల్లో విమెన్ కమిటీలు ఏర్పాటు చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థిక, సామాజిక స్వావలంబన సాధించకపోతే మనం వికసిత్ భారత్ కల సాకారం చేసుకోలేమని ఓం బిర్లా అన్నారు.

# మహిళలే అభివృద్ధి నిర్దేశకులు

**- గవర్నర్ అబ్దుల్ నజీర్**

తిరుపతి (చైతన్యరథం): మహిళా సాధికారత కేవలం మహిళలనే కాదు.. మొత్తం సమాజాన్నే వృద్ధి పథంలో నడిపిస్తుందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. తిరుపతిలో రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల శాసన సభల మహిళా సాధికారత కమిటీ జాతీయ సదస్సు రెండో రోజు సోమవారం కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొని ప్రసంగించారు. సతీ సహగమనం, బాల్య వివాహాలు పురాణాల్లో కనిపించవని చెప్పారు. మన వేదాలు, ఉపనిషత్తులు మహిళలను గౌరవించాలని చెబుతున్నాయన్నారు. వారికి గౌరవం లేని చోట ఎన్ని గొప్ప కార్యక్రమాలు చేసినా ఫలితం లేదని పేర్కొన్నారు. రాజా రామ్‌మోహన్ రాయ్ బాల్య వివాహాల రద్దు, వితంతు పునర్వివాహ చట్టాలను తీసుకువచ్చారు.మార్పు మాత్రమే లోకంలో శాశ్వతమైనది. కుటుంబ సంతోషం ఆ ఇంట్లో మహిళల ఆనందంపై ఆధారపడి ఉంటుంది. ఇదే రాష్ట్రానికి, దేశానికి వర్తిస్తుంది. మొల్ల రామాయణం రాసిన కవయిత్రి మొల్లకు తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం ఉంది. కేవలం ఆస్తుల్లో భాగస్వామ్యం



లేకపోవడం వల్ల మహిళలు చాలా సార్లు తండ్రి, సోదరుడు, భర్తపై ఆధారపడతారు. పురుషాధిక్యత సమాజంలో వారికి రెండో స్థానం ఇచ్చారు. కానీ సమాజ నిర్మాణానికి మహిళలే సరైన ఆర్కిటెక్ట్. భారత రాజ్యాంగం అందరినీ సమానంగా గుర్తిస్తుంది. లింగ సమానత్వానికి రాజ్యాంగంలో ప్రాధాన్యత ఉంది. మహిళలు ఎన్నో సవాళ్లను దాటి రాజకీయ, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో పురుషులకు గట్టి పోటీఇస్తున్నారు. సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో వారి హక్కులను కాపాడేలా తీర్పులు ఇచ్చింది.ఆయా తీర్పులు హక్కులను కాపాడటంలోనే కాదు. సమాజ నిర్మాణంలోనూ కీలకపాత్ర పోషించాయి. భారతదేశంలో మహిళల సమానత్వానికి మతం ఎంతో పెద్ద పాత్ర పోషించిందని నొక్కిచెప్పారు.ఒక కుటుంబంలో మహిళ ఆనందంగా ఉంటే... ఆ కుటుంబం మొత్తం ఆనందంగా ఉంటుందని... ఇదే దేశం మొత్తానికి వర్తిస్తోందని పేర్కొన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారు. మహిళల రక్షణ, హక్కుల కోసం అనేక చట్టాలను భారతదేశం చేసింది. అయితే మహిళలను రాజకీయంగా ముందుకు తీసుకుపోవటంలో ఇండియా ఇంకా వెనుకబడే ఉందన్నారు. మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించటంలో 193 దేశా ల్లో 148వ ర్యాంకులో భారతదేశం ఉంది. మిజోరం వంటి రాష్ట్రాల్లో ఒక్క సభ్యురాలు కూడా అసెంబ్లీలో లేరు. మహిళలకు రాజకీయ అవకాశాలు ఉంటేనే అభివృద్ధి సాధ్యం. రువాండాలో 30శాతం పార్లమెంటరీ సీట్లు కేటాయి స్తూ చట్టం చేసిన కొద్ది కాలానికే అక్కడ వృద్ధి అనూహ్యంగా పెరిగింది. రాబోయే రోజుల్లో అమలు కానున్న మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు మన దేశంలో ఈ పరిస్థితిని మారుస్తుంది. ఇది ప్రపంచా నికి భారతదేశం గొప్పతనాన్ని చాటి చెప్పనుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.

# పథకాల అమలులో ప్రజా సంతృప్తి పెరగాలి

- ప్రజా ప్రయోజనమే కలెక్టర్ల అంతిమ లక్ష్యం కావాలి
- సీఎం చంద్రబాబు ఆలోచనలను అందుకునేలా పనిచేయాలి
- కలెక్టర్ల సదస్సులో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల సంతృప్తి శాతం పెరిగేలా జిల్లా కలెక్టర్లు, అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్లకు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో తొలి రోజు సోమవారం మంత్రి పయ్యావుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలు వినూత్నంగా ఉంటాయని, ఆయన ఆలోచనలు ఎంతో ముందుచూపుతో ఉంటాయన్నారు. ఆయన ఆలోచనలు, ఆకాంక్షలను ప్రజలవద్దకు చేర్చి, అవి ప్రతిఫలించేలా కృషి చేయడంలో జిల్లా కలెక్టర్లే ప్రధాన పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వ పథకాలు జిల్లాల్లో సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత కూడా



కలెక్టర్లదేనని, పథకాల అమలులో ప్రజా సంతృప్తి స్థాయి పెరిగేలా కృషి చేయాలన్నారు. మనందరం కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కలిసి పనిచేద్దామని ఆయన కలెక్టర్లకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ముఖచిత్రాన్ని క్షేత్ర స్థాయిలో ప్రతిభవించే విధంగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలి. కొత్త విషయాలను కొత్తగా ఆలోచించే ఎనర్జీ, ఉత్సాహం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పని చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి.

గతంలో ప్రణాళిక శాఖ అంటే కేవలం ఏదో గణాంకాల నమోదుకు మాత్రమే పరిమితమైన శాఖగా ఉండేదని, ఇప్పుడు ఆ శాఖను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఎంతో కీలకమైన శాఖగా మార్చార న్నారు. ఈ శాఖను సమర్థవంతంగా వినియోగించు కోవడం వల్ల జీఎస్‌డీపీ సాధనలో దేశంలోనే ప్రథమ స్థానంలో రాష్ట్రాన్ని నిలపగలిగాం. జాతీయస్థాయి జీఎస్‌డీపీ8.8% ను అధిగమిస్తూ రాష్ట్రం 10.8% జీఎస్‌డీపీ ని సాధించింది. సీఎం చంద్రబాబు వినూత్న ఆలోచనలతో రాష్ట్ర ఆర్థికవ్యవస్థలో సమూల మార్పులు తీసుకు వస్తూ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతూ సంపదను సృష్టిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని స్ఫూర్తిగా తీసుకుంటూ జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో అంకితభావంతో పనిచేస్తూ 2026 కార్యచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేస్తూ ప్రజల సంతృప్తి స్థాయిని పెంచాలని మంత్రి పయ్యావుల పిలుపునిచ్చారు.

## మహిళా భాగస్వామ్యంతోనే

# అభివృద్ధి సాధ్యం

- జాతీయ సదస్సులో సంతృప్తికరంగా చర్చలు
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు



తిరుపతి (చైతన్యరథం): ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా మహిళలు ముందుకువస్తేనే సాధ్యపడుతుందని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం తిరుపతిలో రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల మహిళా సాధికారత కమిటీ జాతీయ సదస్సు రెండో రోజు కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో చింతకాయల అయ్యన్న పాత్రుడు పాల్గొని ప్రసంగించారు. మహిళలను విద్యావంతులను చేయాలని, వారిని ప్రోత్సహించాలని సూచించారు. మహిళలకు విద్య, ఉపాధి అవకాశాలు అందించాలి. వారు విద్యావంతులైతే వృద్ధి సాధించగలం. ఏటా ఇలాంటి సమావేశాలు జరగాలని కోరుకుంటున్నాను. 3 ఏళ్లలో ఏపీకి రాజధాని సిద్ధం అవుతుంది. అప్పుడు అమరావతిలోనూ ఈ సదస్సు నిర్వహించే అవకాశం ఇవ్వాలి. ఈ సదస్సులో ప్రముఖులు ఇచ్చిన సూచనలు మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా ఉన్నాయని స్పీకర్ అయ్యన్న పాత్రుడు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సదస్సులో చాలా గొప్పగా చర్చలు జరిగాయని వెల్లడించారు. ఈ చర్చలు తనకు ఆనందాన్ని కలిగించాయన్నారు. పురుషులతో భాగంగా మహిళలకు సమాన హక్కులు ఏపీలో ఇప్పటికే ఇచ్చామని గుర్తుచేశారు. ఇది ఏపీకి మాత్రమే పరిమితం కాకూడదని... దేశం మొత్తం అమలయ్యేలా తీర్మానం చేసి అమలయ్యేలా చేయాలని సూచించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అధికారంలోకి వచ్చాకే మహిళలకు రాజకీయంగా ప్రాధాన్యం మొదలైందని గుర్తుచేశారు. అందరం కలిసి నడిస్తేనే మహిళా సాధికారత కార్యరూపం దాలుస్తుందని అయ్యన్నపాత్రుడు ఉద్ఘాటించారు.

## రాష్ట్రానికి తాజాగా

# 41,170 మెట్రిక్ టన్నుల యూరియా

- కేటాయించిన కేంద్రం, వివిధ పోర్టుల ద్వారా 18 లోపు రవాణా
- రైతులకు మరింత వెసులుబాటు
- యూరియాపై వైసీపీ దుష్ప్రచారం
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రానికి 41,170 మెట్రిక్ టన్నుల యూరియా వివిధ పోర్టుల ద్వారా చేరుకోనుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం కేంద్రం పలు రాష్ట్రాలకు యూరియాను కేటాయించిన సందర్భంగా రాష్ట్రానికి అధిక ప్రాముఖ్యతను ఇస్తూ 41,170 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందన్నారు. అందులో భాగంగా కృష్ణపట్నం పోర్ట్ ద్వారా 11,605, కాకినాడ పోర్ట్ ద్వారా 18,765, మంగళూరు పోర్ట్ ద్వారా 2700, జైగడ్ పోర్ట్ ద్వారా 8100 మెట్రిక్ టన్నుల యూరియా ఈ నెల 16 నుండి 18 వ తేదీలోపు రవాణా జరుగుతుందని వెల్లడించారు. ఈ కేటాయింపుతో రైతులకు వెసులుబాటు లభిస్తుందన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, రాష్ట్రంలో ఇప్పటికే సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రాష్ట్రానికి అధిక మొత్తంలో యూరియాను కేటాయించేలా చర్యలు చేపడుతున్న సీఎం చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి అచ్చెన్న అన్నారు.

వైసీపీ కావాలనే యూరియా సరఫరాపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని మంత్రి తీవ్రంగా విమర్శించారు. రైతులను ఆందోళనకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలన్న వైసీపీ ఎత్తుగడ ఫలించబోదన్నారు. రైతు సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అన్ని విధాల కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రైతుల సమస్యలను పట్టించుకోలేదని, నేడు మాత్రం తప్పుడు ప్రచారాంతో రైతాంగాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల నమ్మకం కోల్పోయిన పార్టీగా వైసీపీ మిగిలిపోయిందని, వారి నాటకాలకు రైతాంగం మోసపోరని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# పిన్నెల్లి భూ కబ్జాపై ఫిర్యాదు

- గుంటూరులో వైసీపీ నేతల దందా
- రిజిస్ట్రార్‌తో కుమ్మక్కై దొంగ రిజిస్ట్రేషన్
- భూమి రీసర్వేలో అవకతవకలు
- ప్రజావినతుల కార్యక్రమానికి బాధితులు

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమ వారం ప్రజావినతుల కార్యక్రమానికి సమస్యలపై అర్జీదారులు తరలివచ్చారు. తమ గ్రామంలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి రామిరెడ్డి తమ భూమిని ఆక్రమించారని పల్నాడు జిల్లా మాచర్ల మండలం బైరవునిపాడు గ్రామానికి చెందిన జింకల నాగభూషణం ఫిర్యాదు చేశారు. తమ పెద్దలు తమకు ఇచ్చిన పొలాన్ని వారు దౌర్జన్యంగా కబ్జా చేసి దాడి చేసి బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమిని తమకు ఇప్పించాలని కోరారు. ఏపీ ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, ఏపీ వడ్డేర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు అర్జీలు స్వీకరించారు.

### స్థలాన్ని దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు

విశాఖపట్నం జిల్లా మాల్కాపురం మండలం జనతాకాలనీకి చెందిన నిమ్మగడ్డ యశోద గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోరంట్లలో సర్వే నెం.465/1లోని 425 గజాల స్థలం ప్లాట్ 173,174లో ఉంది. గత 11 ఏళ్లుగా స్థలం తమ స్వాధీనంలో ఉంది. వైసీపీకి చెందిన డొక్కుపల్లి వెంకటరెడ్డి, సోమసాని దీలిప్ జయరామ్, మధ్యవర్తులు సుంకర హరిబాబు, సంజీవ రెడ్డి అనే వారు గత రెండేళ్లుగా భూమిని అమ్మాలని బెదిరిస్తున్నారు. తమ విక్రయించ మని చెప్పిన తిరువూరు రిజిస్ట్రార్ బానోతు జగన్‌తో కుమ్మక్కై తమ పేరుతో ఉన్న స్థలాన్ని 02-01-2025 నాడు దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

### భూ సమస్య పరిష్కరించాలి

గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం వేమవరం గ్రామాని కి చెందిన మందాళ దశరథరామిరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చేజర్ల గ్రామంలో సర్వే నెం.176లో య.4.32 సెంట్లు వ్యవసాయ భూమిని కొనుగో లు చేశాను. ఈ భూమిని 2008లో చేజర్ల గ్రామానికి చెందిన అట్లూరి రామిరెడ్డి వారి కుమారుల వద్ద కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాను. రీ సర్వేలో తమ భూమిని య.4.01 సెంట్లు గా ఆన్‌లైన్ నమోదు చేశారు. ఈ సమస్య గురించి తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌కు తెలుపగా వారు సమస్య పరిష్క రించాలని పల్నాడు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారులు తమ భూమి కొలిచారు. అప్పుడు తమ భూమి య. 4.01 సెంట్లుగాను మిగిలిన య.0.13 సెంట్లు పక్కన హద్దుదారులు అయిన గంజబోయిన వెంకటేశ్వర్లు, గంజబోయిన కబ్బయ్య భూమిలో ఉంది. దీనిపై అధికారులు చర్యలు తీసుకు నేందుకు ప్రయత్నించగా వారు తమపై దాడి చేసేందుకు ప్రయత్నించారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూ సమస్యను పరిరిష్కరించాలని కోరాడు.

### భూమి మరొకరి పేరుతో ఆన్‌లైన్ చేసుకున్నారు

గుంటూరు జిల్లా జొన్నలగడ్డ గ్రామానికి తాళ్ల భూలక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.233రు నందు య.0.44 సెంట్లు, సర్వే నెం.234లో య.0.30 సెంట్లు, సర్వే నెం.231లో య.0.38 వ్యవసాయ భూమి తమ పూర్వార్జి తం ద్వారా సంక్రమించింది. సదురు భూమికి సంబంధించి తాళ్ల బ్రహ్మారెడ్డి ఆయన తాళ్ల శేషారత్నం ఖాతా నెం.285లో ఆన్‌లైన్ అక్రమంగా నమోదు చేసుకున్నారు. సర్వే నెం.231లో య.0.38 సెంట్లు భూమి తమ పేరున పట్టాదారు పాసు పుస్తకంలో జత చేయలేదు. కానీ భూమి హక్కు తన పేరు మీదనే ఉంది. సర్వే నెంబర్లు 234,233,231లలో తమకు వారసత్వంగా సంక్రమించి న భూమిని అడంగల్, 1బీలలో తమ పేరు చేర్పించి న్యాయం చేయాలని కోరారు.

### పొలంలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు

పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన చొప్పరపు శ్రీదేవి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. బాపట్లలో 2012లో య.1. 50 సెంట్లు భూమిని కొనుగోలు చేశాను. తమ భూమిలో తమకు తెలియకుండా ఇసుకను తీస్తున్నారు. భూమి అంతా గుంటలు గుంటలుగా పూడిక తీసి సాగు చేసుకోకుండా పాడు చేశారు. దీనిపై బాపట్ల తాలూకా పోలీస్ వారికి ఫిర్యాదు చేస్తే వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పొలంలోకి వెళ్లి వ్యవసాయ చేయ కుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కొటికం పరమేశ్వరరా వు, కొంది వ్యక్తులు తమ పొలం దగ్గర నుంచి వస్తుంటే కన్న మామిడయ్య, వారి కుమారులు కారులో వచ్చి అడ్డగించి తమను పరమేశ్వరరావుని అసభ్యకరంగా బూతులు తిట్టారు. అంతేకా కుండా కొటికల పరమేశ్వరరావుపై దాడి చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

# వక్ఫ్ చట్టంపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

- చంద్రబాబు కృషితోనే జేపీసీకి సవరణలు
- మూడు అంశాలపై స్టే విధించింది
- న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్



అమరావతి (చైతన్యరథం): వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పును స్వాగతిస్తున్నట్లు న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం సవరణలపై ముస్లిం వర్గాలలో నెలకొన్న ఆందోళనను దృష్టిలో పెట్టుకుని వారి మనోభావాలకు అనుగుణంగా వక్ఫ్ చట్టాన్ని జేపీసీ దృష్టికి వెళ్లేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేశారని పేర్కొన్నారు. అప్పుడు జేపీసీ కొన్ని అసమంజస సవరణలను తొలగించగా.. నేడు సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పులో మిగిలిన అసమంజస సవరణలపై స్టే విధించిందన్నారు. వక్ఫ్ చట్ట సవరణల అమలుపై సుప్రీం మధ్యంతర తీర్పును వెల్లడించి రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులను కాపాడి, తన ఔన్నత్యా న్ని చాటి చెప్పడంతో ప్రజల విశ్వాసాన్ని గెలిచిందన్నారు. వివాదాస్పద అస్థిని కలెక్టర్ విచారణ చేసి అనుమతిస్తే తప్ప అది వక్ఫ్ ఆస్తిగా పరిగణించబడదన్న సవరణ, ఐదేళ్లుగా ఇస్లాం పాటిస్తున్న వ్యక్తి మాత్రమే వక్ఫ్‌కి దానం చేయగలడు అన్న మరో సవరణపై స్టే విధించడం జరిగిందని వివరించారు. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతర సభ్యులు నలుగురు కంటే ఎక్కువ ఉండకూడదని, రాష్ట్ర వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతర సభ్యులు ముగ్గురు కంటే ఎక్కువ ఉండకూడదని, వీలైనంత వరకు ముస్లింనే రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవోగా నియమించాలని సుప్రీం కోర్టు చెప్పిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

## కొత్త ఆరోగ్య బీమా అమలులో

# పెరిగిన ప్రభుత్వాసుపత్రుల పాత్ర

- 324 వైద్యసేవలు కేటాయించిన ప్రభుత్వం
- 2,736 రకాల వైద్యసేవల క్రమబద్ధీకరణ
- వాటికి ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా చెల్లింపులు
- అరుదైన 197 సేవలకు ట్రస్టు మంజూరు
- మిశ్రమ విధానంలో 3,257 వైద్యసేవలు

మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదిం చిన మిశ్రమ విధానంలో అందరికీ ఆరోగ్య బీమా పథకం అమల్లో ప్రభుత్వాసుపత్రుల పాత్రను పెంచారు. ఈ దిశగా 155 రకాల వైద్యసేవలను ప్రభుత్వాసుపత్రులకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీంతో ప్రభుత్వాసుపత్రులకు ప్రస్తుతం రిజర్వ్ చేసిన 169 రకాల సేవలతో నూతన విధానంలో మొత్తం 324 రకాల వైద్యసేవలను ప్రభుత్వాసుపత్రుల ద్వారా ప్రజలకు లభిస్తాయి. ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా అత్యంత అరుదుగా లబ్ధిదారులు వాడుకుంటున్న 197 రకాల వైద్యసేవలకు ట్రస్టు ద్వారా ఉచితంగా సేవలందుతాయి. గత ప్రభుత్వం పెంచి చూపిన వైద్యసేవలు ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్యసేవ కింద లబ్ధిదారులుకు ఉచితంగా అందించబడుతున్న వైద్యసేవలు, కొత్త మిశ్రమ విధానం కింద వాటిని క్రమబద్ధీకరించిన వైనాన్ని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్షించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రజలకు అందించబడే వైద్యసేవలను పెంచి చూపటానికి, చికిత్సలో సారూప్యతతో పాటు ఒకే రకం ప్యాకేజీ విలువ కలిగిన పలురకాల వైద్యసేవలను విడివిడిగా చూపటం తో మొత్తం సేవల సంఖ్య 3,257కు పెరిగినట్లు అధికారులు వివరించారు. అటువంటి సారూప్యత కలిగిన సేవలను వివిధ విస్తృత కేటగిరీలుగా వర్గీకరించటంతో సేవల సంఖ్య 186 మేరకు తగ్గినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వాసుపత్రులకు కేటాయించిన 324 సేవలు, అరుదుగా వాడుకోబడుతున్న 197 సేవలు మినహాయించగా మిగిలిన 2,736 సేవలను 2,550 సేవలుగా క్రమబద్ధీకరించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ 2,550 సేవలకు నూతన పథకం అమలుకు ఎంపిక కానున్న ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా చెల్లింపులు జరుగుతాయి. ఈ రీతిన ప్రస్తుతం ప్రజలకు అందించబడుతున్న 3,257 వైద్య సేవలను నూతన బీమా పథకంలో లబ్ధిదారులకు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. సేవల సంఖ్యను పెంచిన వైనం ఆరోగ్యశ్రీ పథకంలో అందించబడిన వైద్యసేవల సంఖ్యను ఎక్కువగా చేసి చూపటానికి గత ప్రభుత్వం అనుసరించిన విధానాన్ని వైద్యులు మంత్రికి వివరించారు.



### ఇందుకోసం అనుసరించిన విధానాలు

1. డెంగ్యూ, టైఫాయిడ్, పారా టైఫాయిడ్ జ్వరాల చికిత్స విధానం, ప్యాకేజీ విలువలు ఒకటే అయినా గత ప్రభుత్వం వాటిని విడివిడిగా చూపించింది. దీనికి బదులుగా వాటిని జ్వరాలు అన్న కేటగిరీలో చేర్చడం జరిగింది.
2. గుండెకు సంబంధించిన రైట్ హార్ట్ కేథటరైజేషన్, లెఫ్ట్ హార్ట్ కేథటరైజేషన్ (స్టెంట్ వేయడం) ఒకే కేటగిరీ కింద నూతన బీమా పథకంలో చేపడతారు.
3. వివిధ రకాలుగా చూపబడుతున్న అల్సర్ చికిత్సలను ఏకీకృతం చేసి అల్సర్ చికిత్సలు అన్న కేటగిరీలో చేర్చారు.

ఈ విధంగా సారూప్యత కలిగిన 319 రకాల వైద్యసేవలను 133 రకాలుగా వర్గీకరించారు. ఉన్నత వైద్యుల బృందం క్షుణ్ణం గా అధ్యయనం చేసి నూతన వర్గీకరణను సూచించింది. ప్రభుత్వాసుపత్రులకు కేటాయించబడిన సేవలు వివిధ ప్రభుత్వా సుపత్రుల్లో ఏర్పాటు చేయబడిన మౌలిక సదుపాయాలు, అందు బాటులో ఉన్న వైద్యసిబ్బందిని దృష్టిలో పెట్టుకుని వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకునే దిశగా 155 రకాల వైద్యసేవలను అదనంగా నూతన పథకం కింద ప్రభుత్వాసుపత్రులకు కేటా యించడం జరిగింది. ఎక్కువ సంఖ్యలో జరిగే గర్భాశయ తొలగింపు, ఎపెండిక్స్ తొలగింపు, ఈఎన్‌టీ సేవలను ఈ కేటగిరీలో చేర్చారు. అత్యంత అరుదుగా అవలంబించే థైమస్ గ్లాండ్ తొలగింపు, చిన్నప్రేగు మొదటి భాగం (డియోడినమ్) తొలగింపు వంటి 197 రకాల వైద్యసేవలకు ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు ద్వారా చెల్లింపులు జరుగుతాయి. నూతన పథకం అమలు కు ఎంపిక కాబడే ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రభుత్వం చెల్లించాల్సిన ప్రీమియం ఖర్చు బీమా పథకం కింద అందించబడే వైద్యసేవల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది. సేవల సంఖ్య ఎక్కువ ఉంటే.. ఆ మేరకు ప్రీ ఆథరైజేషన్, పాలనా వ్యయం వంటి అంశాల ఆధారంగా చెల్లించాల్సిన ప్రీమియం పెరుగుతుంది. గత ప్రభు త్వ వైద్యసేవల వర్గీకరణ ప్రకారం ఈ ఖర్చు పెరిగే అవకాశం ఉన్నందున దానిని నియంత్రించే దృష్టితో సహేతుక రీతిలో వైద్యసేవల నూతన వర్గీకరణ చేయటం జరిగింది అని అధికా రులు మంత్రి దృష్టికి తెచ్చారు. నూతన ఆరోగ్య బీమా పథకం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మిశ్రమ విధానంలో అందరికీ ఆరోగ్య బీమా పథకం కింద రాష్ట్రంలో 1.63 కోట్ల లబ్ధిదారుల కుటుంబాలకు సంవత్సరానికి రూ.2.5 లక్షల మేరకు ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా బీమా కల్పిస్తారు. ఇందులో మొదటిసారిగా పేదరిక రేఖకు పైన ఉన్న 20 లక్షల ఏపీఎల్ కుటుంబాలకు కూడా ఆరోగ్య బీమా లభిస్తుంది. ఉద్యోగస్తులకు, పాత్రికేయులకు ప్రత్యేక ఆరోగ్యసేవల పథకాలు అమల్లో ఉన్నా యి. ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్యసేవ కింద ఉచితంగా వైద పొందు తున్న 1.43 కోట్ల కుటుంబాలకు రూ.2.5 లక్షలు దాటి రూ. 25 లక్షల వరకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్య ట్రస్టు ద్వారా ప్రభుత్వమే భరిస్తుంది.

# రాష్ట్రంలో సోలార్ విప్లవం

- 2026 మార్చి నాటికి 2.93 లక్షల వ్యవసాయ పంపుసెట్లు సోలార్‌గా మార్పు
- 12,762 మెగావాట్ల పీక్ లోడ్ ఎదుర్కొంటాం
- మేనిఫెస్టోలోని విద్యుత్ సబ్సిడీ పథకాల అమలు
- అత్యధిక విద్యుత్ వినియోగ జిల్లాగా తిరుపతి
- వేగవంతంగా స్మార్ట్ గ్రిడ్ ఆధునికీకరణ
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



అమరావతి (చైతన్యరథం): సచివాలయంలో సోమవారం కలెక్టర్లతో సీఎం చంద్రబాబు నిర్వహించిన నాల్గో కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, ఇంధన శాఖ కార్యదర్శి విజయానంద్ రాష్ట్ర విద్యుత్ రంగంపై సమగ్రమైన వివరణ ఇచ్చారు. పునరుత్పా దక ఇంధన విస్తరణ, గ్రిడ్ ఆధునికీకరణకు సంబంధించిన ప్రతి ష్టాత్మక ప్రణాళికలను వివరించారు. వచ్చే అక్టోబరు నుంచి 2026 మార్చి వరకు రాష్ట్రం 12,762 మెగావాట్ల అంచనా పీక్ లోడ్‌ను చేరుకునే స్థితిలో ఉందని, రోజువారీ డిమాండ్ 207 నుంచి 250 ఎంయూ వరకు ఉంటుందని చెప్పారు. 21,728 మెగావాట్ల ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ ఉన్నప్పటికీ, దాదాపు 50 శాతం పునరుత్పాదక ఇంధన వనరుల నుంచి వస్తుంది. వీటి అనిశ్చిత స్వభావం వల్ల 24గంటల డిమాండ్ తీర్చడంలో సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు. సెప్టెంబరు 10, 2025న రాష్ట్రం 12,527 మెగావాట్ల పీక్ డిమాండ్‌ను నమోదు చేసిందని, సెప్టెంబరు 2025లో ఇంధన వినియోగం 2,974 ఎంయూకు చేరుకుందని నివేదించా రు. ముఖ్యంగా గత సంవత్సరంతో పోల్చితే నెలవారీ డిమాండ్ 15.38 శాతం పెరిగింది. ఇది రాష్ట్రంలో పెరుగుతున్న ఇంధన అవసరాలు, ఆర్థిక కార్యకలాపాలను చూపిస్తుందని వివరించారు.

### మేనిఫెస్టోలో విద్యుత్ సబ్సిడీల అమలు

విద్యుత్ సబ్సిడీలకు సంబంధించిన అన్ని ప్రధాన మేనిఫెస్టో హామీలను విజయవంతంగా నెరవేర్చామని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ధోబీ ఘాట్లకు ఉచిత విద్యుత్ సరఫరా అందు తోందని, పవర్‌లూమ్‌లకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, హ్యాండ్‌లూమ్‌లకు నెలకు 200 యూని ట్ల వరకు ఇస్తున్నామని చెప్పారు. హెయిర్ కటింగ్ సెలూన్‌లకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా పెంచా మని, రైతులకు రోజుకు 9 గంటల ఉచిత విద్యుత్ ప్రయోజనాలు కొనసాగుతున్నాయని వివరించారు. రాష్ట్రంలోని భారీ పునరుత్పా దక ఇంధన చోదనను ప్రకటించారు.

ఏపీ డిస్కామ్ 2,93,587 వ్యవసాయ పంపు సెట్ల సోలారైజేషన్‌కు టెండర్లను ఆహ్వానించా మని, మొత్తం సోలార్ కెపాసిటీ దాదాపు1,163 మెగావాట్లు ఉం టుందని వివరించారు. డెవలపర్లకు భూములను ఇస్తున్నామని, ఈ ప్రాజెక్టు 2026 మార్చి నాటికి పూర్తవుతుందని వివరించారు. అదనంగా భారత ప్రభుత్వ కార్యక్రమంతో అనుసంధానించిన రూఫ్‌టాప్ సోలార్ కార్యక్రమం గురించి చర్చించారు. తిరుపతి జిల్లాలోని నారావారిపల్లె, చిత్తూరు జిల్లా నాడిమూరులో పైలెట్ ప్రాజెక్టులను విజయవంతంగా అమలు చేశామని, మొత్తం రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ 393 కేడబ్ల్యూపీ ఉందని తెలిపారు. ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ 6 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని 1,198.21 ఎండబ్ల్యూపీ గ్రిడ్ కనెక్టెడ్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లకు టెండర్లను ఆహ్వానించిందని వివరించారు.

### విద్యుత్ వినియోగంలో ఏప స్థానం

ప్రెజంటేషన్‌లో 2025వ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాస కం, 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం మధ్య జిల్లాల వారీ విద్యుత్ వినియోగ నమూనాలలో ఆసక్తికరమైన మార్పులను వెల్లడించారు. తిరుపతి జిల్లా 2026వ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 1,448 ఎంయూ తో అత్యధిక విద్యుత్ వినియోగిం చే జిల్లాగా నిలిచింది. మూడవ స్థానం నుంచి పైకి ఎగబాకింది, అయితే ఎన్టీఆర్ జిల్లా 1,032 ఎంయూతో రెండవ స్థానానికి చేరుకుంది, గుంటూరు 923 ఎంయూతో మూడవ స్థానంలో ఉంది. ఈ ర్యాంకింగ్‌లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పారిశ్రా మిక, ఆర్థిక అభివృద్ధి నమూనాలను ప్రతిబింబిస్తున్నాయని, విద్యుత్ వినియోగం ఆర్థిక కార్యకలాపాలు, వృద్ధికి కీలక సూచికగా పనిచేస్తోందని తెలిపారు. స్మార్ట్ మీటరింగ్, లాస్ రిడక్షన్ వర్కులపై దృష్టి సారించిన రివ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టర్ స్కీమ్‌పై వివరణాత్మక అప్‌డేట్లను అందించా రు. రాష్ట్రం 4,845 లొకేషన్లలో ఫీడర్ సెగ్రిగేషన్ వర్కులను చేపట్టింది. ఇందులో 1,657 పనులు పూర్తయ్యాయి. 1,672 ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఫీడర్ బైఫర్గేషన్ వర్కులలో 938 ప్రాజె క్టులను ప్లాన్ చేశాం.. 469 పూర్తయ్యాయి.. 176 పురోగతిలో ఉన్నాయని వివరించారు.

### పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వేగవంతం

పునరుత్పాదక ఇంధన స్వీకరణ, గ్రిడ్ మెరుగుదల ప్రాజెక్టు లను వేగవంతం చేయడానికి నిర్దిష్ట చర్యలను జిల్లా కలెక్టర్లకు వివరించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కమ్యూనిటీలపై ప్రత్యేక దృష్టి సారించి అందరు వినియోగదారుల రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్లను రివ్యూ చేసి మానిటర్ చేయా లని కలెక్టర్లను ఆదేశించారు. కంప్రెస్డ్ బయో-గ్యాస్ ప్లాంట్లు, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు భూములను గుర్తించే బాధ్యతను కలెక్టర్లకు అప్పగించారు. వివిధ రకాల ప్రాజెక్టులకు నిర్దిష్ట జిల్లాలను కేటాయించారు. పీఎం కుసుం స్కీమ్ కింద సోలార్ ప్రాజెక్టులు సాఫీగా అమలయ్యేందుకు వచ్చే సవాళ్లకు వేగవం తమైన పరిష్కారం కోసం డిస్కామ్, ఎన్‌ఆర్‌ఈడీసీఏపీతో సన్నిహిత సహకారం అవసరమని కలెక్టర్లకు చెప్పారు.

## లక్ష్యానికి మంచి ఉపాధి పనిదినాలు

- 15.28 పనిదినాలు కల్పించిన రాష్ట్రం
- గ్రామాల్లో 58,436 కిమీ సిమెంటు రోడ్లు
- రూ.2850 కోట్లతో అడవితల్లి బాట
- 10 లక్షల ఫామ్‌పాండ్స్ ఏర్పాటు లక్ష్యం
- పీఆర్ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్



అమరావతి (చైతన్యరథం): ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీలకు 15 రోజుల పనిదినాలు కల్పించాలనే లక్ష్యాన్ని మించి 15.28 రోజుల పనిదినాలు కల్పించినట్లు పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ వెల్లడించా రు. సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో ఆయన తన శాఖలో జరుగుతున్న కార్యకలాపాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పనులు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 63.60 లక్షల మందికి పని కల్పిం చామన్నారు. ఈ పథకం కింద రూ.6057.84 కోట్లు వెచ్చించిన ట్లు చెప్పారు. పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా 4వేల కిలోమీటర్ల రోడ్లు సీసీ రోడ్లుగా మార్చామన్నారు. అలాగే 22514 పశు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో 10 లక్షల ఫామ్ ఫండ్స్ ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఇప్పటికే 1.02 లక్షల ఫామ్ ఫాండ్స్ నిర్మాణాలు పూర్తి అయ్యా యని జిల్లా కలెక్టర్లు వీటి నిర్మాణాలపై దృష్టి పెట్టాలని కోరారు. గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమానికి కలెక్టర్లు ప్రత్యేక ప్రాధాన్య మివ్వాలని సూచించారు.

### గ్రామాల్లో కాంక్రీటు రోడ్లు

రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో అంతర్గత రోడ్లను కాంక్రీటు రోడ్లు గా మార్చే పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో మొత్తం 71,436 కిలోమీటర్ల మేర గ్రామ అంతర్గత రోడ్లున్నాయని, అందులో 58,436 కిలో మీటర్ల అంతర్గత రహదారులను కాంక్రీటు రోడ్లుగా మార్చామని మిగిలిన 18 శాతం రోడ్లు (13వేల కిలోమీటర్లు) ను కాంక్రీటు రోడ్లుగా మార్చే పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ పనులు వేగవం తంగా పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలని సూచించారు.

### గిరిజనానికి అడవి తల్లిబాట

రోడ్డు కనెక్టివిటీ లేక ఇబ్బందులు పడుతున్న గిరిజన ప్రాంతా లకు అడవి తల్లిబాట కార్యక్రమంలో భాగంగా రోడ్లు నిర్మిస్తున్నా మని తెలిపారు. 1753 గిరిజన ఆవాస ప్రాంతాలకు సంబంధించి 1483 ఆవాస ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ లేదని తెలిపారు. 270 ఆవాస ప్రాంతాలకు ఇప్పటికే రోడ్డు కనెక్టివిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. మరో 317 ఆవాస ప్రాంతాలకు రోడ్డు నిర్మా ణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. రూ.2850.53 కోట్లతో 1483 గిరిజన ఆవాస ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ ఏర్పా టు చేస్తామన్నారు. 2028-2029 కల్లా ఈ పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

## మెడికల్ కాలేజీలపై వైసీపీ కట్టుకథలు

- తోడేళ్లలాగా ప్రజలను మోసగించే యత్నం
- వారి అబద్ధాలు చూసి నవ్వుకుంటున్నారు
- అప్పులు తెచ్చి నిధులు పక్కదారి పట్టించారు
- నోరుందని ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకోం
- మాజీ మంత్రి పీతల సుజాత ధ్వజం



మంగళగిరి (చైతన్యరథం): వైసీపీ పాలనలో వైద్య కళాశాల ల నిర్మాణాల్లో జరిగిన నిర్లక్ష్యంపై మాజీ మంత్రి పీతల సుజాత మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావే శంలో వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని ఎండగడుతూ వాస్తవాలను వివరించారు. వైసీపీ వైద్య కళాశాలల పేరుతో కొత్త నాటకానికి తెరతీసిందని ఆరోపించారు. వైసీపీ నేతలు తోడేళ్లలాగా ప్రజ లను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు.. వారి మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. మొండి గోడలు కూడా పూర్తికాని 17 వైద్య కళాశాలల గురించి జగన్‌రెడ్డి గొప్పలు చెప్పుకుంటుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు.. వైసీపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీల కోసం అప్పులు చేసి తెచ్చిన నిధులను పక్క దారి పట్టించిందని, పులివెందుల కళాశాలకు నిధులు కేటా యించి మిగతా వాటిని నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కనీసం 15-20 శాతం కూడా ఖర్చు పెట్టకుండా కాలేజీలు కట్టేశామని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వేరే భవనాలు చూపించి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శిం చారు. వైసీపీ చేసిన అన్యాయాల వల్ల రెండు వేల మంది విద్యార్థులు సీట్లు కోల్పోయారని మండిపడ్డారు.

### రాజకీయ ప్రయోజనాల కోసమే..

వైసీపీ మహిళా నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం తప్పు డు ప్రచారం చేస్తున్నారని, కానీ జగన్‌రెడ్డి తమ తల్లి విజయ మ్మను రాజకీయ ప్రయోజనాల కోసం రోడ్డు మీదకు లాగినప్పు డు మహిళా నేతలం అని చెప్పుకునే రోజా, విడుదల రజినీ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి తన తల్లిని, చెల్లిని బయటకు పంపించినప్పుడు వారెందుకు మహిళల తరపు న నిలబడలేదని నిలదీశారు. నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని, సోషల్ మీడియా ఉందని తప్పుడు ప్రచారం చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో మంగళగిరిలో ఎయిమ్స్ ఆస్పత్రిని వేగంగా పూర్తి చేస్తే వైసీపీ ప్రభుత్వం అక్కడ రోగులకు కనీసం మంచినీరు కూడా కల్పించలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఆరు నెలల్లోనే ఎయిమ్స్‌లో అన్ని వసతులు కల్పిం చిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, యువతకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో వెనకాడదని తెలిపా రు. లోకేష్ ప్రజలకు ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందిస్తున్నారని, నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించి వారికి సహాయం అందించారని ఆమె ప్రశంసించారు. వైసీపీ ప్రభుత్వంలాగా దోచుకోవడం కూటమి ప్రభుత్వ లక్ష్యం కాదని, చంద్రబాబు, లోకేష్ ప్రజాసేవకు అంకితమయ్యారని అన్నారు. కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే ముందు ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసి “పాతాళంలోకి తొక్కేశారు” అని ఆమె గుర్తుచేశారు. ఈ ఫలితాలను బట్టి వైసీపీ నేతలు బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. వైసీపీ చేసిన తప్పిదాల వల్లే మెడికల్ సీట్లు తగ్గాయని, జగన్‌రెడ్డి నిర్లక్ష్యం వల్ల వైద్య విద్యా ర్థులకు నష్టం జరిగిందన్నారు. వైసీపీ చేసిన పాపాలను చంద్ర బాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సరిచేస్తోందని చెప్పా రు. రుషికొండ ప్యాలెస్ కోసం ఖర్చు పెట్టిన డబ్బును మెడికల్ కాలేజీలకు ఖర్చు చేసి ఉంటే కొంతమంది విద్యార్థులకైనా న్యాయం జరిగి ఉండేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, దుబారా ఖర్చులకు పాల్ప డిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో సంక్షే మం, అభివృద్ధి కోసం పనిచేస్తుందని నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందించడానికి ముందుంటుందని స్పష్టం చేశారు. ఛానల్స్, సోషల్ మీడియా ఉన్నాయని ఇష్టం వచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

# మెగా డీఎస్సీ తుది జాబితా విడుదల

- ఈ నెల 19న అభ్యర్థులకు నియామక పత్రాలు
- రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద ఉపాధ్యాయ భర్తీ
- 15,941 పోస్టుల భర్తీ..406 పోస్టులు ఖాళీ
- పురుషులతో సమానంగా మహిళల ఎంపిక
- చారిత్రాత్మకంగా రిజర్వేషన్ల అమలు
- ఎస్సీ సబ్ క్లాసిఫికేషన్, స్పోర్ట్స్ పర్సన్స్‌కు 3%
- మొదటిసారి వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్
- 100కు పైగా కేసులున్నా 150 రోజుల్లోనే పూర్తి
- ఇక సెకండ్ లిస్ట్..వెయిటింగ్ లిస్ట్‌లు ఉండదు
- పాఠశాల విద్యశాఖ కార్యదర్శి కోన శశిధర్



అమరావతి (చైతన్యరథం): ఎంతో పారదర్శకంగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను కేవలం 150 రోజు ల్లో పూర్తిచేసి ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను జారీ చేయ డం జరిగిందని పాఠశాల విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్ పేర్కొన్నారు. సోమవారం సచివాలయం ప్రచార విభాగంలో పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయరామరాజుతో కలసి మీడి యా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నేడు చాలా శుభదినం..ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఫైనల్ సెలెక్షన్ లిస్ట్ అందరికీ అందుబాటులో ఉందని చెప్పారు. ఏపీ ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ 2025 నియామక ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిందని, ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద, అత్యంత పారదర్శక ఉపాధ్యాయ నియామక ప్రక్రియగా తెలిపారు. ఈ ప్రక్రియ 2024 జూన్ 13న జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు నంబర్ 27తో మొద లైందని చెప్పారు. ఎక్కువమంది అభ్యర్థులకు అవకాశాలు కల్పిం చడానికి, ప్రభుత్వం అక్టోబర్ 2024లో రెండవసారిగా టెట్ పరీక్ష నిర్వహించిందని వివరించారు. 100కు పైగా కేసులు పెట్టినా ఏ ఆటంకం లేకుండా, విమర్శలకు తావు లేకుండా డీఎస్సీ నిర్వహించామని, కేవలం 150 రోజుల్లో మొత్తం భర్తీ ప్రక్రియ పూర్తి చేశామని వివరించారు. డ్రాఫ్ట్ కీపై లక్షా 40 లక్షల అభ్యంతరాలు వచ్చినా అన్నింటికీ సమర్థంగా జవాబు ఇచ్చామని తెలిపారు.

### అభ్యర్థుల నుంచి అద్భుతమైన స్పందన

గవర్నమెంట్ ఆర్డర్ నంబర్ 77, తేదీ ఆగస్టు 2, 2023 కింద వర్టికల్, మొట్ట మొదటిసారిగా హారిజాంటల్ రిజర్వేషన్లను అమలు చేశామని చెప్పారు. మొదటిసారిగా ఎస్సీ సబ్ క్లాసిఫికే షన్‌ను రాష్ట్రంలో గవర్నమెంట్ ఆర్డర్ నెంబర్ 46, ఏప్రిల్ 19 కింద ప్రవేశపెట్టామని వివరించారు. అదనంగా ఆర్డర్ నెంబర్ 47 ప్రకారం మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్స్‌కు 3 శాతం రిజర్వే షన్ అమలు చేశామని తెలిపారు. ఈ నియామకాలు ప్రభుత్వ, పంచాయతీరాజ్, మునిసిపల్ పాఠశాలలు, అలాగే ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్స్ కింద ఉన్న పాఠశాలలకు విస్తరించామని చెప్పారు. అభ్యర్థుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని, ఏప్రిల్ 20 మరియు మే 15, 2025 మధ్య కాలంలో 3,36,300 అభ్యర్థుల నుండి 5,77,675 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ముఖ్యంగా 87% అభ్యర్థులు వారి మొదటి ప్రాధాన్యత పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం జరిగిందన్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జూన్ 6 నుంచి జూలై 2, 2025 వరకు రెండు షిఫ్టుల్లో పటిష్టమైన భద్రతా చర్యలతో నిర్వహించామని తెలిపారు. ప్రాథ మిక సమాధానాల కీ జూలై 5న విడుదల చేసి జూలై 12 వరకు అభ్యంతరాలు స్వీకరించినట్లు చెప్పారు. నిపుణుల సమీక్ష తర్వా త ఆగస్టు 1న ఫైనల్ కీ ప్రచురించామని వివరించారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు, కొన్ని కేటగిరీలకు షిఫ్టుల కారణంగా (69 కేటగిరీలలో 9 కేటగిరీలకు), జాతీయంగా గుర్తించబడిన నార్మ లైజేషన్ పద్ధతిని ఈ 9 కేటగిరీ పోస్టులకు అవలంబించామని చెప్పారు. అన్ని సెషన్లలో న్యాయబద్ధతను నిర్ధారించడానికి మెరిట్ జాబితాలను టెట్ స్కోర్‌ల నుంచి 20% వెయిటేజ్, డీఎస్సీ స్కోర్‌ల నుంచి 80% వెయిటేజ్‌తో తయారు చేశామని వివరించారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఆగస్టు 28, సెప్టెంబర్ 13, 2025 మధ్య ఏడు రౌండ్లలో ప్రత్యేక జిల్లా స్థాయి టీమ్‌లతో నిర్వహించామని చెప్పారు. వైకల్యాలతో ఉన్న అభ్యర్థుల వైద్య వెరిఫికేషన్‌ను జిల్లా వైద్య అధికారుల పర్యవేక్షణలో, బ్లైండ్, హియరింగ్ ఇంపెయిర్డ్, ఆర్థోపెడిక్, ఎంఆర్ కేటగిరీలలో వైద్య నిపుణుల సహకారంతో నిర్వహించామని వివరించారు.

### రిజర్వేషన్ల అమలు ప్రక్రియ

అభ్యర్థులకు సహాయం చేయడానికి రాష్ట్ర స్థాయి ఇన్ఫర్మేషన్ అసిస్టెన్స్ సెంటర్‌ను స్థాపించి ఐటీ సిస్టమ్‌లతో సమన్వయం చేశామని చెప్పారు. రియల్ టైమ్ గ్రీవెన్స్ రీడ్రెసల్‌కు అదనంగా, కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌లను రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఏర్పాటు చేసి పరీక్షల సమయంలో నిరంతర పర్యవేక్షణ నిర్వ హించామని తెలిపారు. మెగా డీఎస్సీ 2025 అనేక చారిత్రాత్మక మైలురాళ్లను సృష్టించిందని, ఇది ఎస్సీ సబ్ క్లాసిఫికేషన్‌ను అమలు చేసిన మొదటి నియామకం, కొత్తగా 3 శాతం కోటా కింద 372 పోస్టులను స్పోర్ట్స్ పర్సన్స్‌తో భర్తీ చేసిన మొదటిది.. మహిళలు, పీడబ్ల్యూడీఎస్, మాజీ సైనికులు, మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్స్‌తో సహా అన్ని కేటగిరీలలో వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్లను అమలు చేయడం మొట్టమొదటిసారిగా వివరిం చారు.

### అభ్యర్థులు లేకపోవడంతో 406 పోస్టులు ఖాళీ

సూక్ష్మ వెరిఫికేషన్ ప్రక్రియ తర్వాత 15,941 అభ్యర్థులతో ఫైనల్ సెలెక్షన్ లిస్టులను తయారు చేశామని చెప్పారు. మిగిలిన 406 ఖాళీలు సంబంధిత కమ్యూనిటీలో అర్హత పొందిన అభ్య ర్థుల అందుబాటులో లేకపోవడంతో భర్తీ కాలేదని, ఈ ఖాళీలను తదుపరి డీఎస్సీ నోటిఫికేషన్‌లో భర్తీ చేస్తామని వివరించారు. ఈ సెలెక్షన్ లిస్టులు జిల్లా విద్యా కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లు, అధికారిక మెగా డీఎస్సీ వెబ్‌సైట్ (www. apdsc.apcfss.in)లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సెలెక్ట్ అయిన 15,941 మందిలో 7,955 మహిళ లు, 7,986 పురుషులు ఉన్నారని, వీరిలో 49.9 శాతం మహి ళలు, 50.1 శాతం పురుషులు అని వివరించారు. మహిళలు 50 శాతం సాధించడం హర్షనీయమని చెప్పారు. ఈ లిస్ట్‌కు వెయిటింగ్ లిస్ట్, సెకండ్ లిస్ట్ ఉండదని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీలో పారదర్శకత, సమైక్యత, న్యాయబద్ధతలో కొత్త ప్రమా ణాలను నిర్దేశించిందని, కొత్త ఉపాధ్యాయులు చేరడంతో ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో, మన పిల్లల భవిష్యత్తును రూపొందించడంలో చారిత్రాత్మక అడుగు వేస్తోందని ఆకాంక్షించారు. అభ్యర్థుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, 8125046997, 9398810958, 7995649286, 7995789286 నెంబర్లు అందుబాటులో ఉంటాయని వివరించారు.

**District-wise Recruitment Summary**

| Sl.No | District | Vacancies Notified | Posts Filled | Posts Unfilled | % Filled | Remarks |
|---|---|---|---|---|---|---|
| 1 | Anantapur | 811 | 755 | 56 | 93.09 | CANDIDATES NOT AVAILABLE |
| 2 | Chittoor | 1478 | 1408 | 70 | 95.26 | CANDIDATES NOT AVAILABLE |
| 3 | East Godavari | 1353 | 1349 | 4 | 99.70 | CANDIDATES NOT AVAILABLE |
| 4 | Guntur | 1159 | 1140 | 19 | 98.36 | CANDIDATES NOT AVAILABLE |
| 5 | Kadapa | 712 | 680 | 32 | 95.51 | CANDIDATES NOT AVAILABLE |
| 6 | Krishna | 1213 | 1203 | 10 | 99.18 | CANDIDATES NOT AVAILABLE |
| 7 | Kurnool | 2678 | 2590 | 88 | 96.71 | CANDIDATES NOT AVAILABLE |
| 8 | Nellore | 673 | 657 | 16 | 97.62 | CANDIDATES NOT AVAILABLE |
| 9 | Prakasam | 672 | 661 | 11 | 98.36 | CANDIDATES NOT AVAILABLE |
| 10 | Srikakulam | 543 | 535 | 8 | 98.53 | CANDIDATES NOT AVAILABLE |
| 11 | State | 259 | 243 | 16 | 93.82 | CANDIDATES NOT AVAILABLE |
| 12 | Visakhapatnam | 1139 | 1134 | 5 | 99.56 | CANDIDATES NOT AVAILABLE |
| 13 | Vizianagaram | 583 | 578 | 5 | 99.14 | CANDIDATES NOT AVAILABLE |
| 14 | West Godavari | 1074 | 1063 | 11 | 98.98 | CANDIDATES NOT AVAILABLE |
| 15 | Zone-1 | 395 | 390 | 5 | 98.73 | CANDIDATES NOT AVAILABLE |
| 16 | Zone-2 | 347 | 330 | 17 | 95.10 | CANDIDATES NOT AVAILABLE |
| 17 | Zone-3 | 572 | 558 | 14 | 97.55 | CANDIDATES NOT AVAILABLE |
| 18 | Zone-4 | 686 | 667 | 19 | 97.23 | CANDIDATES NOT AVAILABLE |
| | Grand Total | 16347 | 15941 | 406 | 97.52 | CANDIDATES NOT AVAILABLE |

# కరవు రహిత రాష్ట్ర సాధనే లక్ష్యం

- అన్ని రంగాలకు పుష్కలంగా నీరివ్వాలి
- 88.99 శాతం మేర రిజర్వాయర్ల పూర్తి
- 2027 డిసెంబరుకల్లా పోలవరం కావాలి
- భూగర్భజలాల పెరుగుదలకు కృషి చేయాలి
- జలవనరుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ఇది సాధించాలంటే అన్ని రం గాలకు పుష్కలంగా నీరు అందించాలని, అదే ఇప్పుడు మనముం దున్న ప్రధాన లక్ష్యమని జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో జలవనరుల శాఖపైన ఆయన ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం వాతావరణంలో అనూహ్యమైన మార్పులొస్తున్నాయని, ఎప్పుడు వర్షం పడుతుందో, ఎప్పుడు వర్షాలు పడవో, ఎక్కడ మేఘ విస్ఫోటనం (క్లౌడ్ బరస్ట్) జరుగుతుందో అంతుబట్టని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ అసమానతల మధ్య నీటి సంరక్షణ పెద్ద సవాలుతో కూడుకున్న పని అన్నారు. మన వద్ద ఉన్న నీటి వనరు లను ఎలా సద్వినియోగం చేసుకోవాలన్న దానిపై కలెక్టర్లు దృష్టి సారించాలని సూచించారు. ఈ ఏడాది రాష్ట్రంలో 88.99 శాతం నిండాయని చెప్పారు. 1014.27 టీఎంసీల నీటి సామర్థ్యమున్న పెద్ద రిజర్వాయర్లలో ప్రస్తుతం 914.17 (90.13 శాతం) టీఎంసీల నీటి లభ్యత ఉందని, మధ్యతరహా రిజర్వాయర్ల నీటి సామర్థ్యం 91.58 టీఎంసీలైతే, ప్రస్తుతం 53.52 (58.44 శాతం) టీఎంసీల నీటి లభ్యత ఉంది. ఈ రెండు రిజర్వాయర్లు కలిపి 1105.85 టీఎంసీల నీటి సామర్థ్యముంటే ప్రస్తుతం 967.69 టీఎంసీలు (87.51 శాతం) నీటి లభ్యత ఉందన్నారు. ఇది ఒక శుభపరిణామమని చెప్పారు.



కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలోని 38,457 మీడియం ఇరిగేషన్ ట్యాంకులను అభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. ఇప్పటికే 5,815 ట్యాంకు లను పూర్తి చేశామని తెలిపారు. వీటిపైన జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భూగర్భ జలాల నీటి మట్టం పెంపుదలపైన దృష్టి సారించాలన్నారు. 7,762 గ్రామాల్లో భూగ ర్భ జలాల నీటి మట్టం 8 మీటర్ల కంటే దిగువన ఉన్నాయని, ఈ గ్రామాల్లో భూగర్భ జలాల పెంచే కార్యక్రమాలు చేపట్టా లని కోరారు.

### 2027 కల్లా పోలవరం పూర్తి

పోలవరం ప్రాజెక్టును 2027 డిసెంబరు నాటికల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. పనులు వేగ వంతంగా చేపట్టి లక్ష్యానికంటే ముందుగానే జూన్ 2027 నాటికే పూర్తి చేయాలనే దిశగా జలవనరుల శాఖ పని చేస్తోంద ని వివరించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ఈ ఏడాది అక్టోబర్ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకన్నా మని, దీనివల్ల అనకాపల్లి వరకు నీటిని తీసుకుపోగలమని చెప్పారు. ఆ పనులపైనా కలెక్టర్లు శ్రద్ధ పెట్టాలని తెలిపారు.

### 3.21 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ

రాష్ట్రంలోని వివిధ నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి మిగిలిపోయిన పనులు వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 7 ప్రాజెక్టులకు సంబంధించి మిగిలిపోయిన పనులను రూ.9221.4 కోట్లతో పూర్తి చేస్తామని దీని ద్వారా 3,21,826 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించనున్నామని తెలిపారు.

# మెగా డీఎస్సీలో 'బీసీ' సత్తా

- సత్ఫలితాలిచ్చిన ఉచిత కోచింగ్
- బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ శిక్షణ
- శిక్షణ పొందిన 241 మంది బీసీ అభ్యర్థులు టీచర్లుగా నియామకం
- సివిల్ సర్వీసెస్ కోచింగ్‌తోనూ ప్రభుత్వ ఉద్యోగులుగా మరికొందరు
- బీసీ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యం : మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): బీసీ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా డీఎస్సీ, సివిల్స్ శిక్షణను వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వంఅందజేసింది. ఈ శిక్షణతో తాజాగా నిర్వహించిన డీఎస్సీ సహా పలు ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల్లో బీసీ నిరుద్యోగ అభ్యర్థులు సత్తా చాటారు. కూటమి ప్రభుత్వం అందజేసిన శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ, 241 మంది టీచర్ పోస్టులు సాధించగా, బ్యాంకు, పోలీసు సహా ఇతర ప్రభుత్వ పోస్టులను కూడా బీసీ అభ్యర్థులు సాధించారు. 2024 జూన్ లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బీసీలకు వెన్నుదన్నుగా నిలిచింది. ముఖ్యంగా బీసీ యువతను ఉన్నత స్థానాల్లో నిలపాలన్న లక్ష్యంతో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ స్టడీ సర్కిల్ ద్వారా మెగా డీఎస్సీ, సివిల్స్ సర్వీసెస్ కు ఉచిత కోచింగ్ అందజేసింది. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహణ చేపట్టింది. అత్యధిక ఉపాధ్యాయ పోస్టులను బీసీ నిరుద్యోగ యువత సాధించాలన్న లక్ష్యంతో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించింది. జిల్లా కేంద్రానికి సుదూరంలో ఉండే మహిళలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకునే వారి సౌలభ్యం కోసం ఆన్ లైన్ ద్వారా కూడా ఉచిత డీఎస్సీ శిక్షణ అందజేసింది. ఇలా ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా 6,470 మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డీఎస్సీ సన్నద్ధతకు ఉచిత శిక్షణ అందజేశారు. సివిల్ సర్వెసెస్ కు కూడా 83 మంది బీసీ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం ఉచిత శిక్షణ అందజేసింది. రాష్ట్ర స్థాయిలో విజయవాడలోని గొల్లపూడి బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఉచిత శిక్షణ అందజేసింది.

**శిక్షణతో సత్ఫలితాలు**

బీసీ యువత అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్న సంకల్పంతో నిర్వహించిన ఉచిత డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ శిక్షణ ఎంతో దోహదం చేసింది. బీసీ స్టడీ సర్కిళ్ల ఉచిత శిక్షణ కేంద్రాల ద్వారా 1,674 మందికి, ఆన్‌లైన్ లో ద్వారా మరో 4,774 మందికి.. మొత్తం 6,470 మందికి ఉచిత శిక్షణ డీఎస్సీ శిక్షణ అందజేశారు. వారిలో 241 మంది టీచర్లగా ఎంపికయ్యారు. కర్నూల్ నుంచి 36, అనకాపల్లి నుంచి 40, నెల్లూరు నుంచి 17, కృష్ణా నుంచి 10 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారు. ఈస్ట్ గోదావరి నుంచి ఆరుగురు, చిత్తూరు నుంచి ఎనిమిది, పల్నాడు నుంచి ముగ్గురు, కడప నుంచి 12 మంది ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. పార్వతీపురం మన్యం,బాపట్ల, నంద్యాల నుంచి ఒక్కొక్కరు, అనంతపురం, ఏలూరు, శ్రీకాకుళం నుంచి ఏడుగురు చొప్పున, అన్నమయ్య, కోనసీమ నుంచి ముగ్గురు చొప్పున టీచర్ పోస్టులకు ఎంపికయ్యారు. గుంటూరు నుంచి 12 మంది, కాకినాడ నుంచి నలుగురు, ఎన్టీఆర్ జిల్లా నుంచి ఆరుగురు, ప్రకాశం నుంచి ఎనిమిది మంది గురువులుగా ఎంపికయ్యారు. సత్యసాయి జిల్లా నుంచి ఇద్దరు, తిరుపతి నుంచి 13 మంది, విశాఖపట్నం నుంచి అయిదుగురు, విజయనగరం నుంచి 14 మంది, వెస్ట్ గోదావరి 12 మంది బీసీ అభ్యర్థులుగా టీచర్లగా బాధ్యతలు చేపట్టనున్నారు.

మెగా డీఎస్సీతో పాటు సివిల్ సర్వీసెస్ కోచింగ్ కూటమి ప్రభుత్వం అందజేసింది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ కోచింగ్ వల్ల కూడా బీసీ నిరుద్యోగ యువత ఎంతో లబ్ధిపొందింది. కేవలం అయిదు నెలల పాటు సాగిన ఈ కోచింగ్ వల్ల గ్రూప్ 2 మెయిన్స్ కు 12 మంది, ఆర్.ఆర్.బి లెవల్ 1కు పది మంది, ఎఫ్.ఆర్.వో ప్రిలిమ్స్ కు ఇద్దరు, మెయిన్ కు ఒకరు అర్హత సాధించారు. ఆరుగురు అభ్యర్థులు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. ఆర్.ఆర్.బి లోకో పైలట్ గా మరో అభ్యర్థి ఎంపికయ్యాడు. బెల్, గేట్ లో ఒక్కొక్కరు అర్హత సాధించారు. ఎస్.ఐ ప్రిలిమ్స్ ఎగ్జామ్ లో మరో అభ్యర్థి విజయం సాధించాడు. ఇలా సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ను బీసీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకున్నారు.

**ప్రభుత్వ ఉద్యోగులుగా బీసీ యువత: మంత్రి సవిత**

అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీ యువత స్థిరపడాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఇందుకోసం ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోసం బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహించాం. ప్రభుత్వ సంకల్పాన్ని బీసీ యువత నిజం చేస్తూ 241 మంది ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. సివిల్ సర్వీసెస్ కోచింగ్ వల్ల కూడా కొందరు బీసీ అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఇదే స్ఫూర్తితో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా బీసీ నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వనున్నాం. బీసీ నిరుద్యోగ యువతకు డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వం ఏపీ బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు అందజేసింది.

# ప్రాథమిక రంగమే ప్రధాన ముడి సరుకు

- ఆ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యమివ్వాలి
- రైతు సేవా కేంద్రాలకు ప్రత్యేక డ్యాష్ బోర్డు
- రొయ్యల పరిశ్రమపై అమెరికా పన్నుల భారం
- మేత ధరల తగ్గింపునకు చర్యలు తీసుకోండి
- రబీలో యూరియా కొరత లేకుండా చేస్తాం
- కలెక్టర్ల సదస్సులో వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్



అమరావతి (చైతన్యరథం): ఏ రాష్ట్రానికైనా ఆర్థిక ప్రగతికి ప్రధాన ముడి సరకు ప్రాథమిక రంగమైన వ్యవసాయ రంగమే నని..ఆ రంగానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్లకు వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ సూచించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన ప్రాథమికరంగం సాధించిన ప్రగతిపైన ప్రజంటేషన్ ఇచ్చారు. చక్కెర పరిశ్రమ ఉందంటే ముందు దానికి చెరకు కావాలి, కోక్ ఉందంటే ముందు కోక్ పంట ఉండాలి, ఆర్థికాభివృద్ధికి వ్యవసాయరంగం అత్యంత కీలకమన్నారు. ఈ రంగంలో ప్రతి అంశాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించాల న్నారు. తామిచ్చిన గణాంకాలను మీరు జిల్లా స్థాయిలో క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎక్కడ ఇది ఎలా సాధ్యమైందనేది నిశితంగా పరిశీలించాలని తెలిపారు. రాష్ట్రంలో రెండు జిల్లాలు మినహా మిగిలిన 24 జిల్లాలూ ప్రాథమిక రంగానికి ఊతమిచ్చే జిల్లాలేనని పేర్కొన్నారు. ఉద్యానవనం రంగం ప్రస్తుతం 30 శాతం ఉంది..దీన్ని రాబోయే రోజుల్లో 50 శాతానికి తీసుకెళ్లాలనేది ముఖ్యమంత్రి ఆశయమని, దాన్ని సాధించడానికి కలెక్టర్లు కృషి చేయాలని కోరారు. పాడిపరిశ్రమ గణనీయమైన వృద్ధి నమోదు చేస్తోందన్నారు. 2025-26 మొదటి త్రైమాసికంలో 36.34 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 37.26 లక్షల మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తిని సాధించినట్లు తెలిపారు.

**అమెరికా పన్నుల పెంపు అవరోధం**

భారత్ ఎగుమతులపై అమెరికా విధించిన పన్నులు ఆక్వా రంగానికి పెద్ద అవరోధంగా మారిందన్నారు. రొయ్యల ఎగుమ తిపై అమెరికా పన్నులు 60 శాతం ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఈ సవాళ్లను అధిగమించడానికి ప్రత్యామ్నాయ మార్గాల అన్వేష ణ చేస్తున్నామని వివరించారు. రొయ్యల సాగు రైతులకు మేత పెట్టుబడి వ్యయమే 40 శాతం అవుతోంది. ఈ భారం తగ్గించే లా జిల్లా కలెక్టర్లు జిల్లా స్థాయిలో పని చేయాలని తెలిపారు. మేత వ్యయం కనీసం 6 శాతం భారం తగ్గించేలా మనం చేయగలిగినా వారికి ఎంతో మేలు చేసినవారమవుతాం. అలాగే యాంటీ బయాటిక్స్ ఒక పెద్ద ముప్పుగా పరిణమించింది.. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని సూచించారు.

**ఆర్ఎస్‌కే స్థాయి నుంచి డ్యాష్ బోర్డు**

రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఊతమిచ్చే వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అమిత ప్రాధాన్యమిస్తోంది. రైతు సేవా కేంద్రాల స్థాయి నుంచి వృద్ధి రేటు సాధనా క్రమం ఎలా ఉంది అనేది మదింపు చేస్తున్నాం. దీని ప్రకారం మీకు ఎప్పటికప్పుడు ఏ మండలం, ఏ గ్రామ పరిధిలో పరిస్థితి ఎలా ఉందనేది తెలుస్తుంది. అందుకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవడానికి కలెక్టర్లకు వీలు కలుగుతుంది. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రీజియన్, జిల్లా మండల స్థాయి వరకు కూడా జీవీఏ (స్థూల విలు జోడింపు) పరంగా మదింపు చేశాం. ఇందులో అనంతపురం, తూర్పు గోదావరి, ఏలూరు, సత్యసాయి, నెల్లూరు జిల్లాలు మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి. రైతు సేవా కేంద్రాల వారీగా చూస్తే తూర్పుగోదావరి జిల్లాలో బిక్కవోలు మండలంలోని భలభద్రాపురం-1, 2, 3, అరికిరేవుల రైతు సేవా కేంద్రాలు, కోనసీమ జిల్లాలోని వెలగతేడు-2 రైతు సేవా కేంద్రం ముందు వరసలో నిలిచాయని వివరించారు.

**ఇద్దరు ఆర్ఎస్‌కే సిబ్బందికి ప్రశంసలు**

యానిమల్ హస్బెండరీ, హార్టీకల్చర్ విభాగాల్లో గణనీయమైన ఫలితాలు సాధించిన ఇద్దరు రైతు సేవా కేంద్రాల సిబ్బందిని ఈ సమావేశంలో ప్రశంసించారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కాపవరం రైతు సేవా కేంద్రంలో యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ జే.సత్యవేణి 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రూ.816 కోట్ల జీవీఏ సాధించారు. ఈమె ఈ ఆర్థిక సంవత్సరం రూ.895.14 కోట్లు జీవీఏ సాధించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. కడప జిల్లా లింగాల మండలం కొమ్మునూతల రైతు సేవా కేంద్రంలో పనిచేస్తున్న విలేజ్ హార్టీకల్చర్ అసిస్టెంట్ కె.పవన్‌కల్యాణ్ 2024-2025 ఆర్థిక సంవత్సరంలో 480 కోట్ల జీవీఏ సాధించారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.580.80 కోట్ల జీవీఏ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రైతు సేవా కేంద్రం పరిధిలో ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులు అందరూ కూడా వంద శాతం సూక్ష్మసేద్యం చేసేలా చూడగలిగారు. టిష్యూ కల్చర్‌తో అరటి సాగు చేసేలా రైతులను ప్రోత్సహించారని తెలిపారు

**రబీకి యూరియా కొరత ఉండదు**

వచ్చే రబీ సీజన్లో యూరియా కొరత అనే మాట లేకుండా చేస్తామన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో యూరియా సమస్యలు కొన్ని వచ్చాయని, మాకు ఎదురైన అనుభవాలు అన్నీ భేరీజు వేసుకున్నామని దీని ప్రకారం వచ్చే రబీ సీజన్లో యూరియా కొరతన్న మాట వినపడకుండా చేస్తామన్నారు. యూరియా సరఫరా అంటే కేవలం ఇన్వెంటరీ నమోదు మాత్రమే కాదు.. జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో ఎలా పంపిణీ జరుగుతుందనేది కూడా చూడాలని సూచించారు.

## పేద కమ్మ విద్యార్థులకు మెరుగైన విద్య

- ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత
- కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ల సమావేశంలో చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్‌లో నూతనంగా నియామితులైన డైరెక్టర్ల సమావేశం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ అభివృద్ధిపై సలహాలు సూచనలను చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం తీసుకున్నారు. నూతన కార్యాలయం ఏర్పాటు, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్, కమ్మ కార్పొరేషన్ డెవలప్మెంట్ కోసం ఒక వెబ్‌సైట్ వంటి విషయాలపై చర్చించారు. అదే విధంగా రాష్ట్రంలో వెనుకబడిన కమ్మ విద్యార్థులకు మెరుగైన విద్యని అందించి, వారికి భవిష్యత్తు బాసటగా కార్పొరేషన్ ఉండాలని, విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా సరైన శిక్షణ అందించి మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా అందరూ బాధ్యత తీసుకోవాలని చైర్మన్ కోరారు. ఆర్థిక పరిస్థితి సహకరించక ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం అవ్వకుండా చూసుకునే బాధ్యత కమ్మ కార్పొరేషన్ తీసుకోవాలని కోరారు. విద్యకు, ఉద్యోగాలు మాత్రమే కాకుండా ఉపాధికి కూడా పెద్ద పీట వేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకువెళదామన్నారు. డైరెక్టర్లు అందరితో చర్చించి వారి సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అడుసుమిల్లి శ్రీనివాసరావు, సజ్జ అజయ్, గరికిపాటి సుదర్శన్, కె ఎల్ కృష్ణ ప్రసాద్, కావూరి వాణిశ్రీ, మనోహర్ నాయుడు, మేక భాస్కర్ రావు, మోటూరు శ్రీనివాస్, పుచ్చనూతల గోపీనాథ్, లంకా సత్యనారాయణ, ధనేకుల వెంకటసుబ్బరావు, కుదరవల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# పాఠశాలలకు అనుసంధానంగా అంగన్వాడీలు

- ఆరేళ్ల పైబడిన పిల్లలు కూడా అక్కడే ఉండిపోతున్నారు
- అంగన్వాడీల్లో ఇకపై తండ్రులకూ భాగస్వామ్యం
- రాష్ట్రంలో కొత్తగా మరో 13 వృద్ధాశ్రమాలు
- కలెక్టర్ల సదస్సులో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి

అమరావతి (చైతన్యరథం): పాఠశాలలకు అనుసంధానంగా అంగన్వాడీలు ఉండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్య కుమారి సూచించారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో తొలిరోజు సోమవారం ఆమె తన శాఖకు సంబంధించిన కార్యకలాపాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. అంగన్వాడీల్లో ఇప్పటికి కూడా 6 సంవత్సరాలపైబడిన పిల్లలు అలాగే ఉండిపోతున్నారని చెప్పారు. వీరంతా బడిఈడు ప్రాయం పిల్లలని, వీరిని బడిలో చేర్చే విధంగా కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీల నిర్వహణ మరింత పారదర్శకంగా, జవాబుదారీ తనంగా నిర్వహించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఇందులో భాగంగా విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామన్నారు. ఇప్పటి వరకు అంగన్వాడీలు అంటే కేవలం తల్లులు, బిడ్డలు మాత్రమే అనుకునేవారని, ఇప్పుడు తండ్రులను కూడా ఇందులో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. తన బిడ్డ బాగోగుల బాధ్యత తల్లితోపాటు తండ్రికి కూడా ఉంటుందని, దీనిపై తండ్రులకు అవగాహన కల్పించి చైతన్యం కల్పిస్తామన్నారు. అంగన్వాడీల్లో దివ్యాంగులైన పిల్లల కోసం లిఫ్ట్, ర్యాంప్‌లు ఏర్పాటు చేయవచ్చని, దీనికోసం ప్రత్యేకంగా నిధులున్నాయని, కలెక్టర్లు అందరూ దీనిపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా మరో 13 వృద్ధాశ్రమాలను అటల్ వయో అభ్యుదయ యోజన పథకం కింద ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అంగన్వాడీల్లో 9246 టాయ్‌లెట్లు ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం కాగా



ఇప్పటి వరకు 6662 టాయ్‌లెట్లు (72 శాతం) మాత్రమే ఏర్పాటు చేశారని, 11403 అంగన్వాడీలకు మంచినీటి కుళాయి కనెక్షన్ నదుపాయం కల్పించాలన్నది లక్ష్యంగా పెట్టుకుంటే, అందులో కేవలం 79 శాతం మాత్రమే సాధించామన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి రాష్ట్రీయ పోషన్ మా కార్యక్రమం మొదలవుతోందని, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రసంగంతో ఈ కార్యక్రమం మొదలయ్యే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇది ఊబకాయం, మధుమేహం తదితర సమస్యలను తగ్గించుకోవడంపై ప్రజల్లో అవగాహన చైతన్యం కలిగించడం కోసం రూపొందించిన కార్యక్రమమని తెలిపారు. అంగన్వాడీల్లో పిల్లల హాజరీ 65 శాతంలోపు ఉన్న జిల్లాల్లో కృష్ణా, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలు అట్టడుగున ఉన్నాయని ఈ జిల్లాల కలెక్టర్లు దీనిపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిశోరీ వికాసం కింద మెంటార్స్‌ని కూడా వినియోగిస్తున్నాని, అయితే మొదట్లో ప్రైవేటు స్కూళ్లలో ఈ మెంటార్స్‌ని అంగీకరించలేదన్నారు. అయితే ప్రైవేటు స్కూళ్లలోనే అత్యధికంగా డ్రగ్స్ బాధితులు ఉంటున్నారని, ఆత్మహత్యలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కిశోరీ వికాసం కింద పనిచేసే మెంటార్స్ సేవలను కూడా వినియోగించుకోవాలన్నారు.

## శ్రీవారి సేవలో మారిషస్ ప్రధాని



తిరుమల (చైతన్యరథం): భారత్ పర్యటనలో ఉన్న మారిషస్ ప్రధాని నవీన్ చంద్ర సోమవారం సాయంత్రం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తొలుత తిరుమల చేరుకున్న ప్రధాని దంపతులకు మహాద్వారం వద్ద టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఏకే సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. మారిషస్‌ప్రధాని వెంట ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉన్నారు. అనంతరం మారిషస్ ప్రధాని దంపతులకు రంగనాయకుల మండపంలో వేదపండితులు. వేదాశీర్వచనం అందించగా.. మంత్రి ఆనం, చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో సింఘాల్ శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ నెల 9న భారత్ పర్యటనకు విచ్చేసిన మారిషస్ ప్రధాని... 11న ప్రధాని నరేంద్ర మోదీతో వారణాసిలో భేటీ అయిన విషయం తెలిసిందే. భారత్‌లో నవీన్ చంద్ర పర్యటన ఈ నెల 16తో ముగియనుంది.

## సాంస్కృతిక వారసత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రతీక

*- రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్*



తిరుపతి (చైతన్యరథం): సాంస్కృతిక వారసత్వానికి ఆంధ్రప్రదేశ్ ఓ ప్రతీక అని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ అన్నారు. తిరుపతి వేదికగా 'మహిళా సాధికార జాతీయ సదస్సు' ముగింపు కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొన్నారు. రాష్ట్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు దుర్గాబాయ్ దేశముఖ్ సేవలను ఈ సందర్భంగా హరివంశ్ కొనియాడారు. తరచూ మహిళా సాధికార సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అర్థవంతమైన చర్చలు నిర్వహించామన్నారు. మహిళల సమస్యలే కాదు వాటికి పరిష్కార మార్గాలను కూడా సూచించారని చెప్పారు. మహిళలకు సంబంధించిన అంశాలపై విధానాల రూపకల్పనలో మరింత దృష్టి సారించాలి. జీరో అవర్‌ను మహిళా సభ్యులు ఎక్కువగా వినియోగించుకునేలా లోక్‌సభ స్పీకర్ చర్యలు చేపట్టారు. రాజ్యసభలోనూ అదే పాటిస్తున్నాం. పాలసీలకు సంబంధించిన చట్టసభ చర్చల్లో మహిళలు పాల్గొనడం ద్వారా.. స్త్రీ, పురుషుల భాగస్వామ్య అంతరం అనే దృక్పథంలో కొంత మార్పు వస్తుంది. చాలా పథకాలు మహిళలను అభివృద్ధి వైపు నడిపిస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్లో మహిళా అధికారులు కీలకపాత్ర పోషించారు. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే బ్రిడ్జి రూపకల్పనలో మహిళలే కీలకంగా వ్యవహరించారని హరివంశ్ తెలిపారు.

## డిసెంబరుకల్లా గుంతల రహిత రోడ్లు

- 5,946 కి.మీ మరమ్మతులకు మరో రూ.500 కోట్లు
- మరో 4,229 కి.మీ పొడవునా దెబ్బతిన్నాయి
- వాటి నిర్మాణానికి రూ.2 వేల కోట్లు అవసరం
- పీపీపీ మోడ్‌లో 12,653 కి.మీ రహదారులు
- వర్షాకాలంలో గుంతల పూడ్చివేతకు ఎకోఫిక్స్
- రోడ్లు భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు

అమరావతి (చైతన్యరథం): ఈ సంవత్సరం డిసెంబరు నెలకల్లా రాష్ట్రంలోని అన్ని రహదారులను గుంతల రహిత రహదారులుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకు జిల్లా కలెక్టర్లందరూ దృష్టి సారించాలని రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు కోరారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా రాష్ట్రంలో రహదారుల పరిస్థితిపై ప్రజంటేషన్ ఇచ్చారు. రహదా రులు చాలా ముఖ్యమైన అంశమని, జిల్లాల్లో గుంతల రహిత రహదారులుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రభు త్వం 19 వేల కిలోమీటర్ల రోడ్లను రూ.860 కోట్ల వ్యయంతో గుంతల రహిత రహదారులుగా మార్చిందన్నారు. తదుపరి మరో 5946 కిలోమీటర్ల రోడ్లను గుంతల రహితదారులుగా మార్చడా నికి రూ.500 కోట్లు మంజూరు చేశామన్నారు. 8744 కిలోమీటర్ల జాతీయ రహదారులను కూడా గుంతలు రహిత రహదారులుగా మార్చామన్నారు. రాష్ట్రంలో 4223 కిలోమీటర్ల మేర రోడ్లు దారు ణంగా దెబ్బతిన్నాయని, వాటిని బాగు చేయడానికి రూ.2 వేల కోట్లు అవసరమవుతాయన్నారు. అలాగే పీపీపీ మోడ్‌లో 12,653 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. మొదటి దశలో 18 రోడ్లు ఈ విధానంలో చేపట్టాలనుకున్నామని, ఇప్పటికే 12 రోడ్లు ఈ విధానంలో చేయడానికి అనుకూలంగా ఉన్నాయని గుర్తించామన్నారు. అలాగే ఎలాంటి భూ సేకరణ అవసరం లేకుం డా ఉన్న రోడ్లను పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేయడానికి అనుకూ లంగా నాలుగు రోడ్లు ఉన్నాయని వాటిని తక్షణం ఈ విధానం కింద అభివృద్ధి చేయనున్నామని చెప్పారు.



**భూ సేకరణపై దృష్టి సారించాలి**


రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ ప్రధాన అవరోధంగా మారిందన్నారు. జిల్లాల్లో కలెక్టర్లు ఎక్కడెక్కడ భూ సేకరణ సమస్యలున్నాయో వాటిపైన దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 89 జాతీయ రహదారి ప్రాజెక్టు లకు సంబంధించి 850 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉందని చెప్పారు. ఈ భూ సేకరణ వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు.

**వర్షాకాలంలో ఎకోఫిక్స్ రక్ష**

వర్షా కాలంలో రోడ్లపైన గుంతలు పూడ్చడానికి ఎకోఫిక్స్‌ను ఉపయోగించనున్నామని వివరించారు. సెంట్రల్ రోడ్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ (సీఆర్ఆర్ఐ) సంస్థ రూపొందించిన ఈ ఎకోఫిక్స్ చాలా బాగా పనిచేస్తుందని, వర్షాకాలంలో గుంతలు పడిన చోట్ల దీంతో గుంతలు పూడ్చితే వర్షాలకు కొట్టుకుపోకుండా మంచిగా పనిచేస్తోందన్నారు. ఇప్పటికే దీన్ని మందడం, విజయవాడలో ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నామని వివరించారు. ఈ రెండు చోట్లా తమకు మంచి ఫలితాలు వచ్చాయన్నారు. రాబోయే రోజు ల్లో రాష్ట్రమంతటా ఎకోఫిక్స్‌తో గుంతలు పూడ్చనున్నట్లు తెలిపారు. ఇదే సంస్థ సహకారంతో అనంతపురం జిల్లాలోని కోనవారిపల్లి-వంగనూరు రోడ్డును స్టీల్ స్లాగ్‌తో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలోనూ కనీసం ఒక ప్లాస్టిక్ రోడ్డు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.

## మద్యం కేసులో రెండో అనుబంధ ఛార్జిషీట్

- విజయవాడ ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన సిట్
- ఎన్నికల్లో ముడుపుల సొమ్ము వినియోగం
- వైసీపీ అభ్యర్థులకు చేరవేతలో చెవిరెడ్డి పాత్ర కీలకం



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారులు సోమవారం రెండో అనుబంధ అభియోగపత్రాన్ని విజయవాడ ఏసీబీ కోర్టులో దాఖలు చేశారు. ఈ కేసులో అప్పటి సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడైన వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి (ఏ-38), ఆయన సన్నిహితుడు సీహెచ్ వెంకటేష్ నాయుడు (ఏ-34), ప్రధాన అనుచరుడు ఎం. బాలాజీకుమార్ యాదవ్ (ఏ-35), వ్యక్తిగత సహాయకుడు ఈ నవీన్ కృష్ణ (ఏ-36) ప్రమేయం, పాత్రపై దర్యాప్తులో వెల్లడైన అంశాల పూర్తి వివరాలను తాజా అభియోగపత్రంలో పొందుపరిచినట్లు సమాచారం. ఇప్పటి వరకు మద్యం కేసులో ప్రాథమిక అభియోగపత్రం సహా మూడు ఛార్జిషీట్లను సిట్ అధికారులు దాఖలు చేశారు.

మద్యం సరఫరా కంపెనీల నుంచి కొల్లగొట్టిన ముడుపుల సొమ్ములో కొంత మొత్తాన్ని గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు చేరవేయడంలో చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నీ తానై వ్యవహరించినట్లు సిట్ దర్యాప్తులో తేల్చింది. ముడుపుల సొమ్ము తరలింపు, కలెక్షన్ పాయింట్లకు చేరవేయడంలో వెంకటేష్ నాయుడు కీలకంగా ఉన్నట్లు, బాలాజీ, నవీన్ కృష్ణ వారికి సహకరించినట్లు సిట్ గుర్తించింది. దీనికోసం తుడా వాహనాలు వినియోగించినట్లు తేల్చింది. ఈ సమాచారంతో పాటు ఆ నిధులు ఎవరెవరికి చేర్చారో కూడా ఈ అభియోగపత్రంలో పొందుపరిచినట్లు తెలుస్తోంది. కాల్ డీటెయిల్ రికార్డులు (సీడీఆర్), సెల్ టవర్ లొకేషన్లు, టవర్ డంప్‌లు, డివైస్ యాక్టివిటీ, టోల్ ప్లాజాల దగ్గర వాహనాల కదలికల సమాచారం, ఫోరెన్సిక్ నివేదికల్ని ఈ అభియోగపత్రంతో పాటు కోర్టుకు సమర్పించినట్లు తెలిసింది.

మద్యం కుంభకోణం వ్యవహారంలో ఎవరెవరు ఏయే కార్యకలాపాలకు పాల్పడ్డారో, ముడుపుల కేసులతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయనే విషయాలను తాజాగా సమర్పించిన రెండో అనుబంధ అభియోగ పత్రంలో సిట్ పొందుపరిచినట్లు సమాచారం. మద్యం కుంభకోణం కేసులో సిట్ ఇప్పటివరకూ 29 మంది వ్యక్తులు, 19 సంస్థలను నిందితులుగా చేర్చింది. 12 మందిని అరెస్టు చేసింది. కాల్వ ధనుంజయరెడ్డి (ఏ-31), పెళ్లకూరు కృష్ణమోహన్‌రెడ్డి (ఏ-32), బాలాజీ గోవిందప్ప (ఏ-33), పైలా దిలీప్ (ఏ-30)లు బెయిల్‌పై బయటకు రాగా.. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేష్ నాయుడు సహా మొత్తం 8 మంది ఇంకా జైల్లోనే ఉన్న విషయం తెలిసిందే.

# మీరు ప్రజా స్వామ్యవాదులా?అరాచక వాదులా?

## ● వైసీపీ నాయకులకు కళా వెంకట్రావు సూటి ప్రశ్న



చీపురుపల్లి (చైతన్యరథం): ప్రజాస్వామ్య ప్రతిష్టను కాపాడే అసంబ్లీ సమావేశాలకు వైఎస్ఆర్ నాయకులు హాజరు కాకపోవడంపై చీపురుపల్లి శాసన సభ్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు అసహనాన్ని వ్యక్త పరిచారు. సోమవారం చీపురుపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజా స్వామ్యవాదులు విధిగా సమావేశాలకు హాజరుతారని అన్నారు. సమావేశాలకు హాజరు కావాలని పలుమార్లు కోరినప్పటికి హాజరు కాకపోవడం మీరు ఆరాచక వాదులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. 545 ఎంపీ స్థానాలున్న దేశంలో అలనాడు కేవలం 2 సీట్లు మాత్రమే బీజేపీకి దక్కిందని, ఆ సమయంలో అటల్ బీహారి వాజ్ పాయ్ పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యారని గుర్తు చేశారు. అప్పుడు 2 సీట్లు వచ్చిన బిజెపికి 3 దపాలుగా ప్రజలు అధికారాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. జగన్ అండ్ కో నాయకులు విధ్యంశానికి ఆలోచనలు చేయడంతో రాజకీయంలోరానించలేకపోతున్నారని ఆరోపించారు. జగన్‌తో పాటు బొత్స సత్యనారాయణ, పేర్ని నానీ, అంబటి రాంబాబు తదితరుల నాయకులు విద్వాంశానికి, ఆరాచకానికి ఆజ్యం పోస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిల్లో ప్రజలు తిరగబడే రోజులు వచ్చే అవకాలున్నాయని తెలిపారు. జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి గాని, జిల్లాకు గాని, కనీసం సొంత గ్రామానికైనా ఏ పనైనా చేయగలిచారా అని ప్రశ్నించారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన 33 వేల కోట్ల రూపాయిలు ఇవ్వలేదని ఆ సొమ్ము ఏమి చేసారో చెప్పాలని కళా వెంకట రావు డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు జగన్ ప్రభుత్వ హయాంలో ఏదైనా చేశారా అని ప్రశ్నించారు. బొత్స సత్యనారాయణ స్టీల్ ప్లాంట్ కోసం ఉద్యమాలు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రయత్నాలతో రాష్ట్రంలో అభివృద్ధి శర వేగరంగా పరుగులు తీస్తోందన్నారు.

# ఎమ్మెల్యే విజయ్‌చంద్ర సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



పార్వతీపురం (చైతన్యరథం): మండలం, ఎం.ఆర్. నగర్‌కు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. ఉరిటి సూరినాయుడు, మచ్చ జగ్గనాయుడు ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర టీడీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ పురోగతికి స్థానిక నాయకులతో కలిసి పనిచేయాలని కొత్తగా టీడీపీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచించారు. కాగా తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, ఎమ్మెల్యే విజయ్‌చంద్ర నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై ఆ పార్టీలో చేరినట్లు సూరినాయుడు, జగ్గనాయుడు ఈ సందర్భంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పారదర్శకంగా రేషన్ సరకులు పంపిణీ



అనకాపల్లి (చైతన్యరథం): పారదర్శకంగా రేషన్ సరకులు పంపిణీ చేయడానికి స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తెస్తున్నట్లు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తెలిపారు. అనకాపల్లిలోని సోమవారం స్మార్ట్ కార్డులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో 72 వేల స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్లకు ఆదాయం పెంచేందుకు త్వరలోనే డిపోలను స్మార్ట్ మార్కెట్లుగా మారుస్తున్నట్లు వెల్లడించారు. రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా స్మార్ట్ కార్డుల ద్వారా లబ్దిదారులకు అందించేలా సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ చూపారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూపాయి వైద్యుడి నుండి శాసనసభ స్పీకర్ దాకా - కోడెల ప్రయాణం



### వైద్యుడి గుండె - రూపాయి డాక్టర్

డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు జీవితం ప్రజల కోసం పుట్టి, ప్రజల కోసం గడిపిన ఒక విశేష గాథ. ఆయన జీవితం ఆరంభం వైద్య వృత్తితో ప్రారంభమైందే అయినా, ఆ వృత్తిని వ్యక్తిగత లాభం కోసం కాకుండా, సమాజ సేవ కోసం ఉపయోగించారు. వైద్య విద్యను పూర్తి చేసిన తర్వాత, గుంటూరు జిల్లాలోని నరసరావుపేటలో రాజాగారికోట ప్రాంతంలో ఆసుపత్రి ప్రారంభించారు. ఆ ఆసుపత్రి గడప తొక్కిన ప్రతి ఒక్కరికీ ఆయన ఒక భరోసా.

పేదలు ఆయన దగ్గరికి వచ్చినప్పుడు, వారి జేబులో డబ్బు ఉందా లేదా అని ఆయన ఎప్పుడూ చూడలేదు. ఒక రూపాయి తీసుకుని వైద్యం చేయడం ఆయనకు కేవలం ఒక ప్రక్రియ కాదు, అది ఒక తత్వం. అందుకే ఆయనను "రూపాయి డాక్టర్" అని ముద్దుగా పిలిచారు. ఈ బిరుదు ఆయనకు దక్కిన గౌరవమే కాకుండా, ఆయన వ్యక్తిత్వానికి ప్రతిబింబం. వైద్యుడిగా ఉన్నప్పుడు ఆయన పట్ల ప్రజల్లో ఏర్పడిన నమ్మకం, ఆయన రాజకీయాల్లో అడుగుపెట్టిన తర్వాత మరింత బలంగా మారింది. పేదలకు వైద్యం అందించడం, వారితో నేరుగా మమేకం కావడం వల్ల ఆయన ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. ఆ సమయంలో పేదలు ఆయనను కేవలం డాక్టరుగా కాకుండా, తమ కుటుంబంలో ఒకరిలా భావించేవారు. ఈ వైద్యసేవలే ఆయనను తర్వాత ప్రజాసేవలో మరింత దూరం తీసుకువెళ్ళాయి. వైద్య వృత్తిలో ప్రజలతో మమేకమైన ఆయన, రాజకీయాల్లో కూడా అదే బాటను కొనసాగించారు. డాక్టర్‌గా ఆయన జీవితం ఒక బీజం అయితే, ఆ బీజం నుంచి మొలకెత్తిన వృక్షమే ఆయన రాజకీయ జీవితం.

### రాజకీయ ఆరంభం - పల్నాటి పులి అవతారం

1983లో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ, ఆ కాలంలో రాజకీయ రంగంలో కొత్త ఉత్సాహం రేపింది. సాధారణ ప్రజలకు ఆ పార్టీ ఒక ఆశాకిరణంలా మారింది. ఆ సమయంలో ఎన్టీఆర్ పిలుపుతో అనేక మంది వైద్యులు, మేధావులు, కార్యకర్తలు రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. వారిలో ఒకరు డాక్టర్ కోడెల శివప్రసాద్‌రావు. నరసరావుపేట నియోజకవర్గం నుంచి ఆయన తొలిసారిగా పోటీ చేసి గెలిచారు. ఆ గెలుపు ఆయన వ్యక్తిగత విజయమే కాకుండా, ఆ ప్రాంత ప్రజలు ఆయనపై ఉంచిన విశ్వాసానికి ప్రతీక. మొదటి గెలుపు తర్వాతే ఆయనను పల్నాటి గడ్డ "పల్నాటి పులి"గా గుర్తించింది. ఆయన చేసిన అభివృద్ధి పనుల్లో కోటప్పకొండ అభివృద్ధి ప్రత్యేక స్థానం సంపాదించింది. కోటప్పకొండ ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించారు. రహదారులు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలతో పాటు ఆలయ పునరుద్ధరణ పనులకు శ్రమించారు. ఈ కృషి ఆయనను భక్తుల గుండెల్లో నిలిపింది. విద్య రంగంలోనూ ఆయన అనేక పథకాలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయడంలో ఆయన కృషి అమూల్యం. నరసరావుపేట పట్టణాన్ని అభివృద్ధి నగరంగా తీర్చిదిద్దడంలో ఆయన పోషించిన పాత్రను ప్రజలు ఈరోజు కూడా గుర్తిస్తున్నారు. 1983 నుంచి 1999 వరకు వరుసగా ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవడం ఆయనకు ప్రజల్లో ఉన్న అపారమైన ఆదరణకు నిదర్శనం. పాలనలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, ఆయన ప్రజల సమస్యల కోసం పోరాటం ఆపలేదు. నిజానికి రాజకీయాల్లో ఆయన తత్వం ఒక వాక్యంతో చెప్పవచ్చు – "ప్రజల కోసం శ్రమించు, ప్రజల కోసం పోరాడు."

### మంత్రిగా ప్రజాసేవ

కోడెల రాష్ట్ర మంత్రివర్గంలో పలు ముఖ్యమైన శాఖలను చేపట్టారు. హోం, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, వైద్య ఆరోగ్య శాఖల్లో ఆయన చేసిన కృషి ఈ రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుంది. హోం మంత్రిగా ఉన్నప్పుడు చట్టవ్యవస్థను పటిష్టం చేశారు. పోలీస్ విభాగంలో సంస్కరణలు తీసుకువచ్చి, శాంతిభద్రతలను బలోపేతం చేశారు. ఇరిగేషన్ శాఖలో పనిచేసినప్పుడు రైతుల అవసరాలను గుర్తించి, నీటిపారుదల ప్రాజెక్టులపై శ్రద్ధ చూపారు. రైతు సంక్షేమం ఆయన ఎప్పటికీ హృదయానికి దగ్గరైన అంశం. పంచాయతీ రాజ్ శాఖలో గ్రామీణాభివృద్ధి వేగవంతం చేశారు. రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, స్వచ్ఛత కార్యక్రమాలు – గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పెరుగుదలకు ఆయన చేసిన కృషి అపారమైంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఆయన ప్రజల కోసం గళమెత్తారు. వైఎస్ హయాంలో రైతుల కోసం లాఠీ దెబ్బలు తిన్న ఆయన పోరాటస్ఫూర్తి ఇప్పటికీ గుర్తింపు పొందుతోంది. "స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" కన్వీనర్‌గా ఆయన చేసిన కృషి గిన్నీస్ రికార్డుల వరకూ చేరింది. సత్తెనపల్లిలో లక్ష మరుగుదొడ్లు నిర్మించడం, అవయవదానం కార్యక్రమాలను ప్రోత్సహించడం – ఇవన్నీ ఆయన సేవా తపనకు నిదర్శనం.

### స్పీకర్‌గా చరిత్ర

రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన కొత్త ఆంధ్రప్రదేశ్ శాసనసభకు తొలి స్పీకర్‌గా ఎన్నికైన కోడెల గారు ఒక ప్రత్యేక గౌరవాన్ని అందుకున్నారు. విభజన తర్వాతి పరిస్థితుల్లో చట్టసభను నడపడం ఎంత కష్టమో అందరికీ తెలుసు. కానీ ఆయన సమర్థవంతంగా ఆ బాధ్యతను నిర్వర్తించారు. సభలో కల్లోలం జరిగిన సందర్భాల్లో ఆయన చూపిన సహనం, ఓర్పు ప్రశంసనీయమైనవి. ప్రతిపక్షం చేసిన విమర్శలకు ఆయన ఇచ్చిన సమాధానాలు శాంతియుతంగా ఉండేవి. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పాత్ర ఎంత ముఖ్యమో ఆయన తన ఆచరణతో నిరూపించారు. కొత్త రాష్ట్రంలో చట్టసభ గౌరవాన్ని నిలబెట్టడంలో, ప్రజలకు నమ్మకం కలిగించడంలో ఆయన వేసిన ముద్ర ఎప్పటికీ చెరగని దాంటిది.

### త్యాగం - మరువలేని జ్ఞాపకం

డాక్టర్ కోడెల శివప్రసాదరావు జీవితంలో చివరి అధ్యాయం అత్యంత విషాదకరమైనదైనా, ఆయన సేవలు మాత్రం శాశ్వతం. రాజకీయ కుట్రలు, తప్పుడు ఆరోపణలు, " జె-టాక్స్", "ఫర్నిచర్" కేసుల వలయాల్లో ఆయన మానసికంగా కుంగిపోయారు. నిజాయితీకి నిలువెత్తు రూపమైన ఒక నాయకుడిని అవమానించడానికి జరిగిన ప్రయత్నాలు ఆయనను తీవ్ర నిరాశకు గురిచేశాయి.

తన ప్రాణాలను త్యాగం చేయడం ఆయన వ్యక్తిగత విషాదమే అయినప్పటికీ, అది ఒక పెద్ద సామాజిక నష్టం. పల్నాటి గడ్డ తన పులిని కోల్పోయింది. తెలుగుదేశం పార్టీ ఒక అచంచలమైన సైనికుడిని కోల్పోయింది. ప్రజలు తమ అండగా నిలిచిన నాయకుడిని కోల్పోయారు.

కానీ ఆయన చేసిన సేవలు మాత్రం ఎప్పటికీ మరువలేనివి. కోటప్పకొండ ఆలయ అభివృద్ధి నుంచి అవయవదానం వరకు, నరసరావుపేట అభివృద్ధి నుంచి రాష్ట్ర స్పీకర్‌గా చరిత్ర సృష్టించడం వరకు ఆయన జీవితం ఒక స్ఫూర్తి గాథ. ప్రతి పుట్టినరోజును సామాజిక సేవలతో జరుపుకోవడం, లక్షల మందిని స్వచ్ఛత కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం, గిన్నీస్ రికార్డులు సాధించడం – ఇవన్నీ ఆయన సమాజం పట్ల ఉన్న అంకితభావానికి చిహ్నాలు. డాక్టర్ కోడెల వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించడం కేవలం ఒక సాంప్రదాయం కాదు, ఆయన చూపిన మార్గాన్ని స్మరించుకోవడం, ఆయన చూపిన నిజాయితీని మన జీవితాల్లో అవలంబించుకోవడం.

**- మైనారిటీ వ్యవహారాల సలహాదారు మహ్మద్ అహ్మద్ షరీఫ్**

# తమలపాకు పండించే రైతులకు రూ.లక్ష రుణం : కోన తాతారావు

పాయకరావుపేట (చైతన్యరథం): డీసీసీబీ బ్యాంకుల సేవలు మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నామని విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కోన తాతారావు తెలిపారు. పాయకరావుపేటలో డీసీసీబీ బ్యాంకులు, సహకార సంఘాలను ఆయన సందర్శించారు. రైతులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా అందించే సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తమలపాకు పంటలు పండించే రైతులకు రూ. లక్ష రుణాలు అందజేస్తున్నామన్నారు. దీంతోపాటు సన్న, చిన్న కారు రైతులతోపాటు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారికి రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డ్వాక్రా సంఘాలకు ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా 75 పైసలు వడ్డీకే రుణాలు అందజేస్తున్నామన్నారు. రైతులతో పాటు, ప్రజలకు ఉపయోగపడేలా బ్యాంకు సేవలను మరింత మెరుగుపరిచేలా చర్యలు చేపట్టమన్నారు.

# మెడికల్ కాలేజీల నిధులు ఎటు మళ్ళించారో జగన్ చెప్పాలి

- కాలేజీల మాటేమో గానీ వైసీపీ కార్యాలయాలు చూస్తే ఓహో అనేలా ఉన్నాయ్
- ప్రైవేటీకరణకు, పిపిపికి తేడా తెలియని వ్యక్తి జగన్... మండిపడ్డ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో 17 వైద్య కళాశాలలు నిర్మించడానికి కేంద్రం వాటాగా రూ 975కోట్లు ఇచ్చిందని, దాదాపు రూ.5వేల కోట్లను ప్రభుత్వం అప్పు చేసిందని, అయితే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా వైద్య కళాశాలల పరిస్థితి ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. అసలు ఆ నిధులు ఎటు మళ్లించారో జగన్ సమాధానం చెప్పాలని అయన డిమాండ్ చేశారు. స్థానిక జె ఎన్ రోడ్డు సితార ఫంక్షన్ హాల్లో సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “జగన్ చెప్పినట్టు రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీ చూసి ఆహా అనలేం కానీ, రెండు ప్రవేశ ద్వారాలతో నిర్మించుకున్న వైసిపి కార్యాలయాన్ని మాత్రం ఓహో అణగలమని ఎమ్మెల్యే వాసు ఎద్దేవా చేశారు. జగన్ హయాంలో 1400కోట్ల రూపాయలతో వైద్య కళాశాలల పనులు చేపట్టగా, అందులో కొన్ని పునాది దశలో మరికొన్ని పిల్లర్స్ దశలో ఉండగా, మరికొన్ని భూసేకరణ దశలోనే ఉన్నాయని ఎమ్మెల్యే వాసు అన్నారు. చేపట్టిన పనుల్లో కాంట్రాక్టర్లకు 670కోట్ల రూపాయలు బకాయి పెట్టారని ఆయన వాపోయారు. మరి కేంద్రం ఇచ్చిన డబ్బులు, అప్పు తెచ్చిన సొమ్ములు ఏమయ్యాయని ఆయన నిలదీశారు. అప్పులు చేసి, రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసింది చాలక దాన్ని సరిదిద్దడానికి కూటమి ప్రభుతం ప్రయతామ్ చేస్తుంటే విమర్శలు చేయడం, దుష్ప్రచారం చేయడం దారుణమని ఆయన అన్నారు. ప్రైవేటీకరణకు పీపీపీకి మధ్య వ్యత్యాసం తెలియని జగన్ ఐదేళ్లు సీఎంగా ఎలా పనిచేశారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికే గుజరాత్, రాజస్థాన్, కర్ణాటక తదితర అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో పీపీపీ విధానంలోనే వైద్య కళాశాలలు కొనసాగుతున్నాయని అన్నారు. పీపీపీ మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటా మెరిట్ సీట్లను కూటమి ప్రభుత్వం 42 నుంచి 50 శాతానికి పెంచిందని ఆయన గుర్తుచేశారు. జగన్ అధికారంలో ఉండగా ఎందుకు పెంచలేదో వైకాపా సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. జగన్ మాపై బురద చల్లేసి కడుక్కోమంటున్నారని ఎమ్మెల్యే వాసు వాపోయారు. తాము అధికారంలోకి వచ్చాక టెండర్లలో పాల్గొన్నవాళ్ళ టెండర్లు రద్దు చేస్తామంటూ, మెడికల్ కాలేజీల కాంట్రాక్టర్లను ఫ్యాక్షన్ తరహాలో జగన్ బెదిరిస్తున్నారని ఇందుకు సంబంధించిన క్లిప్పింగ్ ప్రదర్శించారు. ఇవన్నీ చూస్తుంటే, అసలు ప్రజాస్వామ్యంలో ప్రజల మధ్య జగన్ ఉండటం శ్రేయస్కరం కాదని, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఆయన జైలులో ఉండటమే మంచిదని ఎమ్మెల్యే వాసు వ్యాఖ్యానించారు. జగన్ తరహాలోనే ఆయన శిష్యులు కూడా ఫేక్ మాటలు మాట్లాడుతున్నారని, రోజురోజుకీ దిగజారిపోతున్నారని పరోక్షంగా మాజీ ఎంపీ మార్గాని భరత్‌ని ప్రస్తావిస్తూ, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. పోలీసులపై కొందరు యువకులు తప్పతాగి దాడి చేసిన సంఘటనను ఎమ్మెల్యే వాసు ప్రస్తావిస్తూ, ఇది తన నియోజక వర్గ పరిధిలో జరగకపోయినప్పటికే రాజమహేంద్రవరం పౌరుడిగా స్పందించాల్సి వస్తోందన్నారు. గడిచిన వైసిపి ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 11పిడి యాక్ట్ కింద కేసులు నమోదైతే, కూటమి ప్రభుత్వం వచ్చిన 14నెలల కాలంలో 5కేసులు పెట్టారని, గంజాయి కేసులు గత ఐదేళ్లలో 223కడితే, కూటమి వచ్చాక 81కేసులు కట్టారని, అలాగే గతంలో 114రౌడీ షీట్లు తెరిస్తే, కూటమి వచ్చాక 96కట్టారని ఆయన వివరించారు. నగరంలో శాంతి భద్రతలను కాపాడాలని చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నామని, పూర్తిగా నేరాలు అరికడతామంటూ గొప్పలు చెప్పడం లేదని ఆయన అన్నారు. పలు ప్రశ్నలకు ఎమ్మెల్యే వాసు సమాధానం ఇస్తూ, డిసెంబర్ నుంచి 2027 గోదావరి పుష్కరాల పనులు ప్రారంభం అవుతాయని చెప్పారు. మొత్తం 1500 కోట్ల రూపాయల అంచనాలు రూపొందించారని ఆయన తెలిపారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి చూసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. రాజమండ్రి కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగబోతున్నాయని, నాలుగోసారి కూటమి విజయం సాధించబోతుందని వ్యాఖ్యానించారు. మీడియా సమావేశంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు కాశీ నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వై శ్రీనివాస్, వర్రే శ్రీనివాసరావు, నక్కా చిట్టిబాబు, రెడ్డి మణేశ్వరరావు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకీ రామయ్య, బుడ్డిగ రవి, కంటిపూడి రాజేంద్రప్రసాద్, కంటిపూడి శ్రీను, కొల్లి బుజ్జి, మొకమాటి సత్యనారాయణ, చాపల చిన్న రాజు, బండారు శ్రీను, రాజేష్ కన్నా, అక్కిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యాంత్రికరణ వ్యవసాయంతో రైతాంగానికి ప్రయోజనాలు

- డ్రోన్ సహాయంతో వరి పొలంలో పిచికారి విధానాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): సాంకేతికంగా అందుబాటులోకి వచ్చిన యాంత్రికరణ వ్యవసాయంతో రైతాంగానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండలం తట్టివర్రు గ్రామంలో డ్రోన్ సహాయంతో వరి పొలంలో రసాయనాల పిచికారి విధానాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఉదయం పరిశీలించారు. డ్రోన్ ద్వారా ఫెస్టిసైడ్స్ స్ప్రే చేయడంతో కలిగే పరయోజనాలను వ్యవసాయ శాఖ అధికారులు ఎమ్మెల్యే రాము మరియు రైతాంగానికి వివరించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వయంగా డ్రోన్ ఆపరేట్ చేస్తూ ఒక ఎకరా పొలానికి రసాయనాలను స్ప్రే చేశారు. గ్రూపుగా ఏర్పడి డ్రోన్ సేవలను అందుబాటులోకి తెచ్చిన రైతులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద, రైతాంగ వ్యవసాయ అవసరాల నిమిత్తం ప్రభుత్వం డ్రోన్ సేవలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఐదుగురు రైతులు గ్రూప్ గా కలిసి వస్తే 10 లక్షల విలువ ఉండే డ్రోన్ 8 లక్షల సబ్సిడీతో ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. డ్రోన్ ద్వారా కేవలం ఆరు నిమిషాల వ్యవధిలో ఒక ఎకరా మొత్తం రసాయలను స్ప్రే చేయవచ్చని ఎమ్మెల్యే రాము చెప్పారు. యాంత్రికరణతో కూడిన వ్యవసాయం చేయడం ద్వారా రైతాంగానికి ఎంతో ఖర్చుతో పాటుగా సమయం కూడా ఆదా అవుతుందన్నారు. నియోజకవర్గంలోని రైతాంగానికి యాంత్రికరణ సేవలు మరింత అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

# ఇచ్చిన మాటను నిలుపుకున్నాం

- మెగా డీఎస్సీ తుది జాబితా విడుదలపై హర్షం వ్యక్తం చేసిన పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్



నరసరావుపేట (చైతన్యరథం): ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీని పూర్తిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి నిరుద్యోగ యువత తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ వెల్లడించారు. డీఎస్సీపై తుది జాబితాను మంత్రి నారా లోకేష్‌బాబు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే సచివాలయంలో మెగా డీఎస్సీ ఫైల్‌పై మొదటి సంతకం చేసి ఇచ్చిన హామీని నెరవేర్చుకోవడం అభినందనీయమన్నారు. 150 రోజుల్లో ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ అనేక ఒడుదుడుకులను అధిగమించి మెగా డీఎస్సీ 2025 పూర్తి చేసినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఫైనల్ లిస్టు సెలక్షన్లో విజయవంతమైన అభ్యర్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మైలురాయిలో బాధ్యత సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తి ఆరంభానికి సంకేతం. చిన్నారుల మేధస్సును తీర్చిదిద్దుతూ మన విద్యా వ్యవస్థ బోలోపేతం చేస్తూ ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను ప్రతి తరగతి గదికి చేర్చే దిశగా ఉపాధ్యాయ ప్రయాణం సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులను ఆత్మీయంగా ఆహ్వానిస్తున్నామని వారికి మార్గ నిర్దేశం చేయాలని ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సీనియర్లును కోరుతున్నామన్నారు. డీఎస్సీలో పోటీపడి ఈ అవకాశం అందిపుచ్చుకోలేకపోయామని నిరుద్యోగ యువత నిరుత్సాహ పడవద్దు అన్నారు. మన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏటా డీఎస్సీని నిర్వహించడం జరుగుతుందని లోకేష్‌బాబు ప్రకటించడం నిరుద్యోగ యువత ఉపాధికి ఊతంగా వారికి భరోసాగా ఉందని అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా పల్నాడు జిల్లాలోని ఉపాధ్యాయులుగా వస్తున్న వారందరికీ అపూర్వ స్వాగతం పలుకుతున్నామని శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్ పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, తెలుగు యువత నాయకులు దండ అనిల్ కుమార్, కొంగర రమేష్ బాబు, వర్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పేదవర్గాలకు అండగా సీఎంఆర్ఎఫ్

- పెడనలో రూ.46.66 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



పెడన (చైతన్యరథం): పేదవర్గాలకు అండగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో రూ.46.66 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు సోమవారం పంపిణీ చేశారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ... పేదవర్గాలందరికీ వైద్యసేవలు అందించేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. నియోజకవర్గంలోని పలువురు పేదలు పలు ఆసుపత్రులలో వివిధ రకాల చికిత్సలు పొందిన వారికి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 78 మందికి మంజూరైన 46లక్షల 66వేల 835 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు రెండు ఎల్‌వోసీను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ... అనారోగ్యానికి గురైన వారు ఆర్థిక పరిస్థితులతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సహయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నదని, ఇంటి పెద్ద కొడుకుగా చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కొనియాడారు.

# విజయవాడలో అదుపులోకి వస్తున్న డయేరియా

విజయవాడ (చైతన్యరథం): రాజరాజేశ్వరిపేటలో డయేరియా అదుపులోకి వస్తోంది. కొత్త కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. రాజేశ్వరిపేటలో వైద్య శిబిరంతోపాటు విజయవాడ జీజీహెచ్?లో బాధితులు కోలుకుంటున్నారు. ప్రస్తుతం 60 మంది బాధితులు రెండు చోట్ల చికిత్సలు పొందుతున్నారు. తాగునీటి శాంపిల్లను ప్రయోగశాలకు పంపిన అధికారులు, వాటి ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. విజయవాడ రాజరాజేశ్వరిపేటలో వారం రోజుల నుంచి అతిసారం చుక్కలు చూపిస్తుంది. వాంతులు, విరేచనాలతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. స్వల్ప లక్షణాలున్నవారికి రాజరాజేశ్వరిపేటలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో చికిత్సలు అందిస్తుండగా పరిస్థితి తీవ్రంగా ఉన్నవారిని జీజీహెచ్‌కు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. ఇప్పటివరకు 313 కేసులు నమోదు కాగా, ప్రస్తుతం 60 మంది వరకు చికిత్సలు పొందుతున్నారు. చికిత్స తీసుకొని మరో 253 మంది ఇళ్లకు వెళ్లిపోయారు. గత 6 రోజులతో పోల్చిచూస్తే పరిస్థితి కాస్త కుదుటపడింది. కొత్త కేసుల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతుంది. బాధితులకు శిబిరాల్లోనే మందులతోపాటు ఐవీ ఫ్లూయిడ్స్ అందిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్యసదుపాయాలు బాగున్నాయని బాధితులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అన్నీ సక్రమంగా అందివ్వడం వల్ల వేగంగా కోలుకున్నామని బాధితులు చెబుతున్నారు. బాధితులు కూలీ పని చేసుకునేవారు కావడం వలన ఉపాధిపరంగా ప్రభుత్వం సాయం అందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆహార పదార్థాలతోపాటు కుటుంబానికి 10 వేల రూపాయలు చొప్పున ఆర్థికసాయం అందించాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గళ్ళా

గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో 12 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన మొత్తం రూ.14,25,243ల చెక్కులను సోమవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి సిఫార్సుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ చెక్కులు మంజూరు చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలతో పాటే ఉంటుంది. అవసరంలో సహాయం అందించడమే మా ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# ప్రభుత్వభూముల ఆక్రమణలపై విచారణ కమిటీ

**●ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కార్యాచరణ**



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడతానని ఇచ్చిన మాట మేరకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కార్యాచరణ చేపట్టారు. గన్నవరం నియోజకవర్గంలోని బావులపాడు, ఉంగుటూరు, గన్నవరం మండలాల్లోని చెరువులు, వాగులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, ఇప్పటికే ఆక్రమణల పాలైన వాటిని విడగొట్టాలని కృష్ణా జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఎమ్మెల్యే యార్లగడ్డ లేఖపై స్పందించిన జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ ప్రభుత్వ భూములపై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు ప్రత్యేక కమిటీని నియమించారు. జిల్లా పంచాయతీ అధికారి, గుడివాడ ఆర్డీఓ, మూడు మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో ఏర్పాటయిన ఈ కమిటీ మూడు మండలాల్లోని ప్రభుత్వ భూములపై విచారణ చేసి ఆక్రమణల పాలైన ప్రభుత్వ భూముల వివరాలతో నివేదిక సమర్పించనుంది. విజయవాడ రూరల్ మండలంలోని గన్నవరం నియోజకవర్గ పరిధిలోగల తొమ్మిది గ్రామాల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఇప్పటికే విచారణ కమిటీని నియమించగా ఇప్పుడు కృష్ణా జిల్లా కలెక్టర్ కూడా కమిటీని ఏర్పాటు చేయడంతో నియోజకవర్గంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలపై పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి. తన లేఖ మేరకు స్పందించి ప్రభుత్వ భూములు కాపాడేందుకు కమిటీని నియమించిన జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు.

# అమెరికాలో ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమి చైర్మన్ రవి మందలపునకు ఘన సన్మానం

**●శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ముందువరుసలో ఆంధ్రప్రదేశ్**

**● ప్రతిభను ప్రోత్సహిస్తూ సరైన దిశలో యువతను నడుపుతున్న చంద్రబాబు**



అమెరికా (న్యూజెర్సీ) : "టెక్నాలజీ పెరిగి పోవడంతో.. ప్రపంచం దగ్గరయింది. ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో తెలుసుకోగలుగుతున్నాం. ప్రతి కొత్త టెక్నాలజీ నూతన అవకాశాలను సృష్టిస్తూ, మానవ జీవితాలను మార్చేస్తోంది. ఏఐ మానవ మేధస్సును సవాల్ చేస్తోంది. వీటన్నింటిని అందిపుచ్చుకొని రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలి" అని ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమి చైర్మన్ రవి మందలపు అన్నారు. అమెరికాలోని న్యూ జెర్సీలో ప్రవాసాంధ్రులు ఆయనను ఘనంగా సన్మానించారు. జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుంటూరు మిర్చీ యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావుపాల్గొన్నారు. దేశంలోనే శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఏపీని రవి మందలపు ముందువరుసలో ఉంచుతారని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఏపీలో జరిగే నూతన ఆవిష్కరణలు రేపటి తరాలకు మార్గదర్శకమౌతాయని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతిభా పాటవాలు, ఉన్నత విద్యావంతులైన యువతకు కొదవ లేదన్నారు. వారిని ప్రోత్సహించే గొప్ప నాయకత్వ లక్షణాలున్న చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండటం అదృష్టమని కొనియాడారు. రవి మాట్లాడుతూ... 'రేపటి విజేతలుగా నిలవాలంటే.. ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్ళను, వేగంగా మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ...."ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన సహజసంపద, మానవవనరులున్నాయి. ప్రతిభావంతులైన, సృజనాత్మకత కలిగిన యువతకు సరైన వేదిక లభిస్తే... వారు ప్రపంచంలోనే ముందువరుసలో ఉంటారు. సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా సంపద సృష్టించి రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపాలి" అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీనివాస్ భీమినేని, శ్రీనాథ్ రావుల తదితరులు సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ చిల్లర, తెలుగు సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకుల్ని అలరించాయి. సుమారు వెయ్యి మంది ప్రవాసాంధ్రులు హాజరయ్యారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజలకు బహుళ ప్రయోజనాలు

**●రేషన్ ఇబ్బందులకు 1967 టోల్‌ఫ్రీ నంబర్‌తో పరిష్కారాలు**

**●వినుకొండలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెడుతోన్న స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజలకు బహుళ ప్రయోజనాలు లభిస్తాయన్నారు వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. టెక్నాలజీ సాయంతో ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థనూ పూర్తి పారదర్శకంగా, లోపరహితంగా తీర్చిదిద్దుతోందన్న ఆయన ఆ విషయంలో ఎలాంటి ఇబ్బందులున్నా ప్రజలు వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1967కి ఫిర్యాదు చేయాలని సూచించారు. వినుకొండలో సోమవారం స్మార్ట్‌రేషన్‌కార్డుల పంపిణీ చీఫ్‌విప్ జీవీ ప్రారంభించారు. స్థానిక 12వ వార్డు అంబేద్కర్‌కాలనీలో లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో 30 వేల వరకు రేషన్ దుకాణాలు సేవలు అందిస్తున్నాయని, మొత్తం 1.43 కోట్లమందికి ఈ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్రతినెలా ప్రభుత్వం ద్వారా పేదలకు చౌకబియ్యం, నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్నామని, ఈ పథకాన్ని ఇంకా సమర్థంగా అమలు చేయడం కోసం లబ్ధిదారుల ఇంటి గడపకు చేరేలా ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుతున్నారన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు ఉంటే రాష్ట్రంలో ఏ జిల్లాలోనైనా బియ్యం, సరకులు తీసుకోవచ్చని చెప్పారు. గతంలో లాగా దుకాణాల వద్ద కార్డుదారులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన అవసరం లేదన్నారు. రేషన్ డీలర్లకు అధునాతన ఈ-పోస్ యంత్రాలను పంపిణీ చేస్తున్నామని, వేగంగా పంపిణీ చేయడానికి వారికి చాలా సులభతరం అవుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 650కిపైగా సేవలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు సులువుగా సేవలు అందించే విధానాల కోసం ఎప్పుడైనా ఖర్చు పెటిందా అని ప్రశ్నించారు.జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలి:**

ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు విపక్ష వైకాపా ఎమ్మెల్యేలు హాజరు కావాలని పిలుపునిచ్చారు చీఫ్‌విప్ జీవీ. ఎన్డీఏ ప్రభుత్వంలో సమావేశాలు చాలా అర్థవంతంగా ఉంటున్నాయని, గతంలో ఉన్నట్లు గందరగోళాలు, దూషణలు లేవని, ఏ విషయంపై అయినా అర్థవంతమైన చర్చలకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజల పట్ల వైసీపీ ఎమ్మెల్యేలకు ఏమాత్రం గౌరవం ఉన్నా ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు పలికారు. సమస్యలపై చర్చిద్దామని, వైసీపీ ఎమ్మెల్యేలు మాట్లాడటానికి కావాల్సినంత సమయం కూడా ఇస్తామని, వాళ్లు అసెంబ్లీకి రావాలని కోరుతున్నామన్నారు. ఇప్పుడైనా ఆ ధైర్యం చేయకుంటే దుష్ప్రచారాలు కట్టిపెట్టాలన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఈ అసెంబ్లీలో ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా ఉండబోతుందన్నారు. సమావేశాలు విజయవంతంగా జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు

**17న స్త్రీ శక్తి విజయోత్సవ కార్యక్రమం**

ఈ సందర్భంగానే ఈ నెల 17న గంగినేని ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు స్త్రీ శక్తి విజయోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని, మహిళలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు చీఫ్‌విప్ జీవీ.

# జగన్‌ది దగా డీఎస్సీ.. చంద్రబాబుది మెగా డీఎస్సీ: ప్రత్తిపాటి

**●హామీల అమల్లో కూటమి ప్రభుత్వ మరో ఘనత**



చిలకలూరిపేట (చైతన్యరథం): "ఏటా మెగాడీఎస్సీ అమలు చేస్తానని చెప్పిన జగన్.. ఐదేళ్ల అధికారంలో ఉండి దగా డీఎస్సీ అమలుచేశాడు. రాష్ట్ర యువతను వంచించి, వారి కలలను భగ్నం చేశాడు. వారి జీవితాలను గంజాయి.. డ్రగ్స్.. కల్తీ మద్యానికి బానిసల్ని చేసి రాష్ట్రప్రగతికే ప్రతిబంధకుడిగా మారాడు. యువత శక్తియుక్తుల్ని నిర్వీర్యం చేసి, దేశ ఆర్థికాభివృద్ధికే అడ్డుపడ్డాడు. సీపీఎస్.. పీఆర్సీ అమలుపై తనను ప్రశ్నించారన్న అక్కసుతో జగన్ ఉపాధ్యాయులపై కక్షకట్టి, వారితో చేయకూడని పనులు చేయించాడు. వారు తనకు వ్యతిరేకంగా పనిచేస్తారన్న దురుద్దేశంతో చివరకు ఎన్నికల విధుల నుంచి తప్పించడానికి కుట్రలు పన్నాడు.

**టీడీపీ హయాంలోనే 2లక్షల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం మరో ఘనత సాధించింది. టీడీపీ అంటే డీఎస్సీ.. డీఎస్సీ అంటే టీడీపీ అని మరోసారి నిరూపితమైంది. 2014-19లో 18వేల పోస్టులతో డీఎస్సీ అమలుచేసిన చంద్రబాబు ప్రభుత్వం, నేడు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీకి కార్యరూపమిచ్చింది. 1994 నుంచి నేటివరకు టీడీపీ హయాంలోనే రాష్ట్రంలో 2లక్షల (1,96,219) టీచర్ పోస్టులు భర్తీకావడం చారిత్రాత్మక మైలురాయి అనే చెప్పాలి.

**అభ్యంతరాలు.. న్యాయ వివాదాలు అధిగమించి మెగాడీఎస్సీ ప్రక్రియ పూర్తిచేయడం లోకేశ్‌కే సాధ్యమైంది**

విద్యాశాఖ మంత్రి లోకేశ్ పట్టుదల, పక్కా ప్రణాళికతో వైసీపీ ప్రభుత్వానికి సాధ్యం కాని మెగా డీఎస్సీ అమలు ఆచరణసాధ్యమైంది. డ్రాఫ్ట్‌కే అభ్యంతరాలు, 100కు పైగాన్యాయ వివాదాలను అధిగమించి లోకేశ్ కేవలం 150 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తిచేయడం అసామాన్యం.. అనితరసాధ్యం. నాడు-నేడు పేరుతో రాష్ట్ర విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిన వైసీపీ ప్రభుత్వ అనాలోచిత విధానాల స్థానంలో లోకేశ్ ప్రవేశపెట్టిన నూతన సంస్కరణలు రాష్ట్ర విద్యారంగాన్ని జాతీయస్థాయిలో పురోగమింపచేస్తున్నాయి. విద్యారంగాన్ని వృద్ధిచేయడమంటే పాఠశాలలకు రంగులు వేయడం కాదని, భావిభారత పౌరులైన చిన్నారుల ప్రతిభాపాటవాలను పెంపొందించడమనే సత్యాన్ని లోకేశ్ అక్షరాలా నిజం చేశారు.. ప్రాథమిక స్థాయి నుంచే విద్యాబోధనలో నూతన పాఠ్యాంశాలు, సాంకేతిక విద్యకు ప్రాధాన్యమిస్తూ చిన్నారుల జీవితాలను సన్మార్గంలో నడిపిస్తున్నారు. ఉపాధ్యాయులపై పనిభారం తగ్గించే క్రమంలో గతప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరుబడుల విద్యావిధానం స్థానంలో లోకేశ్ 9 బడుల విధానాన్ని ప్రవేశపెట్టారు. విద్యవిలువ తెలిసిన వ్యక్తి కనుకే, రాష్ట్ర విద్యారంగం లోకేశ్ నాయకత్వంలో దేశానికే ఆదర్శంగా నిలిచే దిశగా ముందుకు సాగుతోంది. డీఎస్సీ తుది జాబితాలో చోటు దక్కని వారు నిరుత్సాహ పడవద్దని, ఏటా డీఎస్సీ నిర్వహణతో అర్హులైన వారికి తప్పక న్యాయం చేస్తామన్న మంత్రి లోకేష్ ప్రకటన స్వాగతించవలసిన అంశం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# డీఎస్సీ అభ్యర్థులారా నిరుత్సాహపడొద్దు : కేంద్రమంత్రి రామ్మోహన్

శ్రీకాకుళం (చైతన్యరథం): ఏపీ డీఎస్సీ తుది జాబితాలో చోటు దక్కించుకున్న అభ్యర్థులందరికీ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులుగా కొత్త ప్రయాణాన్ని ఆరంభించి భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే శక్తి ఇప్పుడు మీ చేతుల్లోనే ఉందంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "ఒక బలమైన నాయకత్వం ఏం చేయగలదో, ఏం సాధించగలదో చూపేందుకు ఈ మెగా డీఎస్సీ ఒక నిదర్శనం. ఐదేళ్ల అనిశ్చితి తర్వాత కేవలం 150 రోజుల్లో మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తి చేయడం.. చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం చూపిన నిబద్ధతకు ఒక ఉదాహరణగా నిలుస్తుంది". అని అన్నారు.

# రేపటి నుంచి కసుమూరు దర్గాలో గంధోత్సవం

## ఏర్పాట్లపై అధికారులతో సోమిరెడ్డి సమీక్ష



సర్వేపల్లి, (చైతన్యరథం): కసుమూరు దర్గాలో గంధోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ అధికారులకు సూచించారు. నెల్లూరు ఆం అండ్‌బీ అతిథిగృహంలో ఆర్డీఓ అనూషా, డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, వక్ఫ్ బోర్డు ఇన్ స్పెక్టర్ షేక్ ఖుదావన్, ఈఓ షేక్ షరీఫ్ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌక్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. దర్గా ప్రాంగణంలో పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. పార్కింగ్‌కు పక్కా ఏర్పాట్లు చేసి ట్రాఫిక్‌కు అవాంతరంగా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల అవసరాల మేర మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. అవసరాలను బట్టి మొబైల్ టాయిలెట్ల సంఖ్యను పెంచాలన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తుల రక్షణ కోసం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణం కొనసాగేలా చూడాలని ఆదేశించారు. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ అధికారుల సహకారంతో ప్రత్యేక బస్సులు నడపాలన్నారు.



# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వినూత్న ఏర్పాట్లు

## టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ సింఘాల్ వెల్లడి

తిరుమల, (చైతన్యరథం): టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తిరుమల సోమవారం మాడవీధుల్లో పర్యటించారు. ఈవో అనిల్ సింఘాల్‌తో కలిసి బహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు9 రోజుల పాటు జరగనున్న తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 10 రోజుల్లో మిగిలిన పనులు పూర్తి చేస్తామన్నారు. భక్తుల కోసం ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా విద్యుత్తు, పుష్పాలంకరణలు చేస్తున్నామన్నారు.

# మారిషస్ దేశ ప్రధాని నవీన్ చంద్రకు ఘన స్వాగతం

## ఘనంగా స్వాగతం పలికిన మంత్రి ఆనం బృందం



రేణిగుంట, (చైతన్యరథం): మారిషస్ దేశ ప్రధాని నవీన్ చంద్ర ప్రత్యేక విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆయన వెంట దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జవహర్ లాల్, అనంతపురం డీఐజీ షిమోషి, జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్, పలువురు నేతలు, ఉన్నతాధికారులు ఉన్నారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి నేరుగా బ్రహ్మశ్రీ ఆశ్రమానికి చేరుకొని, అనంతరం తిరుమలకు వెళ్లారు. ప్రధానికి స్వాగతం పలికిన వారిలో శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్, ఎడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ భరత్ కుమార్ రెడ్డి రేణిగుంట తహసీల్దార్ చంద్రశేఖర్ ఉన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

## అధికారుల తీరుపై శ్రీరామ్ అసహనం

ధర్మవరం, (చైతన్యరథం): తాడిమర్రి మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంపై ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులు మండల పరిధిలోని భూ సమస్యల పరిష్కారం బాధితులు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. కొందరు వీఆర్ఓలు తహసీల్దార్ పేరు చెప్పి.. దాట వేస్తుండగా తహసీల్దార్ కార్యాలయంలో కూడా సరైన సమాధానం లేకపోవడంతో పలువురు బాధితులు శ్రీరామ్ వద్దకు వెళ్లారు. దీనిపై ఫోన్ ద్వారా సమస్య వివరించినా పట్టించుకోకపోవడంతో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న గ్రీవెన్స్‌కు శ్రీరామ్ బాధితులతో కలిసి వెళ్లారు. తహసీల్దార్ వద్దకు వెళ్లిన బాధితుల ఆవేదనను వినిపించారు. కొన్ని ఉదాహరణలను కూడా చూపిస్తూ.. ఎందుకు వీటిని పరిష్కరించడం లేదన్నారు. సమాధానం దాట వేస్తున్న వీఆర్ఓలను కూడా అధికారులు పిలిపించారు. వారు ఒకరిపై ఒకరు చెప్పుకోవడంతో బాధితులు, శ్రీరామ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తాతల కాలం నుండి ఉన్న భూమిని ఇతరుల పేరు మీదకి మార్చడం.. ఆస్తులను తగ్గించడం లాంటివి చేశారన్నారు. అసలు తమ ప్రమేయం లేకుండా రికార్డులు ఎలా మారుస్తారని బాధితులు నిలదీశారు. దీనిపై తహసీల్దార్ అసలు పట్టించుకోవడం లేదని ఆయన ముందే చెప్పారు. శ్రీరామ్ మాట్లాడుతూ న్యాయమైన వాటిని కూడా పరిష్కరించడానికి నెల తరబడి తిప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మంత్రి లోకేశ్‌కు జేజేలు

అమరావతి, (చైతన్యరథం): రాష్ట్రంలో యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో, మెగా డీఎస్సీ పారదర్శకంగా నిర్వహించామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు. అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెగా డీఎస్సీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికీ అండగా నిలబడ్డామన్నారు. యువత బాగు పడటం ఇష్టంలేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీని ఆపడానికి కోర్టుల్లో 24 కేసులు వేయించాడని విమర్శించారు అవన్నీ తట్టుకుని "మెగా డీఎస్సీ" ప్రక్రియను పూర్తి చేసిన ఘనత యువ నేత విద్యాశాఖ రాష్ట్రమంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందని రాష్ట్రంలో యువత జేజేలు కొట్టారని ఆయన తెలిపారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గూడూరు, (చైతన్యరథం): అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 21 లక్షల 38 వేల 606 రూపాయలు- 33 చెక్కులను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పంపిణీ చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యేని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, (చైతన్యరథం): ఉలవపాడు మండలం, బద్దిపూడి గ్రామంలో పేదల సంక్షేమం, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం, గ్రామ అభివృద్ధిలో భాగంగా రూ. 16 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్ల నిర్మాణం పూర్తిగా నిలిచిపోయిందని, ప్రజలు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో ప్రతి గ్రామంలో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.అదే వేదికపై, బద్దిపూడి గ్రామానికి చెందిన 37 కుటుంబాలవారు వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన పాత, కొత్త నాయకులందరూ కలిసికట్టుగా పని చేసి, కందుకూరు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన కొత్త సభ్యులు మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే చేపడుతున్న



అభివృద్ధి కార్యక్రమాలను చూసి తాము టీడీపీలో చేరుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే నాయకత్వంలో గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. తాటిపర్తి దేవిడ్, తాటిపర్తి ప్రసాద్, చదలవాడ నిరంజన్, గౌడపేరు ఆరోన్, తాడిపత్రి సువర్ణరాజు, వజ్రయ్య, చెరుకూరి నరసయ్య, కుదుముల యెహొను, చెరుకూరి అయ్యన్న, తాటిపర్తి క్రాంతి, కుదుముల లాజర్, తాడిపత్రి జాన్, సుందరం, చెరుకూరి పెద్ద అబ్రహం, తాడిపత్రి ఏసు, తాడిపత్రి ప్రేమరాజు, తాడిపత్రి చిన్నబాబు, గౌడపేరు ఏసోబు, తాడిపత్రి నరేష్, కుదుముల సుకుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కూనం రాఘవరెడ్డి, కూనం బ్రహ్మానందరెడ్డి, తాతిరెడ్డి ఆదినారాయణ, అంకమ్మరాజు శ్రీనివాసులు, సందీప్ కుమార్ రెడ్డి, బుల్లికుర వేణుగోపాల్, తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, విజయ్, జాజుల రవి, బెల్లం కృష్ణమోహన్, అమ్మనబ్రోలు రమేష్, ఒగుబోయిన యానాది, మద్దసాని మహేంద్ర, చింతల సింగయ్య, తొట్టెంపూడి మాల్యాద్రి, బడితల శివప్రసాద్ పాల్గొన్నారు.

# యానిమేటర్లకు బయోమెట్రిక్ పరికరాల పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర పట్టణం, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గంలో ఉన్న వెలుగు సంస్థలో పనిచేస్తున్న 270 మంది యానిమేటర్లకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరితో కలిసి ప్రభుత్వం నుంచి మంజూరు అయిన బయోమెట్రిక్ డివైస్‌లను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఎంతో నమ్మకంగా పంపిణీ చేసిన బయోమెట్రిక్ డివైస్ లను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగకార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వెలుగు అధికారులు జడ్పిటిసి ఉమేష్, నరసింహమూర్తి,మండల కన్వీనర్లు ఈరన్న, లక్ష్మీ నరసప్ప, కృష్ణమూర్తి, తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి , కుమార్ స్వామి, గణేష్, నాయకులు పాల్గొన్నారు.




తిరుపతిలో జరుగుతున్న జాతీయ మహిళా సాధికారత పార్లమెంటరీ శాసనసభ కమిటీల సమావేశాల భాగంగా రెండవ రోజున పార్లమెంటరీ శాసనసభ కమిటీల సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# ఎన్టీఆర్ వైద్య సేవలపై వైసీపీ విష ప్రచారం

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పరిటాల శ్రీరామ్

ధర్మవరం, (చైతన్యరథం): ఎన్టీఆర్ వైద్య సేవల విషయంలో ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. ధర్మవరం నియోజకవర్గంలోని పలువురికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మొత్తం 10మందికి 9.95లక్షల రూపాయల చెక్కులను శ్రీరామ్ అందజేశారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ఆయనతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలు అందక.. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి ఆదుకుంటున్నారన్నారు. అయితే గత కొన్ని రోజులుగా మెడికల్ కళాశాలల నిర్మాణాలు, ఎన్టీఆర్ వైద్య సేవల విషయంలో దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని.. మెడికల్ కళాశాలలతో పాటు ఎన్టీఆర్ వైద్య సేవల్ని ఎక్కడా ప్రైవేటుపరం చేయడం లేదని అన్నారు. పేదలకు వైద్యాన్ని మరింత చేరువ చేసే విధంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలు ఉంటాయని శ్రీరామ్ స్పష్టం చేశారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కదిరి, (చైతన్యరథం): కదిరి పట్టణం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో కదిరి నియోజకవర్గానికి చెందిన 33 మందికి మంజూరయిన 29,82,196.00 రూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ అందజేశారు.



# బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

### కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ హామీ



కదిరి, (చైతన్యరథం): పట్టణం కంచుకోట వీధికి చెందిన మటన్ మార్కెట్ హాస్ను కుమారుడు దాదాపీర్ కి గత కొన్ని రోజుల క్రితం విద్యుత్ ప్రమాదానికి గురి అయి ప్రమాదంలో కాలు, చేయి కోల్పోయాడు. విషయం తెలుసుకున్న కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. విద్యుత్ శాఖ సిబ్బందితో మాట్లాడి వారి కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రత్యేక చొరవ తీసుకొని సహాయం తొందరగా అందజేస్తామని వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేశారు. ఇలాహి జ్యువెలర్స్ ఫరూక్,18వ ఇంచార్జీ ఇర్ఫాన్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

# రోళ్ళ మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి

### కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

రోళ్ల, (చైతన్యరథం): రోళ్ళ గొల్ల హట్టి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రంగప్ప లక్కప్ప కెంపెగౌడ రెడ్డప్ప పాండురంగప్ప పూజారి గోవిందప్ప ముద్దారెడ్డి మంజునాథ్, వీరితోపాటు 10 కుటుంబాలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి పసుపు కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగకార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, జడ్పిటిసి ఉమేష్, నరసింహమూర్తి,మండల కన్వీనర్లు ఈరన్న, లక్ష్మీ నరసప్ప, కృష్ణమూర్తి, తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి , కుమార్ స్వామి, గణేష్, నాయకులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబు నాయకత్వంలో

# దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్

### పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): మహిళా సాధికారత లో ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దేశంలోనే రాష్ట్రం ఎంతో ముందంజలో ఉందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ పార్లమెంటరీ శాసనసభ కమిటీల తొలి జాతీయ సదస్సులో సోమవారం ముగింపు సదస్సులో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అక్కడికి విచ్చేసిన మీడియాతో మాట్లాడారు. మహిళా సాధికారతలో రాజకీయ ఆర్థిక సామాజిక విద్య వైద్య రంగాల్లో ఆంధ్రప్రదేశ్ దేశానికి రోల్ మోడల్ గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలుపుతారని విశ్వాసం నమ్మకం తమకు ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. మహిళల సాధికారత కోసం స్థిరమైన ఆర్థిక సాధికారత ఎంతో అవసరం అన్నారు. ఈ సందర్భంగా "తిరుపతి తీర్మానం" ఆమోదం పొందిందనిచరిత్రలో ఈ జాతీయ సదస్సు ఇది మైలురాయిగా నిలిచిపోతుందని తెలిపారు.ఎంతో చారిత్రాత్మకంగా మహిళా సాధికారతకు అంకితమైన మహిళల సాధికారత అనేది కేవలం సామాజిక అవసరం మాత్రమే కాకుండా ఆర్థిక అవసరమని తెలిపారు.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీలో మహిళల ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలు, వ్యాపారా రంగంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్రంలో అపారమైన మానవ వనరులను వెలికి తీయగలదని, బలమైన సామాజిక-ఆర్థిక అభివృద్ధి నమూనాను కూటమి ప్రభుత్వం నిర్మించగలదని భావిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. అనంతరం పలు రాష్ట్రాల మహిళా ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ రాష్ట్రాల్లో మహిళలకు అమలవుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా కేరళ రాష్ట్ర మహిళా ప్రజాప్రతినిధులతో ప్రత్యేకంగా ఈ విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. కేరళలో విద్యాభ్యాసం చేసి అక్కడే పుట్టి పెరిగి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పల్లె సింధూర రెడ్డిని వారు ప్రత్యేకంగా అభినందించారు. పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యల పైనే కాకుండా అనేక అంశాలపై అసెంబ్లీలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అద్భుతంగా మాట్లాడిన అంశాలను సోషియల్ మీడియా ద్వారా చూసామనికేరళ మహిళా ప్రజాప్రతినిధులు ప్రశంసిస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# ట్రంప్ సుంకాల వేళ మళ్ళీ చర్చలు

**భారత్‌కు బయలు దేరిన అమెరికా ప్రతినిధి**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగించడంతో భారత్–అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో అనిశ్చితి నెలకొన్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు వాటిలో కదలిక రానున్నట్లు కనిపిస్తోంది. ఈ రోజు రాత్రికి అమెరికా ప్రతినిధి భారత్‌కు రానున్నారని కేంద్ర ప్రభుత్వ అధికారులు మీడియాకు వెల్లడించారు. దాంతో మంగళవారం రెండు దేశాల మధ్య మళ్లీ చర్చలు జరగనున్నాయని పేర్కొన్నాయి. మార్చి నుంచి ట్రేడ్ డీల్ కోసం అమెరికా–భారత్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఇరు దేశాల ప్రతినిధులు ఐదు దఫాలుగా చర్చించారు. ఆరవ రౌండ్ కోసం ఆగస్టు 25న యూఎస్ బృందం భారత్‌కు వస్తుందని భావించారు. కానీ సుంకాల ప్రభావంతో ఆ పర్యటన కాస్తా రద్దయింది. అయితే ఒప్పందంలో మొదటి దశను ఈ ఏడాది అక్టోబర్, నవంబర్‌లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇదిలాఉంటే.. భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానంటూ ట్రంప్ పోస్ట్ పెట్టగా.. తాను కూడా అమెరికా అధ్యక్షుడితో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానని మన ప్రధాని బదులిచ్చారు. ఈ నేపథ్యంలో యూఎస్ ప్రతినిధి భారత్ పర్యటన చోటుచేసుకుంటోంది. రష్యాతో భారత్ కొనసాగిస్తున్న విధానాలపై ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో పదే పదే నోరుపారేసుకుంటున్న సంగతి తెలిసిందే. తాజా పరిణామాల వేళ.. నవారో మళ్లీ స్పందించారు. చర్చలకు భారత్‌ను ఒప్పించామనే అర్థంలో వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ఇరుదేశాల మధ్య చర్చలు సానుకూలంగానే కొనసాగుతున్నాయని, ఇరుపక్షాలు సంతృప్తికరంగా ఉన్నాయని భారత వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల పేర్కొన్నారు. మొదటి విడత ఒప్పందం నవంబర్ నాటికి ఖరారయ్యే అవకాశం ఉందన్నారు. వీటికి సంబంధించి చర్యలు చేపట్టాలని ఈ ఫిబ్రవరిలో భేటీ సందర్భంగా ట్రంప్, మోదీలు తమ ప్రతినిధి బృందాలను ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం భారత్ ఎగుమతులపై 50 శాతం అమెరికా సుంకాల భారం పడుతోంది.

# మలుపులు తిరుగుతున్న బీఎండబ్ల్యు ఘటన విచారణ

**అనుమానం రేకెత్తిస్తున్న నిందితుల సంబంధాలు**

ఢిల్లీలో బీఎండబ్ల్యూ కారు ఢీకొన్న ఘటన (BMW Accident Canc)లో కేంద్ర ఆర్థికశాఖ సీనియర్ అధికారి మృతి చెందగా, ఆయన భార్య గాయపడిన విషయం తెలిసిందే. చర్చనీయాంశంగా మారిన ఈ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రమాదం అనంతరం సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలని పదేపదే వేడుకున్నప్పటికీ.. బీఎండబ్ల్యూ డ్రైవర్ వినిపించుకోలేదని మృతుడి భార్య ఆరోపించారు. ఎక్కడో 18 కిలోమీటర్ల దూరంలోని చిన్న హాస్పిటల్‌కు తరలించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే నిందితురాలు గగన్ ప్రీత్ కౌర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కేంద్ర ఆర్థికశాఖ ఆధ్వర్యంలోని ఆర్థిక వ్యవహారాల విభాగంలో నవ్ జ్యోతి సింగ్(52) డిప్యూటీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. భార్య సందీప్ కౌర్‌తో కలిసి ఆదివారం బంగ్లా సాహిబ్‌లోని గురుద్వారా దర్శనానికి వెళ్లారు. తిరుగుప్రయాణంలో ఢిల్లీ కంటోన్మెంట్ మెట్రోస్టేషన్ సమీపంలో వీరు ప్రయాణిస్తున్న బైకును బీఎండబ్ల్యూ కారు ఢీకొట్టింది. ఆ సమయంలో గగన్ ప్రీత్ కౌర్. ఆమె భర్త పరీక్షిత్ అందులో ఉన్నారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన నవజ్యోత్‌ను వారే మరో వాహనంలో ఆసుపత్రికి తరలించగా.. మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. సందీప్ కౌరకూ గాయాలయ్యాయి. “వెంటనే చికిత్స అందించేందుకు వీలుగా సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలని వేడుకుంటూనే ఉన్నా. అయినప్పటికీ.. బీఎండబ్ల్యూ డ్రైవర్ పట్టించుకోలేదు. 19 కిలోమీటర్ల దూరంలోని జీబీటీ నగరకు తీసుకెళ్లారు. నిందితులకు, అక్కడి వైద్య కేంద్రానికి సంబంధం ఉంది” అని సందీప్ కౌర్ ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే దూరంగా ఉన్న హాస్పిటల్కు తీసుకెళ్లారని.. లేకపోతే తన తండ్రి ప్రాణాలు నిలిచేవని నవజ్యోత్సింగ్ తనయుడు ఆరోపించారు. తమను



తాము కాపాడుకునేందుకే ఇలా చేశారన్నారు. నిందితురాలి వివరాలు దాచేందుకు సిబ్బంది ప్రయత్నించారని తెలిపారు. ఆమె అక్కడే వేరే అంతస్తులో చికిత్స పొందుతున్నట్లు తెలిసిందన్నారు. గురుగ్రావ్‌కు చెందిన గగన్ ప్రీత్ కౌర్, ఆమె భర్త సైతం చిన్నపాటి గాయాలతో అదే ఆసుపత్రిలో చేరారు. చికిత్స అనంతరం ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్ ప్రకారం.. ఆమె కారును నిర్లక్ష్యంగా, వేగంగా నడుపుతూ.. నియంత్రణ కోల్పోయి బైక్‌ను ఢీకొట్టింది. ఆమె భర్త పేరునూ ఎస్ఐఆర్ లో చేర్చినట్లు సమాచారం. నిందితురాలి తండ్రి ఆ హాస్పిటల్‌కు సహ యజమాని అని, కేసును నీరుగార్చే ప్రయత్నం ఏమైనా జరిగిందా? అని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. మరోవైపు తాము అన్ని నిబంధనలు పాటించామని చెప్పిన ఆసుపత్రి వర్గాలు.. గగన్ ప్రీత్‌కు ఆసుపత్రితో ఉన్న సంబంధాన్ని నిర్ధరించేందుకు నిరాకరించారు.

## పాకిస్థాన్ ఉగ్రవాదులకు కాంగ్రెస్ మద్దతు

**ప్రధాని మోదీ ఆరోపణ**

మన సైన్యానికి అండగా నిలవాల్సిన కాంగ్రెస్ పార్టీ.. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు మద్దతిస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. చొరబాటుదారులను, జాతి వ్యతిరేక శక్తులను ఆ పార్టీ రక్షిస్తోందని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ విషయం రుజువైందని పేర్కొన్నారు. అస్సాంలో ప్రధాని మోదీ ఆదివారం మంగళ్ దోయీ, నుమాలీగఢ్లో రూ.18,530 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ప్రసంగించారు. “1962లో చైనాతో యుద్ధ సమయంలో అస్సామీలకు అప్పటి ప్రధాని నెహ్రూ చేసిన గాయాలు ఇంకా మానలేదు. భూపేన్ హజారికా లాంటి సంగీత దిగ్గజాలను అవమానించడం ద్వారా ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఆ గాయాల పై ఉప్పు జల్లుతున్నారు. భూపేను జరిగిన అవమానంతో నాకు తీవ్రంగా బాధ కలిగింది. కానీ ప్రజలే గురువులు. భాజపా చేసేది తప్పా.. ఒప్పా అనేది వారే తేలుస్తారు” అని ప్రధాని పేర్కొన్నారు. నుమాలీగఢ్లోని రిఫైనరీలో రూ.7,230 కోట్లతో నిర్మించనున్న పెట్రో పూడి సెడ్ కాటలిటిక్ క్రాకర్ యూనిట్కు ప్రధాని శంకుస్థాపన చేశారు. గోలాఘాట్ జిల్లాలో రూ.5,000 కోట్లతో నిర్మించిన వెదురు ఆధారిత ఇథనాల్ ప్లాంటును ప్రారంభించారు. ఇది ప్రపంచంలోనే రెండో తరంలో నిర్మించిన తొలి బయో ఇథనాల్ ప్లాంట్.

**ముడి చమురు దిగుమతుల తగ్గింపునకు కృషి**

విదేశాల నుంచి ముడి చమురు, గ్యాస్ దిగుమతులను తగ్గించుకునేందుకు కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. చమురు వెలికితీత, హరిత ఇంధన ఉత్పత్తిపై అధికంగా దృష్టి సారిస్తున్నామని వివరించారు.

## మావోయిస్టులకు మరోభారీ దెబ్బ

**ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు అగ్రనేతల మృతి**

మావోయిస్టులకు మరో భారీ ఎదుదెబ్బ తగిలింది. ఆ సంస్థకు చెందిన ముగ్గురు మావోయిస్టులను ఝార్ఖండ్‌లోని హజారీబాగ్ జిల్లాలో భద్రతా దళాలు ఎన్‌కౌంటర్ చేశాయి. వీరిలో సీనియర్ కమాండర్ సహదేవ్ సోరెన్ కూడా ఉన్నారు. 200 బెటాలియన్ కోబ్రా దళాలు గోర్టర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంతిత్రి అడవుల్లో జాయింట్ ఆపరేషన్ చేపట్టగా ఈ ఘటన చోటుచేసుకొంది. సహదేవ్ సోరెన్‌ను మావోయిస్టు కేంద్రకమిటీ సభ్యుడిగా భావిస్తున్నారు. ఆయనపై రూ.1 కోటి రివార్డు ఉంది. ఇక మరో మావోయిస్టు రఘునాథ్ హేమంబరం స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడు అతడిపై రూ.25 లక్షల బహుమతి ఉంది. ఇక జోనల్ కమిటీ సభ్యుడు వీర్సెన్ గంజూ కూడా వీరిలో ఉన్నాడు. అతడిపై ప్రభుత్వం రూ.10లక్షల బహుమతిని ప్రకటించింది. ఈ ఎన్ కౌంటర్ సందర్భంగా తాము మూడు ఏకే–47 రైఫిళ్లను స్వాధీనం చేసుకొన్నట్లు వెల్లడించారు. భద్రతా దళాలు ఆ ప్రదేశంలో కూంబింగ్ కొనసాగిస్తున్నాయి. అలైలో ఓ కోబ్రా జవాన్ హత్యలో సహదేవ్ పేరు వచ్చింది. నాడు బొకారో పోలీసులు చేపట్టిన సెర్చి ఆపరేషన్ సందర్భంగా తగిలిన తూటా గాయానికి అతడు మరణించాడు. తాజాగా ఈ ముగ్గురు మావో నేతలు ఏదో పెద్ద ఆపరేషన్‌కు ప్లాన్ చేస్తున్నట్లు ఎస్పీ హర్వీందర్ సింగ్ వెల్లడించారు. సెప్టెంబర్ 7వ తేదీన జరిగిన ఓ ఆపరేషన్లో మావోయిస్టుల సీనియర్ నాయకుడు అమిత్ హనీడా మరణించాడు. జోనల్ కమాండర్ అయిన అతడిపై రూ. 10 లక్షల రివార్డు ఉంది. మొత్తం 35 కేసుల్లో అతడు నిందితుడు. వీటిల్లో చాలామంది పోలీసులు, పౌరుల హత్యలు ఉన్నాయి. మరోవైపు చత్తీస్ గఢ్‌లో కూడా మావోయిస్టుల ఏరివేత శరవేగంగా జరుగుతోంది. కొన్ని రోజుల క్రితం జరిగిన ఎన్ కౌంటర్లో అగ్రనేతలు మోడెం బాలకృష్ణ, అల్వాల్ చంద్రహాస్ సహా 10 మంది మృతి చెందారు.



## తేడా కనిపిస్తే ఎన్ఆర్ఐను రద్దు చేస్తాం

**ఎన్నికల కమిషన్‌కు సుప్రీం కోర్టు హెచ్చరిక**

బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం ‘ఎస్ఐఆర్‌ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషనన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని.. అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేకపోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది. కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ’ పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజల ముందుకు తీసుకువచ్చామని త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

## వక్ఫ్ చట్టంలో ఆ ప్రొవిజన్‌ను నిలిపేసిన సుప్రీం

**నిబంధనలు తయారు చేసే వరకు వర్తించదని వెల్లడి**

వక్ఫ్ (సవరణ) చట్టం–2025లో కీలక ప్రొవిజన్‌ను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కనీసం ఐదేళ్లపాటు ఇస్లాంను అనుసరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుందన్న దానిని నిలిపివేసింది. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు నిర్ణయించేలా నిబంధనలు తయారుచేసేవరకు ఇది అమల్లో ఉండదని చెప్పింది. అదే సమయంలో వక్ఫ్(సవరణ) చట్టం–2025పై మొత్తంగా స్టే విధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. కొన్ని సెక్షన్లకు మాత్రం కొంత రక్షణ అవసరమని వ్యాఖ్యానించింది. వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజార్టీలో ఉండాలని కోర్టు పేర్కొంది. బోర్డ్ లేదా కౌన్సిల్లో అత్యధికంగా ముగ్గురు లేదా నలుగురు ముస్లిమేతర సభ్యులు ఉండాలని చెప్పింది. ఇక చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముస్లిమే ఉండటం మంచిదని పేర్కొంది. ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం–2025ను పూర్తిగా నిలిపివేయాలని దాదాపు 100కు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. ముస్లింల ఆస్తిని మెల్లగా లాగేసుకొనేందుకే ఈ సవరణ అని వీటిల్లో ఆరోపించాయి. ఇక కేంద్రం మాత్రం పబ్లిక్, ప్రైవేటు ఆక్రమణలకు గురికాకుండా రక్షించడానికి అని వాదించింది.. వాస్తవానికి ఈ కేసు ఏప్రిల్లో పార్లమెంట్ ఈ బిల్లును క్లియర్ చేసిన గంటల్లోనే సుప్రీంకోర్టుకు చేరింది. ముఖ్యంగా కోర్టులతో వక్ఫ్ ఆస్తిగా గుర్తించినవి, వ్యక్తులు, డీడ్ల ఆధారంగా వక్ఫ్ అయిన ఆస్తుల డీనోటిపై అధికారాలను దీనిలో ప్రశ్నించారు.

# భయపెట్టి.. సాధించలేరు!

### వేధింపులకే అమెరికా టారిఫ్‌ల బూచి: చైనా



తమతోపాటు పలు దేశాలు రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాటిపై నాటో, జీ7 దేశాలు టారిఫ్‌లు విధించాలని అమెరికా పిలుపునివ్వడంపై చైనా తీవ్రంగా స్పందించింది. కేవలం ఏకపక్షంగా వేధించేందుకు, ఆర్థిక బలప్రదర్శనకు ఇటువంటి చర్యలు చేపడుతోందని ఆరోపించింది. వాషింగ్టన్ చెప్పినట్టు చేస్తే మాత్రం తాము ప్రతిచర్యలు చేపడతామని తీవ్రంగా హెచ్చరించింది. ఓ పక్క స్పెయిన్ మాడ్రిడ్‌లో సోమవారంనుంచి ఇరు దేశాల ప్రతినిధుల మధ్య చర్చలు మొదలైనవేళ చైనానుంచి ఈ ప్రతిస్పందన రావడం గమనార్హం. రోజువారీ సాధారణ ప్రెస్ బ్రీఫింగ్స్‌లో భాగంగా చైనా విదేశాంగశాఖ ప్రతినిధి లిన్ జిన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోని ఇతర దేశాలవలే రష్యాతో కూడా తమకు సాధారణ సంబంధాలున్నాయన్నారు. ఇది అంతర్జాతీయ చట్టాలకు పూర్తిగా అనుగుణంగానే ఉన్నట్టు పేర్కొన్నారు. "అమెరికా చర్యలు ఏకపక్ష వేధింపులు.. ఆర్థిక బలప్రదర్శనకు నిదర్శనం. ఇవి తీవ్రస్థాయిలో అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను దెబ్బతీస్తాయి. అంతేకాదు.. ప్రపంచ వాణిజ్య, పారిశ్రామిక పంపిణీ వ్యవస్థలపైనా ప్రతికూల ప్రభావం ఉంటుంది. భయపెట్టడం, ఒత్తిడి చేయడం వంటివి సమస్యలను పరిష్కరించలేవని ఎప్పుడో నిరూపితమైంది. ఉక్రెయిన్ విషయంలో చైనా విధానం ఎప్పుడూ ఒక్కటే. కేవలం చర్చలు, సంప్రదింపులతోనే ఆచరణయోగ్యమైన పరిష్కార మార్గం లభిస్తుంది" అని పేర్కొన్నారు. ఏకపక్ష ఆంక్షలను చైనా ఎప్పుడూ వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఐరోపా, అమెరికా ఇప్పటికే రష్యాతో వ్యాపార లావాదేవీలు జరుపుతున్నాయని గుర్తు చేశారు. నాటో దేశాలన్నీ రష్యానుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం పిలుపునిచ్చారు. దాంతోపాటు రష్యానుంచి పెట్రోలియం కొంటున్న చైనాపై 50నుంచి 100 శాతం సుంకాలు విధిస్తానని కూడా ట్రంప్ సంకేతం పంపారు. భారీస్థాయిలో డ్రాగన్‌పై సుంకాలు విధిస్తేనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నిలిచిపోతుందని తాను విశ్వసిస్తున్నట్టు ప్రకటించారు. కొన్ని నాటో దేశాలు ఇప్పటికీ రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తుండటం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించేందుకు కావాల్సిన నిబద్ధత కొన్ని నాటో దేశాల్లో తక్కువగా ఉందని ట్రంప్ అభిప్రాయపడటం తెలిసిందే.

# జాగ్రత్త! అది మా మిత్రదేశం

### - నెతన్యాహుకు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

గతవారం గాజాలో కాల్పుల విరమణకు అమెరికా చేసిన ప్రతిపాదనలపై చర్చించేందుకు దోహాలో సమావేశమైన హమాస్ నేతలపై 'సమ్మిట్ ఆఫ్ ఫైర్' పేరిట ఇజ్రాయెల్ విరుచుకుపడిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఖతార్ తమకు చాలా ముఖ్యమైన మిత్రదేశమని.. దానిపై ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు ఇజ్రాయెల్ ఆచితూచి వ్యవహరించాలని ఆ దేశ ప్రధాని నెతన్యాహును హెచ్చరించారు. ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీని అద్భుతమైన వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఇజ్రాయెల్ హమాస్‌పై ఎటువంటి చర్యలు తీసుకున్నప్పటికీ ఖతార్ జోలికి మాత్రం వెళ్లొద్దన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు ఇటీవల దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ



దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. మధ్యవర్తిత్వ సూత్రంపై జరిగిన దాడిగా అభివర్ణించింది. కాగా భారత్ సహా పలు దేశాలు దాడులను ఖండించాయి. మరోవైపు- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆదివారం ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. గాజా సమస్యకు పరిష్కారం ఏమిటనేది ఇజ్రాయెల్ అధికారుల్ని అడిగేందుకు ఆయన అక్కడికి వెళ్లినట్టు సమాచారం.

అయితే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాత్రం తాము చేసిన దాడులను సమర్థించుకున్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్ యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. దాడులకు కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా ఏవిధంగా చెప్పిందో.. ప్రస్తుతం తాము కూడా అదే చేశామన్నారు.

# చాట్ జీపీటీతో డీఫ్ ఫేక్

### - ఉత్తర కొరియా హ్యాంకర్ల కొత్త పంథా

దక్షిణ కొరియాను లక్ష్యంగా చేసుకోవడానికి ఉత్తర కొరియాకు చెందిన హ్యాకింగ్ గ్రూప్ చాట్ జీపీటీ సాయం తీసుకోవడం కలకలం సృష్టిస్తోంది. దాంతో ఓ మిలిటరీ ఐడీ డాక్యుమెంట్ సృష్టించినట్టు సైబర్ సెక్యూరిటీ నిపుణులు చెబుతున్నారు. హ్యాకర్లు దక్షిణ కొరియా మిలిటరీ గుర్తింపు కార్డు నకిలీ ముసాయిదా తయారీ కోసం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టూల్ వాడినట్టు తెలిసింది. ముసాయిదా నిజమైనదని నమ్మించడానికి ఈ ప్రయత్నం చేశారని



సమాచారం. అవతలి వ్యక్తులు ఈ-మెయిల్ పొందగానే వారి డేటాను దొంగిలించేలా దీనిని రూపొందించినట్టు జీనియస్ వెబ్సైట్ పేర్కొంది. ఈ దాడికి బాధ్యత వహించిన బృందాన్ని కిమ్సుకీ అని పిలుస్తున్నారు. కిమ్ ప్రభుత్వ ప్రాయోజిత ఈ సైబర్ ముఠా గతంలోనూ అనేకసార్లు దక్షిణ కొరియాను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడింది. దీనిపై యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ కూడా గతంలోనే హెచ్చరించింది. ఉత్తర కొరియా ప్రభుత్వంనుంచే ఈ ముఠాకు ఆదేశాలు అందుతాయని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా నిఘా సమాచారాన్ని రాబట్టడమే వీరి పని అని చెప్పింది. తాజాగా హ్యాకర్లు ఏఐ వినియోగించడంపై జీనియస్ జులైలో పలు విషయాలు కనుగొంది. సొంతంగా కొన్ని ప్రయోగాలు కూడా చేసింది. చాట్ జీపీటీని ఫేక్ ఐడీలను తయారుచేయమని కోరగా అది తొలుత నిరాకరించిందట. తర్వాత ప్రాప్టింగ్ మార్చగా ముందుకెళ్లిందట.

ఉత్తర కొరియా హ్యాకర్లు క్లాడ్ కోడ్ టూల్స్ వినియోగిస్తున్నారని 'ఆంత్రోపిక్' సైతం ఆగస్టులో హెచ్చరించింది. దాని సాయంతో యూఎస్ ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో నియమితులై రిమోట్‌గా హ్యాకర్లు పనిచేస్తున్నారని ఆరోపించింది. వారికి నకిలీ గుర్తింపులు, పాస్ కోడింగ్ అసెస్మెంట్లు రూపొందించడానికి క్లాడ్ తోడ్పడినట్టు తెలిపింది. తాజా ఫిషింగ్ లక్ష్యాలలో జర్నలిస్టులు, పరిశోధకులు, ఉత్తర కొరియాపై దృష్టిసారించే మానవహక్కుల కార్యకర్తలు ఉన్నారు. సౌత్ కొరియా నుంచి మిలిటరీ మెయిల్ వచ్చిన తరహాలో నకిలీ మెయిల్స్ పంపించి వారిని బురిడీ కొట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ఇప్పటివరకు ఎంతమంది సైబర్ బాధితులున్నారనే విషయం మాత్రం వెల్లడి కాలేదు. ఉత్తర కొరియా హ్యాకర్లు తమ ఏఐ టూల్‌ను వినియోగిస్తున్నారనే సమాచారంపై స్పందించడానికి ఓపెన్ ఏఐ ప్రతినిధులు అందుబాటులోకి రాలేదు. నకిలీ రెజ్యూంలు, కవర్ లెటర్లు, సోషల్ మీడియా పోస్టులు తయారుచేస్తున్న కొన్ని అనుమానిత ఉత్తర కొరియా అకౌంట్లను నిషేధించినట్లు ఆ కంపెనీ ఫిబ్రవరిలో ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే.

# దిగొచ్చిన ట్రంప్!

### ద.కొరియా హెచ్చరికలతో విదేశీ ఉద్యోగులకు క్లియరెన్స్
### సంక్లిష్ట నిపుణులు అమెరికాకు రావొచ్చంటూ ట్రూత్ పోస్టు

అమెరికా పరిశ్రమలలో విదేశీ ఉద్యోగుల అవసరముందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. యూఎస్‌లో పెట్టుబడుల గురించి తాము ఆలోచిస్తామంటూ దక్షిణకొరియా నుంచి హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో ట్రంప్ దిగొచ్చారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరినుంచి అక్రమ వలసల విషయంలో కఠినవైఖరి అవలంబిస్తున్నారు. వారిని గుర్తించి, వెనక్కి పంపిస్తున్నారు. ఇందులోభాగంగానే ఇటీవల జార్జియాలో 475మంది అక్రమ వలసదార్లను నిర్బంధించినట్టు హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రకటించింది. జార్జియాలో దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్ కంపెనీ ప్లాంట్‌లో దక్షిణకొరియా వాసులు అక్రమంగా పనిచేస్తున్నారన్న సమాచారం ఆధారంగా ఈ రైడ్ జరిగింది. ఇక్కడ అదుపులోకి తీసుకున్నవారిలో ఆ దేశవాసులే ఎక్కువగా ఉన్నారు. ఇది రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలకు దారితీసింది. దీనిపై దక్షిణకొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ స్పందించారు. "ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మా వ్యాపార సంస్థలు యూఎస్‌లో పెట్టుబడులు పెట్టడానికి వెనకాడతాయి" అని హెచ్చరించారు. ఈనేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. "సంక్లిష్టమైన ఉత్పత్తులను తయారుచేస్తోన్న విదేశీ కంపెనీలు అమెరికాలో భారీ పెట్టుబడులు పెట్టిన సమయంలో నైపుణ్యం కలిగిన కార్మికులు అవసరం అవుతుంటారు. కొంతకాలం నిపుణులైన కార్మికులను వారు మా దేశానికి తీసుకురావాలని నేను కోరుకుంటున్నాను. వారినుంచి మన కార్మికులు శిక్షణ పొందాలి. లేకపోతే ఆ భారీ పెట్టుబడులవల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. మేం ఆ విదేశీ సంస్థల ఉద్యోగులను స్వాగతిస్తున్నాం. మేం వారినుంచి నేర్చుకొని, వారికంటే మెరుగ్గా రాణిస్తాం" అని ట్రంప్ రాసుకొచ్చారు.

## వేధింపులతో ఉద్యోగి ఆత్మహత్య

### - సంచలన తీర్పునిచ్చిన న్యాయస్థానం
### - కంపెనీకి ఫైన్‌వేస్త్న.. రూ.90కోట్ల పరిహారం



పని ప్రదేశంలో వేధింపులు ఎదుర్కొన్న ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడటంతో.. విచారణ జరిపిన న్యాయస్థానం సంచలన తీర్పునిచ్చింది. రూ.90కోట్ల పరిహారం చెల్లించాలంటూ యాజమాన్యాన్ని ఆదేశించింది. ఆంగ్ల మీడియా కథనాల ప్రకారం.. జపాన్ రాజధాని టోక్యోకు చెందిన కాస్మోటిక్స్ బ్రాండ్ డి-యూపీ కార్పొరేషన్ సంస్థలో 25 ఏళ్ల సటోమి విధులు నిర్వర్తించారు. 2021 ఏప్రిల్లో ఆమె ఉద్యోగంలో చేరారు. అదే ఏడాది డిసెంబర్‌లో ఒక మీటింగులో భాగంగా కంపెనీ ప్రెసిడెంట్ మిత్సురు సకై ఆమెను పరుష పదజాలంతో విమర్శించారు. ముందస్తు అనుమతి లేకుండా క్లయింట్లను కలిసినందుకు ఆమెపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆమెను వీధికుక్క అని అవమానించారని, సంస్థ నిబంధనలను పాటించలేదని మండిపడ్డారని ఆ కథనాలు పేర్కొన్నాయి. అంతటితో ఆగకుండా.. మరుసటి రోజుకూడా అలాంటి మాటలతోనే అవమానపర్చారు. దాంతో ఆమె మానసికంగా కుంగిపోయారు. డిప్రెషన్లోకి వెళ్లిపోయిన ఆమె.. చికిత్స నిమిత్తం కొన్ని రోజులు సెలవు తీసుకున్నారు. కానీ రోజురోజుకూ ఆమె పరిస్థితి క్షీణించింది. 2022 ఆగస్టులో ఆమె ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. దాని కారణంగా కోమాలోకి వెళ్లిపోయి.. 2023 అక్టోబర్‌లో ప్రాణాలు వదిలారు. తమ కుమార్తె ఎదుర్కొన్న పరిస్థితిపై తల్లిదండ్రులు న్యాయం కోసం కోర్టును ఆశ్రయించారు. ఆ కాస్మోటిక్స్ కంపెనీతోపాటు ప్రెసిడెంట్‌పైనా కేసు పెట్టారు. మిత్సురు సకై వ్యాఖ్యలు.. ఆమె మానసిక పరిస్థితి దిగజారడానికి సంబంధముందని దర్యాప్తులో వెల్లడైంది. ఘటనను పనిప్రదేశంలో జరిగిన ఒక ప్రమాదంగా దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీనిపై తాజాగా టోక్యో జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఆమె మృతికి డి-యూపీ కార్పొరేషన్, ప్రెసిడెంట్‌ను బాధ్యులుగా పేర్కొంది. యాజమాన్యం బాధిత కుటుంబానికి 150 మిలియన్ యెన్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.90కోట్ల) పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అలాగే మిత్సురు సకై వెంటనే తన పదవినుంచి దిగిపోవాలని ఆదేశాలిచ్చింది. తీర్పు అనంతరం సకై పదవికి రాజీనామా చేయగా.. కంపెనీ బహిరంగ క్షమాపణలు తెలిపింది. తమ విధానాలను సమీక్షించి, మెరుగుపర్చుకుంటామని వెల్లడించింది.

# దులీప్ ట్రోఫీ విజేత సెంట్రల్ జోన్

దేశవాళీ క్రికెట్లో ప్రతిష్ఠాత్మకమైన దులీప్ ట్రోఫీని సెంట్రల్ జోన్ కైవసం చేసుకుంది. ఫైనల్లో సౌత్ జోన్‌ను చిత్తు చేసింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైదానంలో సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సౌత్ జోన్‌ను ఆరు వికెట్ల తేడాతో ఓడించి, సెంట్రల్ జోన్ విజయం సాధించింది. మ్యాచ్ చివరిరోజు సోమవారం సౌత్‌జోన్ నిర్దేశించిన 65 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని సెంట్రల్ జోన్ నాలుగు వికెట్లను కోల్పోయి ఛేదించింది. దీంతో రజత్ పటీదార్ నాయకత్వంలోని సెంట్రల్ జోన్ వరుసగా రెండో టైటిల్‌ను నెగ్గినట్లు అయింది. ఇంతకుముందు రజత్ పటీదార్ సారథ్యంలోనే ఐపీఎల్ 18వ ఎడిషన్ టైటిల్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న సెంట్రల్ జోన్ అందుకు తగినట్టుగానే సౌత్ జోన్‌ను కట్టడి చేసింది. బౌలర్ల దెబ్బకు తొలి ఇన్నింగ్స్‌లో సౌత్‌జోన్ 149 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (31) టాప్ స్కోరర్. సెంట్రల్ జోన్ బౌలర్లలో సారాన్స్ జైన్ 5, కుమార్ కార్తికేయ 4 వికెట్లు తీశారు. అనంతరం సెంట్రల్ జోన్ తన తొలి ఇన్నింగ్స్ లో 511 పరుగులు చేసింది. యశ్ రాథోడ్ (194) భారీ శతకంతోపాటు కెప్టెన్ రజత్ (101) కూడా సెంచరీ బాదాడు. సారాన్స్ జైన్ (69), డానిష్ మాలెవార్ (53) విలువైన అర్ధశతకాలు చేశారు. అంకిత్ శర్మ 4, గుర్జప్‌నీత్ సింగ్ 4. నిదీశ్, కౌషిక్ చెరో వికెట్ తీశారు.




**పుంజుకున్నా సరిపోలేదు..**

తొలి ఇన్నింగ్స్ లో 362 పరుగులు వెనకబడిన సౌత్ జోన్ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం దూకుడు పెంచింది. అంకిత్ శర్మ (99), ఆంద్రూ సిద్దార్థ్ (84), స్మరన్ రవిచంద్రన్ (67) హాఫ్ సెంచరీలు చేశారు. దీంతో 426 పరుగులు చేయగలిగింది. చివరికి సెంట్రల్ జోన్ ముంగిట కేవలం 65 పరుగులనే టార్గెట్ ఉంచింది.

65 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సెంట్రల్ జోన్ ఆటగాళ్లు ఉత్కంఠ భరిత క్షణాలను ఎదుర్కొన్నప్పటికీ, అక్షయ్ వాడ్కర్, యశ్ రాథోడ్‌ల నిలకడైన ఆటతీరు జట్టును విజయతీరాలకు చేర్చింది. ఐదో రోజు సౌత్ జోన్ బౌలర్లు సెంట్రల్ జోన్ బ్యాటర్లను కట్టడి చేయడానికి తీవ్రంగా ప్రయత్నించారు. కానీ, కేవలం 65 పరుగుల లక్ష్యం కావడంతో సౌత్ జోన్‌కు పెద్దగా అవకాశం లేకపోయింది. దీంతో సెంట్రల్ జోన్ 20.3 ఓవర్లలో 66/4 స్కోరుతో లక్ష్యాన్ని తేలిగ్గా సాధించింది. అక్షయ్ వాడ్కర్ (19 నాటౌట్, 52 బంతులు), ఫస్ట్ ఇన్నింగ్స్ సెంచరీ హీరో యశ్ రాథోడ్ (13 నాటౌట్, 16 బంతులు) కీలకమైన భాగస్వామ్యంతో జట్టును గెలిపించారు.

**రజత్ పటీదార్ ఆనందం**

సెంట్రల్ జోన్ కెప్టెన్ రజత్ పటీదార్‌కు ఈ ఏడాది ఇది రెండో టైటిల్. ఇంతకు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును నడిపించిన అతడు, ఈ విజయంతో ఆనందం వ్యక్తం చేశాడు. కెప్టెన్‌కు ట్రోఫీలు గెలవడం ఆనందాన్నిస్తుందని, మా ఆటగాళ్లు టోర్నమెంట్ అంతా అద్భుతమైన పట్టుదల చూపించారని సంతోషం వ్యక్తం చేశాడు. పిచ్ కాస్త డ్రైగా ఉండటంతో మేం మొదట బ్యాటింగ్ ఎంచుకున్నామని.. డానిష్, యష్ ఈ టోర్నమెంట్‌లో అద్భుతంగా ఆడారని పటీదార్ పేర్కొన్నాడు.

# అలాంటి రూలేమీ లేదు

**- షేక్‌హ్యాండ్ వివాదంపై పీసీబీకి బీసీసీఐ కౌంటర్**

**- కొన్ని అంశాలు క్రీడాస్ఫూర్తికంటే ముఖ్యమైనవి: సూర్యకుమార్**

ఆసియా కప్ గ్రూప్ మ్యాచ్‌లో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు ప్రత్యర్థి టీం సభ్యులను అస్సలు పట్టించుకోలేదు. పలకరింపులు, నవ్వులు, కరచాలనాలు వంటివేమీ లేకుండా ఆట ముగించారు. తమ పని తాము చేసుకుని మైదానాన్ని వీడారు. అయితే ఈ మ్యాచ్ కొత్త వివాదానికి దారి తీసింది. మ్యాచ్ పూర్తయ్యాక భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లకు హ్యాండ్ షేక్ ఇవ్వకుండా నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోవటాన్ని అవమానంగా భావించిన పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ) భారత ఆటగాళ్లపై ఐసీసీకి ఫిర్యాదు చేసింది. భారత ప్లేయర్లు క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించారని ఫిర్యాదులో పేర్కొంది.

మ్యాచుకు రిఫరీగా వ్యవహరించిన ఆండీ పైక్రాఫ్ట్‌పై (జింబాబ్వే) కూడా ఐసీసీకి పాకిస్తాన్ ఫిర్యాదు చేసింది. పైక్రాఫ్ట్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. దీనిపై పీసీబీ చైర్మన్ మొహిసిన్ నఖ్వీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎంసీసీ స్పిరిట్ ఆఫ్ క్రికెట్ నిబంధనలను పైక్రాఫ్ట్ ఉల్లంఘించారని, వెంటనే ఆయన్ని తొలగించాలని కోరింది.

వీటికి కౌంటర్ ఇచ్చేలా భారత క్రికెట్ బోర్డు అధికారి ఒకరు స్పందించారు. పాక్ ఫిర్యాదుకు విలువ లేదని వ్యాఖ్యానించారు. మీకు ఏదైనా సందేహం ఉంటే ఓసారి రూల్ బుక్‌ను చూసుకోండి. సరిగ్గా చదివితే.. అందులో ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లకు కరచాలనం ఇవ్వాలని ప్రత్యేకంగా ఏమీలేదు. అదంతా గుడ్‌విల్ మీద ఆధారపడి ఉంటుంది. స్నేహపూర్వకంగా ఉన్నప్పుడు చేస్తారు. అంతేకానీ, ఇదేమీ చట్టం కాదు. కాబట్టి, భారత క్రికెటర్లు ప్రత్యేకంగా వాళ్లతో కరచాలనం ఇవ్వాల్సిన అవసరం లేదని ఆ అధికారి పేర్కొన్నారు.

**మేము ఆడటానికి మాత్రమే వచ్చాం: సూర్యకుమార్**

ఈ విషయంపై టీమిండియా కప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తాజాగా వివరణ ఇచ్చారు. పాక్ క్రీడాకారులకు టీమిండియా సభ్యులు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడంపై ఓ విలేకరి సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధం కాదా అని ప్రశ్నించారు. దీనికి సూర్యకుమార్ సూటిగా జవాబిచ్చాడు. కొన్ని అంశాలు క్రీడాస్ఫూర్తికంటే ముఖ్యమైనవని కుండబద్దలు కొట్టాడు. జీవితంలో కొన్ని అంశాలు క్రీడాస్ఫూర్తికంటే ముఖ్యమైనవి. పహల్గాం దాడి బాధితులకు మేము అండగా ఉంటాం. కాబట్టి, ఈ విజయాన్ని మేము ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న సాయుధ దళాలకు అంకితం ఇస్తున్నామని స్పష్టం చేశాడు. పాక్ క్రీడాకారులకు షేక్ హ్యాండ్ ఇవ్వొద్దనేది ప్లాన్ ప్రకారం తీసుకున్న ముందస్తు నిర్ణయమని సూర్యకుమార్ తెలిపాడు. ఈ మ్యాచ్ విషయంలో భారత ప్రభుత్వం, బీసీసీఐ మధ్య ఏకాభిప్రాయం ఉంది. ఇక మిగతా విషయాలను వస్తే .. మేమిక్కడకు వచ్చాక నిర్ణయం తీసుకున్నాం. ఇక్కడకు మేమే ఆడటానికి వచ్చాము. ఈ దిశగా సరైన బదులిచ్చామనే అనుకుంటున్నామని సూర్యకుమార్ అన్నాడు

ఇక అవార్డుల ప్రదానం తరువాత జరిగిన కార్యక్రమంలో పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘా కూడా పాల్గొనలేదు. ఈ విషయమై పాక్ హెడ్ కోచ్ మైక్ హెస్సన్ స్పందించారు. టీమిండియా సభ్యులు తమతో కరచాలనం చేయకపోవడం పాక్ జట్టు సభ్యులను నిరాశపరిచిందని అన్నారు. ఈ క్రమంలోనే సల్మాన్ కూడా మ్యాచ్ తరువాత జరిగిన కార్యక్రమానికి వెళ్లలేదని చెప్పారు.




మొత్తంగా చూస్తే షేక్ హ్యాండ్ వివాదం మరింత ముదిరేలా కనిపిస్తుంది. భారత్-పాక్ ఇదే టోర్నీలో మరోసారి (సూపర్-4) తలపడాల్సి ఉంది. సెప్టెంబర్ 21న జరిగే ఆ మ్యాచ్‌లో కూడా భారత ఆటగాళ్లు నో షేక్ హ్యాండ్ పాలసీని కొనసాగిస్తారని తెలుస్తోంది. ఈ వివాదం రాజకీయ ఉద్రిక్తతలకు దారి తీసేలా ఉంది.

పహల్గాం దాడి తరువాత పాక్‌తో మ్యాచ్‌కు అంగీకరించినందుకు బీసీసీఐపై విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. అయితే, పాక్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఉండవని బీసీసీఐ స్పష్టం చేసింది. పాక్‌తో పాటు ఇతర దేశాల జట్లు కూడా ఆడే అంతర్జాతీయ టోర్నీల్లో మాత్రం భారత్ ఆడుతుందని వివరణ ఇచ్చింది.

**ప్రెస్ కాన్ఫరెన్స్ నుంచి టీమ్ షీట్ల మార్పిడి వరకూ..**

ఆసియా కప్ ప్రారంభానికి ముందు ఎనిమిది జట్ల కెప్టెన్లతో ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగింది. భారత్, పాక్ సారథులు సూర్యకుమార్, సల్మాన్ అఘా పక్కపక్కన కూర్చోలేదు. వీరిద్దరి మధ్యలో అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ ఉన్నాడు. అయితే ప్రెస్ కాన్ఫరెన్స్ ముగిసిన తర్వాత సల్మాన్‌తో సూర్య కరచాలనం చేశాడు. ఏసీసీ అధ్యక్షుడిగా ఉన్న మోసిన్ ఖాన్‌కు కూడా షేక్ హ్యాండ్ ఇచ్చాడు. దీంతో భారత అభిమానుల నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమైంది. దీంతో మ్యాచ్ రోజున టాస్ తర్వాత ఇచ్చే టీమ్ షీట్ల విషయంలోనూ స్పష్టమైన వ్యత్యాసం కనిపించింది. సాధారణంగా ఇరు జట్ల సారథులు జాబితాను ఇచ్చిపుచ్చుకొనేవారు. కానీ, ఈసారి మాత్రం రెండు షీట్లను నేరుగా రిఫరీకి ఇవ్వడం గమనార్హం.

**స్పందించిన గంభీర్..**

భారత విజయంపై ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. పహల్గాం బాధితులకు అంకితం ఇస్తున్నట్లు సూర్య వెల్లడించిన తర్వాత గంభీర్ మాట్లాడాడు. “జట్టుగా మేమంతా పహల్గాం ఉగ్రదాడి బాధితులకు అండగా ఉండాలని భావించాం. వారికి సంఘీభావం తెలపాలని అనుకున్నాం. ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతంగా నిర్వహించిన మన సైన్యానికి ధన్యవాదాలు అని గంభీర్ వ్యాఖ్యానించాడు. టీమ్ ఇండియా వైస్ కెప్టెన్ శుభ్మన్ గిల్ కూడా సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. మ్యాచ్ విజయాన్ని పహల్గాం ఉగ్రదాడి బాధితులకు అంకితం ఇస్తున్నామని అందులో పేర్కొన్నాడు.

# కిడ్నీ మార్పిడి జరిగినా.. రెండు స్వర్ణాలు సాధించిన బాలుడు



కిడ్నీ మార్పిడి జరిగినా వెనకడుగు వేయకుండా ముంబయికి చెందిన కుర్రాడు ప్రపంచ పోటీల్లో రెండు స్వర్ణాలు సాధించాడు. జర్మనీలో వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్-2025లో పతకాలు కొల్లగొట్టాడు. భారత్ నుంచి ఈ ఘనత సాధించిన పిన్నవయస్కుడిగా చరిత్ర సృష్టించారు. మహారాష్ట్రలోని హీరానందాని స్కూల్లో 9వ తరగతి చదువుతోన్న ఇషాన్ అనేకర్‌కు 10 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు కిడ్నీ సమస్య తలెత్తింది. తండ్రి కిడ్నీ ఇవ్వడంతో మళ్లీ కొత్త జీవితాన్ని ప్రారంభించాడు. చిన్న వయసులోనే ప్రాణగండాన్ని దాటిన అతడు.. తనకెంతో ఇష్టమైన స్విమ్మింగ్ వైపు మళ్లీ దృష్టిసారించాడు. ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకుంటూ కఠిన శిక్షణ తీసుకున్నాడు. ఇటీవల జర్మనీలోని డ్రెస్‌డెన్‌లో జరిగిన ఈత పోటీల్లో 100మీ ఫ్రీస్టైల్, 200 మీ ఫ్రీస్టైల్లో స్వర్ణాలు సాధించాడు. 50మీ బటర్ ఫ్లై లో రజతాన్నీ సొంతం చేసుకున్నాడు. ఇక్కడ మరో విశేషం ఏంటంటే. ఇషాన్ తండ్రి అనంత్ కూడా ఈ క్రీడల్లో పాల్గొన్నాడు. డాట్స్, పెంటాక్ గేమ్స్‌లో రెండు వెండి పతకాలు సొంతం చేసుకున్నాడు. వాళ్లిద్దరు భారత్‌కు ఐదు మెడల్స్ తెచ్చిపెట్టడం విశేషం.

ఈ వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్‌కు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ గుర్తింపు ఉంది. ట్రాన్స్‌ప్లాంట్ వల్ల ప్రాణాలతో బయటపడినవారిని ప్రోత్సహించేందుకు, అవయవదానం పట్ల అవగాహన కల్పించేందుకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వీటిని నిర్వహిస్తుంటారు. ఈసారి ఆగస్టు 17 నుంచి 24 మధ్య డ్రిస్‌డెన్‌ల్లో జరిగిన ఈ పోటీల్లో 60 దేశాల నుంచి 1600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. భారత్ తరపున 49 మంది ప్రాతినిధ్యం వహించగా... 16 స్వర్ణాలతో కలిపి 63 పతకాలను దక్కించుకున్నారు.

# ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ద మంత్‌గా సిరాజ్




భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ ఆగస్టు నెలకుగాను ఐసీసీ ‘ప్లేయర్ ఆఫ ద మంత్‌గా ఎంపికయ్యాడు. న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ, వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్ జేడెన్ సీల్స్‌ను వెనక్కినెట్టి ఈ అవార్డు దక్కించుకున్నాడు. ఆగస్టులో సిరాజ్ ఒకే టెస్టు ఆడినా అదిరే ప్రదర్శన చేశాడు. అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్ తో ఉత్కంఠభరితంగా సాగిన ఐదో టెస్టులో భారత్ ఆరు పరుగుల తేడాతో గెలిచి సిరీస్ ను 2-2తో సమం చేసింది. ఆ మ్యాచ్‌లో భారత్ గెలవడంలో సిరాజే కీలకపాత్ర పోషించాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 46 ఓవర్లు బౌలింగ్ చేసిన ఈ సిరాజ్ 9 వికెట్లు పడగొట్టాడు. రెండో ఇన్నింగ్స్‌లో తీవ్రమైన ఒత్తిడిలోనూ అద్భుతంగా బౌలింగ్ చేసి ఐదు వికెట్లు తీశాడు.

ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు దక్కడంపై సిరాజ్ సంతోషం వ్యక్తం చేశాడు. ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపిక కావడం ఒక ప్రత్యేక గౌరవం. అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ ఒక చిరస్మరణీయ సిరీస్. నేను ఆడిన అత్యుత్తమ సిరీస్‌ల్లో ఇది ఒకటి. ముఖ్యంగా కీలకమైన సమయాల్లో వికెట్లు తీసి జట్టు విజయానికి దోహదపడినందుకు గర్వపడుతున్నాను. ఈ అవార్డు నాకెంత ముఖ్యమైందో నా సహచరులకు, సహాయక సిబ్బందికి కూడా అంతే విలువైనది. ఎందుకంటే వారి నిరంతర ప్రోత్సాహం, నమ్మకం నన్ను ముందుకు నడిపించాయని పేర్కొన్నాడు.

## ఆ న్యూసెన్స్‌పై అసహ్యమేసింది



ఇండస్ట్రీలో తనకంటూ ఇమేజ్ సాధించిన మీనా, తాజాగా 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి అతిథిగా హాజరై కెరీర్, పర్సనల్ లైఫ్‌పై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. స్టార్ హీరోలతో నటించిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. కృష్ణ, రజనీకాంత్‌లకు కూతురుగా, హీరోయిన్‌గా నటించానన్నారు. నటుడు జగపతిబాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న టాక్ షో 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. "చాలామంది నిర్మాతలు ఫ్లాప్‌లో ఉన్నామని తక్కువ అమౌంట్‌తో సినిమా చేస్తున్నామని నన్ను సంప్రదించేవారు. నేను సరేనని అంగీకరించేదాన్ని. ఆ చిత్రాలు సూపర్ హిట్టయ్యేవి. తర్వాత నన్ను మర్చిపోయేవారు. ఎప్పుడూ ఇలానే జరిగేది. కెరీర్‌లో వరుస అవకాశాలు వస్తున్నప్పుడే పెళ్లి చేసుకున్నాను. తర్వాత పాప పుట్టిన రెండేళ్లకు మలయాళం సినిమా దృశ్యం కోసం నన్ను సంప్రదించారు. పాపను వదిలి వెళ్లలేక తిరస్కరించాను. వాళ్లు రిక్వెస్ట్ చేశారు. కథ రాసేటప్పుడు నన్ను దృష్టిలో పెట్టుకున్నట్లు తెలిపారు. దాంతో అంగీకరించక తప్పలేదు. మీరు (జగపతి బాబు) నాకు ఎప్పుడూ పోటీనే. మీ పక్కన నేను వస్తుంటే నన్ను ఎవరూ చూసేవారు కాదు.అందరూ మిమ్మల్నే చూసేవారు" అంటూ మీనా సరదా సంగతులు పంచుకున్నారు. దివంగత నటి సౌందర్యతో తన అనుబంధాన్ని పంచుకొని మీనా ఎమోషనల్ అయ్యారు. ఆరోజు ఎన్నికల ప్రచారానికి సౌందర్యతోపాటు తాను వెళ్లాల్సి ఉందని కాకపోతే షూటింగ్ కారణంగా కుదరక వెళ్లలేదన్నారు. ఇక తాను భర్తను కోల్పోయినప్పుడు సోషల్ మీడియాలో తనపై వచ్చిన న్యూసెన్స్‌పై మీనా అసహనం వ్యక్తంచేశారు. "నా భర్త చనిపోయిన వారం తర్వాత రెండో పెళ్లి చేసుకుంటున్నట్లు రాశారు. వాళ్లకు కుటుంబాలు ఉండవా.. ఇలా రాస్తున్నారు. అని చాలా బాధపడ్డాను. తర్వాత ఎవరు విడాకులు తీసుకొన్నా నాతో పెళ్లి అని రాసేవారు. అలాంటి వార్తల వల్ల నాకు అసహ్యం వేసేది" అని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం మీనా 'మూకుతి అమ్మన్ 2'లో నటిస్తున్నారు.

## అందుకే.. నిర్మాణసంస్థ పెట్టా



2000 సంవత్సరంలో మిస్ వరల్డ్ కిరీటాన్ని సొంతం చేసుకున్న అనంతరం నటి ప్రియాంక చోప్రా ఇండస్ట్రీకి వచ్చి స్టార్‌గా ఎదిగారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను సొంత నిర్మాణసంస్థను ప్రారంభించడానికి కారణాన్ని వెల్లడించారు. 2015లో తాను పర్పుల్ పెబుల్ పిక్చర్సును స్థాపించడానికి బాలీవుడ్ పరిస్థితులే కారణమన్నారు. "2000 సంవత్సరం మిస్‌వరల్డ్ కిరీటం గెలుచుకున్న తర్వాత ఇండస్ట్రీలో ఆఫర్లు వచ్చాయి.హిందీ, తమిళ సినిమాల్లో నటించడం మొదలు పెట్టా. తర్వాత రెండేళ్లకు బాలీవుడ్ పరిస్థితులు అర్థమయ్యాయి. సినీనేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చినవారిని ఎంత చులకనగా చూస్తారో తెలుసుకొన్నాను. తరతరాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నవారు స్టార్లుగా ఉన్నారు. అలాంటప్పుడు బయట నుంచి వచ్చినవారు పరిశ్రమలో కొనసాగడం అంత సులభం కాదు. కానీ, నేను ఎంతో కష్టపడి ఆఫర్లు అందుకొని సక్సెస్ అయ్యాను. ఏదైనా పట్టుదలతో ప్రయత్నించడం నా అలవాటు. నేను ఇబ్బందిపడినట్లు ఎవరూ పడకూడదనే ఉద్దేశంతో.. సినీ నేపథ్యం లేకుండా కొత్తగా ఇండస్ట్రీకి వచ్చేవారిని ప్రోత్సహించడానికే నిర్మాణసంస్థను స్థాపించాను" అని ప్రియాంక తెలిపారు. ప్రియాంక నిర్మాణసంస్థలో 2016లో సంతోశ్ మిశ్రా దర్శకత్వంలో వచ్చిన భోజ్‌పురి మొదటి సినిమాగా విడుదలైంది. తర్వాత ఆమె నటించిన పలు చిత్రాలు విడుదలై విజయాన్ని అందుకున్నాయి. ఇక ప్రియాంక సినిమాల విషయానికి కొస్తే.. ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ-29లో నటిస్తున్నారు. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా ఇది రూపొందుతోంది.

## రాజమౌళి సినిమా.. 'కాశీ' సెట్



దర్శకధీరుడు రాజమౌళి -మహేష్‌బాబు సినిమాను హాలీవుడ్ స్థాయిలో నిర్మించబోతున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా ప్రియాంక చోప్రా నటిస్తోంది. రీసెంట్‌గా కెన్యా షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న సినిమా, ప్రస్తుతం కొత్త షెడ్యూల్ కోసం కసరత్తుల్లో ఉంది. ఈ షెడ్యూల్ కోసం కాశీ క్షేత్రానికి సంబంధించిన భారీ సెట్‌ను వేస్తున్నట్లు టాక్. సెట్‌లో జరగబోయే షెడ్యూల్‌లో కీలక తారాగణమంతా పాల్గొంటారట. కాగా ఆమధ్య విజయేంద్రప్రసాద్ ఈ సినిమా కథ గురించి ఓ ఇంటర్వ్యూలో చెబుతూ.. 'నేను, రాజమౌళి ఇద్దరం దక్షిణాఫ్రికా నవలా రచయిత విల్బర్ స్మిత్‌కు పెద్ద అభిమానులం. అందుకే ఆయన పుస్తకాల ఆధారంగానే ఈ సినిమా స్క్రిప్ట్‌ను రాశాను' అంటూ చెప్పుకొచ్చారు. కాబట్టి రాజమౌళి -మహేష్ సినిమా ఒక అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ఉండబోతోంది. ఈ చిత్రానికి కీరవాణి సంగీతం, విజయేంద్రప్రసాద్ కథ, దేవా కట్టా సంభాషణలు అందిస్తున్నారు.

## అడాల్‌సెన్స్.. పంట పండింది



సినీ పరిశ్రమలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే 77వ ఎమ్మీ అవార్డుల వేడుక ఘనంగా జరిగింది. లాస్ ఏంజెలెస్ (యూఎస్)లోని పికాక్ థియేటర్ సినీ పండగకు వేదికైంది. హాలీవుడ్‌కు చెందిన ప్రముఖులు వేడుకలో సందడి చేశారు. అవార్డుల బరిలో ఎన్నో సినిమాలు నామినేషన్స్ దక్కించుకున్నాయి. వాటిలో నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైన 'అడాల్‌సెన్స్' సత్తా చాటింది. ఏకంగా 5 కేటగిరిల్లో అవార్డులను సొంతం చేసుకుంది. ఇందులో ప్రధాన పాత్రలో నటించిన ఓవెన్ కూపర్ పిన్న వయసులోనే ఎమ్మీ అవార్డు సొంతం చేసుకొని రికార్డు సృష్టించాడు.

ఉత్తమ డ్రామా సిరీస్: ది పిట్ (ద పిట్). ఉత్తమ నటుడు: నోహ్ వైల్ (ది పిట్). ఉత్తమ నటి: బ్రిట్నీ లీ లోయర్ (సెవెరెన్స్). ఉత్తమ కామెడీ సిరీస్: ది స్టూడియో. ఉత్తమ సిరీస్: అడాల్సెన్స్. ఉత్తమ నటుడు (సిరీస్): స్టీఫెన్ గ్రాహం (అడాల్సెన్స్). ఉత్తమ సహాయ నటి (సిరీస్) ఎరిన్ డోహెర్టీ (అడాల్సెన్స్). ఉత్తమ సహాయ నటుడు (సిరీస్) ఓవెన్ కూపర్ (అడాల్సెన్స్). ఉత్తమ స్క్రిప్ట్ రైటర్: లాస్ట్ వీక్ టునైట్.. (సాటర్డే నైట్ లైఫ్). ఉత్తమ దర్శకుడు: ఆడమ్ రాండాల్ (స్లో హార్సెస్). ఉత్తమ దర్శకుడు (లిమిటెడ్ సిరీస్): ఫిలిప్ బారంటిని (అడాల్ సెన్స్). ఉత్తమ సహాయ నటుడు (కామెడీ): జెఫ్ హిల్లర్ (సమ్‌బడీ సమ్‌వేర్). ఉత్తమ సహాయనటి (కామెడీ): హన్నా ఐన్‌బైండర్ (హ్యాక్స్). ఉత్తమ రియాలిటీ షో: ది ట్రెయిటర్స్.

## అప్పుడు.. నాదగ్గర డబ్బు లేదు



విజయవంతమైన 'తిరు' తర్వాత -ధనుష్, నిత్యామీనన్ జోడీగా వస్తున్న సినిమా ఇడ్లీ కొట్టు. అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకొస్తున్న నేపథ్యంలో తాజాగా ఆడియో లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. కార్యక్రమంలో ధనుష్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. 'నా చిన్నతనంలో రోజూ ఇడ్లీ తినాలనిపించేది. కానీ, అప్పుడు నా దగ్గర డబ్బులు లేవు. ఇప్పుడు డబ్బులు ఉన్నాయి. కానీ, చిన్నతనంలో ఇడ్లీ తినేప్పుడు ఉన్న ఆనందం, రుచి రెస్టారెంట్లలో ఉండడం లేదు' అంటూ ధనుష్ చెప్పడం ఆసక్తి రేకెత్తించింది. 'ఇడ్లీ కొట్టు' సినిమా నిజజీవితం ఆధారంగా తెరకెక్కింది.ఎంతో మందికి స్ఫూర్తినిస్తుంది' అన్నారు ధనుష్. అలాగే, తనను ట్రోల్ చేసేవారి గురించి ధనుష్ మాట్లాడుతూ 'అసలు 'హేటర్స్' అనే కాన్సెప్టే లేదు. ఎందుకంటే, అందరూ హీరోలందరి సినిమాలు చూస్తారు. ఎవరో 30మంది ఒక టీమ్‌గా ఏర్పడి 300 ఫేక్ ఐడీలను క్రియేట్ చేసుకొని.. వారి మనుగడ కోసం కొందరు హీరోలపై కావాలని ద్వేషం వ్యక్తం చేస్తున్నారు. కానీ, ద్వేషం వ్యక్తం చేయడానికి ఆ 30మంది కూడా నా సినిమా చూస్తారు' అన్నాడు ధనుష్.

## మిరాయ్.. కలెక్షన్ల సునామీ

తేజ సజ్జా హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం 'మిరాయ్' భారీ వసూళ్లతో పరుగులు తీస్తోంది. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేసిన సినిమాకు ప్రేక్షకులనుంచి సాలిడ్ రెస్పాన్స్ దక్కింది. బాక్సాఫీస్‌వద్ద సినిమా కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. మూడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 81.20 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టినట్లు మేకర్స్ తెలిపారు. సూపర్ యోధుడి పాత్రలో తేజ సజ్జా పర్ఫార్మెన్స్, విజువల్ గ్రాండియర్ చిత్రానికి బలంగా నిలిచాయి. ఈ సినిమాను చూసేందుకు ప్రేక్షకులు థియేటర్లకు క్యూ కడుతున్నారు. ఇక మంచు మనోజ్ కీ రోల్ చేయగా, రితికా నాయక్ హీరోయిన్‌గా నటించారు. తొలిరోజు రూ.27.2 కోట్లు రాగా, రెండో రోజు రూ.28.4కోట్లు, మూడో రోజు 25.6 కోట్లు వచ్చాయి. ఈ సినిమాలో విలన్‌గా మంచు మనోజ్ పాత్రకు మంచి రెస్పాన్స్ దక్కింది. గౌర హరి సంగీతం అందించిన చిత్రం ఓవర్సీస్ బాక్సాఫీస్ దగ్గర ఇంకా ఎలాంటి వండర్స్ చేస్తుందో చూడాలి. సినిమాకు ఓవర్సీస్‌లోనూ సాలిడ్ రెస్పాన్స్ దక్కుతోంది.

